

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**Voice of the leader**

పాముకు తలలోనే విషం ఉంటుంది.. జగన్ ఒళ్లంతా విషమే. నాకు అవినీతి మరక అంటించేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. జగన్ ప్రభుత్వం చేసే అవినీతి ఆరోపణలను ఎవరూ నమ్మడం లేదు. పింక్ డైమండ్, వివేకా హత్య, కోడికత్తి కేసుల్లో ఎంత అబద్ధం ఉందో.. ఈ కేసులోనూ అంతే అబద్ధం ఉంది. ఈ కేసులో ప్రభుత్వం ఒక్క ఛార్జ్ షీటు కూడా దాఖలు చేయలేకపోయింది. - నారా చంద్రబాబునాయుడు

అసలు ఆర్థిక నేరస్తుడు జగన్‌రెడ్డే 3

అంతిమ విజయం ధర్మానిదే 5

## పోలీసు నిర్బంధాన్ని ధిక్కరించిన ప్రజలు

# స్వచ్ఛందంగా బంద్





- చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై పెల్లుబికిన ప్రజాగ్రహం
- స్వచ్ఛందంగా దుకాణాలు, వ్యాపార సంస్థలు మూసివేత
- నేతల్ని గృహనిర్బంధం చేసినా ఎక్కడికక్కడ రోడ్డెక్కిన శ్రేణులు
- బంద్‌లో పాల్గొన్న ప్రజలు, ప్రజాసంఘాలు, పలు పార్టీలు
- అధినేత అరెస్ట్‌తో కలత చెంది రాష్ట్ర వ్యాప్తంగా 17 మంది గుండెపోటుతో మృతి
- బంద్ విజయవంతం చేసిన అందరికీ లోకేష్ ధన్యవాదాలు

2

## అవినీతి మా రక్తంలోనే లేదు: లోకేష్



- జగన్‌కు ఒళ్లంతా విషమే
- చంద్రబాబు అంటే ఒక బ్రాండ్
- సైకో జగన్ చేసిన అతిపెద్ద తప్పు చంద్రబాబు జోలికి రావడం
- ఆయనపై ఆరోపణలను ఎవరూ నమ్మటం లేదు
- బంద్ విజయవంతమే అందుకు నిదర్శనం
- బంద్‌కు సహకరించిన పవన్, సీపీఐ రామకృష్ణ, కృష్ణ మాదిగకు ధన్యవాదాలు
- యువగళానికి తాత్కాలిక విరామం

4

## చంద్రబాబును జైల్లో ఎమైనా చేస్తారేమో

- అనుమానం వ్యక్తం చేసిన అచ్చెన్నాయుడు
- అధినేత అక్రమ అరెస్ట్‌పై గవర్నర్‌కు ఫిర్యాదు
- చంద్రబాబు అరెస్ట్‌పై గవర్నర్‌కు సమాచారం లేదన్నారని వెల్లడి

2



చైతన్యరథం

## పోలీసు నిర్బంధాన్ని ధిక్కరించిన ప్రజలు

# స్వచ్ఛందంగా బంద్

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌పై ప్రజల్లో పెల్లుబుకుతున్న ఆగ్రహం బంద్ రూపంలో బయటపడింది. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడి కక్కడ స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని చంద్రబాబుకు తమ సంఘీభావం ప్రకటించారు. సామాన్య జనం కూడా పోలీసు నిర్బంధాన్ని అధిగమించి మరీ బాబు వెంటే తామున్నట్లుగా నినదించారు. బంద్‌ను విజయవంతం చేసిన ప్రజలు, కార్యకర్తలు,జనసేన కార్యకర్తలు,అన్నలాంటి పవన్ కళ్యాణ్ , సీపీఐ రామకృష్ణ, మంద కృష్ణమాదిగకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ఆ పార్టీ పిలుపు మేరకు సోమవారం నిర్వహించిన రాష్ట్ర బంద్ సంపూర్ణంగా జరిగింది. పల్లెల నుంచి, పట్టణాలు, నగరాల వరకు ప్రజలు, వ్యాపారులు ఎక్కడికక్కడ స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఆర్టీసీ బస్సులు మధ్యాహ్నం వరకు రోడ్డెక్కలేదు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు యాజమాన్యాలు ముందుగానే సెలవు ప్రకటించాయి.

ఉదయం నుంచే టీడీపీ నాయకులు, కార్యకర్తలు బస్ డిపోల వద్దకు చేరుకుని బస్సులను నిలిపేశారు. ఈ సందర్భంగా పలుచోట్ల ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళనలు నిర్వహించారు. సీఎం జగన్ దిష్టి బొమ్మల్ని దగ్ధం చేశారు. పలుచోట్ల టీడీపీ నేతల్ని గృహ నిర్బంధం చేశారు, మరికొన్ని చోట్ల పోలీసు స్టేషన్లకు తరలించారు. వారంతా అక్కడే కూర్చుని తమ నిరసన తెలిపారు. ప్రజలు, ప్రజా సంఘాలు స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు తెలిపారు. పలుచోట్ల వైసీపీ నాయకులు కవ్వింపు చర్యలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలుచేసి అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించారు. ప్రశాంతంగా బంద్ సాగిస్తున్న టీడీపీ నాయకులపై పోలీసులు లాఠీచార్జీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.... సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ వ్యవస్థల్ని రాజకీయ కక్షసాధింపులకు వాడుకునే దుష్ట సంస్కృతికి తెర లేపారు. ముందురోజుల్లో అసంస్కృతికే ఆయన బలవుతారు. స్కీంల్లో స్కాంలు చేయటంలో పేటెంట్ జగన్ రెడ్డికే. 14ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడిపై అనేక కేసులు వేశారు. చివరకు లక్ష్మీ పార్వతితో కూడా కేసు వేయించారు. ఇది కేవలం రాజకీయ కుట్ర, స్కాం జరగని చోట స్కాం జరిగిందని అరెస్ట్ చేశారు తప్ప ఇందులో ఎలాంటి వాస్తవాలులేవు. అధికారంలో కోల్పోతామనే భయం జగన్‌కి పట్టుకుంది. పోలీసుల్ని అడ్డుకుపెట్టుకుని వైసీపీ కుట్ర రాజకీయాలు చేస్తోందని టీడీపీ నేతలు మండిపడ్డారు.

### రాష్ట్ర వ్యాప్తంగా 17 మంది గుండెపోటుతో మృతి

చంద్రబాబు నాయుడు అరెస్ట్‌ను తట్టుకోలేక రాష్ట్ర వ్యాప్తంగా 17 మంది కార్యకర్తలు గుండె పోటుతో మృతి చెందారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన బంద్‌కు జనసేన, సీపీఐ, సీపీఎం, ఎంఆర్పీఎస్, లోక్ సత్తా, జై భీమ్ పార్టీలు, పలు ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ బంద్‌లో పొలిట్‌బ్యూరో సభ్యులు, సెంట్రల్ కమిటీ సభ్యులు, పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ ఇంచార్జ్‌లు, మండల నాయకులు, క్లస్టర్ యూనిట్ బూత్ ఇంచార్జ్‌లు, గ్రామ, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బంద్ పాటించిన, సహకరించిన వారందరికీ

## హృదయపూర్వక కృతజ్ఞతలు: లోకేష్



రాజమండ్రి: కక్ష సాధింపు రాజకీయాల్లో భాగంగా ఏ తప్పూ చేయని చంద్రబాబు గారిని కుట్రలతో అరెస్టు చేసిన తీరుపై ప్రపంచవ్యాప్తంగా తెలుగువారంతా తమ నిరసన గళం వినిపించారు. వివిధ రూపాల్లో నిరసన తెలిపారు. టీడీపీ ఇచ్చిన పిలుపునకు స్పందించి స్వచ్ఛందంగా బంద్ పాటించారని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలకి పాల్పడకుండా, బంద్‌ని విజయవంతంచేసిన ప్రజలు,వాణిజ్యసంస్థలు,వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు, అభిమానులు అందరికీ శిరసు వంచి నమస్కరిస్తున్నాను. చట్టాల్ని ఉల్లంఘించి మరీ అక్రమ కేసులో ప్రతిపక్షనేత చంద్రబాబుని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ పాటించిన బంద్‌కి మద్దతు తెలిపిన జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్, సీపీఐ అగ్రనాయకులు నారాయణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ, లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ, జైభీమ్‌పార్టీ వ్యవస్థాపకులు జడా శ్రావణ్‌కుమార్, ప్రజాసంఘాల నేతలు అందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. నాలుగు దశాబ్దాలకి పైగా క్లీన్ పొలిటిక్స్‌కి కేరాఫ్ అడ్రస్ నారా చంద్రబాబునాయుడు. పారదర్శక పాలన అందించిన ముఖ్యమంత్రిగా దేశవ్యాప్తంగా పేరుగడించారు. నీతి-నిజాయితీకి నిలువెత్తు రూపం అయిన ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడుపై సైకో జగన్ సర్కారు తప్పుడు కేసులు నమోదుచేసి, అక్రమంగా అరెస్టు చేసిందని మండిపడ్డారు.

చంద్రబాబు హౌస్ రిమాండ్‌పై

## ఏసీబీ కోర్టు తీర్పు నేటికి వాయిదా

విజయవాడ: టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు హౌస్ రిమాండ్‌పై ఏసీబీ కోర్టు తీర్పు వాయిదా పడింది. కస్టడీ పిటిషన్‌పై తీర్పును మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ప్రకటించారు. ఇవాళ ఉదయం నుంచి వాడివేడిగా ఇరువర్గాల వాదనలు జరిగాయి. సాయంత్రం 4:30 గంటలకు తీర్పు వస్తుందని కూడా ప్రకటించారు కానీ.. చివరి నిమిషంలో మళ్లీ ఇరువర్గాల నుంచి వాదనలను వినాల్సి వచ్చింది. దీంతో తీర్పును వాయిదా వేస్తున్నట్లు న్యాయమూర్తి వెల్లడించారు. కోర్టు తీర్పుపై మంగళవారం వరకూ సస్పెన్షన్ కొనసాగనుంది.

### టెన్షన్.. టెన్షన్..!

సోమవారం ఉదయం నుంచి కస్టడీ విషయమై వాదనలు జరిగాయి. ఇరువర్గాల వాదనలను విన్న తర్వాత.. నిశితంగా పరిశీలించి న్యాయమూర్తి ఇలా తీర్పు వెలువరించారు. సీఐడీ తరఫున ఏజీ శ్రీరామ్, పొన్నవోలు సుధాకర్ రెడ్డి, చంద్రబాబు తరఫున ప్రముఖ న్యాయవాది సిద్ధార్థ లూత్రా వాదనలు వినిపించారు. అంతేకాదు.. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత హౌస్ కస్టడీ ఎందుకివ్వాలి..? అని ఇదివరకటి హౌస్ కస్టడీ కేసులు ఏంటి..? అని న్యాయమూర్తి వివరణ కోరగా.. దీంతో మళ్లీ లూత్రా, పొన్నవోలు ఇద్దరూ వాదనలు వినిపించాల్సి వచ్చింది. ఈ వాదనలతో తీర్పు మరింత ఆలస్యమైంది. ఇవాళ ఏ సమయం అయినా సరే తీర్పు వస్తుందని అనుకున్నప్పటికీ ఆఖరికి వాయిదా వేస్తూ న్యాయమూర్తి నిర్ణయం తీసుకున్నారు. ఇవాళ ఉదయం నుంచి ఉత్కంఠ సాయంత్రం వరకూ కొనసాగింది. ఆఖరికి అది సస్పెన్షన్‌గా మిగిలిపోయింది.

### లూథ్రా వాదనలు

చంద్రబాబుకు జైలు సేఫ్ కాదు. చంద్రబాబుకు జైలులో ప్రమాదం పొంచి ఉంది. చంద్రబాబు ఇప్పటివరకు ఎన్ఎస్‌జీ భద్రతలో ఉన్నారు. చంద్రబాబుకు జైలులో కల్పించిన భద్రతపై అనుమానం ఉంది. అందుకే చంద్రబాబును హౌస్ రిమాండ్‌కు ఇవ్వండి. జైలులో కరుడుకట్టిన నేరగాళ్లు ఉంటారు. ప్రభుత్వం చంద్రబాబుకు సెక్యూరిటీ తగ్గించింది. సెక్యూరిటీపై హైకోర్టు ఇచ్చిన ఆర్డర్ అమలులో ఉంది. చంద్రబాబుకు కేంద్రం హై సెక్యూరిటీ కల్పించింది. గౌతమ్ నవల్కర్ కేసులో హౌస్ రిమాండ్ ఇవ్వవచ్చు అని సుప్రీం కోర్టు చెప్పిన తీర్పును ఈ సందర్భంగా లూథ్రా ఉదహరించారు.

# టీడీపీ కేంద్ర కార్యాలయానికి నందమూరి బాలకృష్ణ

## భవిష్యత్తు కార్యాచరణపై సీనియర్లతో మంతనాలు



అమరావతి: మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ వచ్చారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్ట్, కస్టడీ, రాజమండ్రి కేంద్రకారాగారంలో ఉన్న నేపథ్యంలో పార్టీ సీనియర్ నేతలతో భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. మీడియా రూమ్‌లోకి వచ్చి సీనియర్ నేత యనమల ఇతర నేతలతో కొద్దిసేపు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా ఏపీ అంతటా టీడీపీ నేతలు చేస్తున్న ఆందోళనలపై కూడా చర్చించారు. నియంతలా వ్యవహరిస్తున్న సీఎం జగన్‌రెడ్డిని ఎలా అడ్డుకోవాలి. వైసీపీ ప్రభుత్వ పోకడలపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. పార్టీ నేతలను పలకరించి రాష్ట్రంలో చేపట్టిన బంద్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రెండవ అంతస్తు లోని మిని కాన్ఫరెన్స్ హాల్ టీడీపీ నేతలతో చర్చలు జరిపారు.

# చంద్రబాబును జైల్లో ఎమైనా చేస్తారేమో

విశాఖపట్నం: టీడీపీకి సంక్షోభాలు కొత్తేమీ కాదని, ప్రతి సంక్షోభం నుంచి బలంగా బయట పడిందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. తప్పుడు ఆలోచన గల వ్యక్తులు ఉన్న ప్రభుత్వం ఇది.. చంద్రబాబును జైలులో ఏమైనా చేస్తారనే అనుమానం ఉంది అని అచ్చెన్న వ్యాఖ్యానించారు. తెలుగుదేశంపార్టీ నాయకుల బృందం సోమవారం ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్‌ను కలిసి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని అక్రమంగా అరెస్టు చేయడంపై ఫిర్యాదు చేసింది. ప్రస్తుతం విశాఖ పర్యటనలో ఉన్న గవర్నర్‌ను అచ్చెన్నాయుడు నేతృత్వంలోని బృందం కలిసింది. చంద్రబాబు అరెస్టు, తదనంతర పరిణామాలు, టీడీపీ నాయకులు, కార్యకర్తల పట్ల పోలీసుల దమనకాండపై ఆయనకు ఫిర్యాదు చేసింది. అనంతరం అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను తాను కూడా గమనిస్తున్నానని నజీర్ తమతో చెప్పారన్నారు. అరెస్టు గురించి తనకు సమాచారం ఇవ్వకపోవడంతో రాష్ట్ర పరిణామాలపై గవర్నర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారని టీడీపీ నేత అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కుంభకోణంలో చంద్రబాబును రాష్ట్ర సీఐడీ ఈనెల 9న అరెస్టు చేసింది. విజయవాడ కోర్టు ఆదివారం అయనను 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి పంపగా, టీడీపీ చీఫ్‌ను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. ఇదిలా ఉండగా, రాజకీయ పగతో చంద్రబాబును తప్పుడు కేసులో ఇరికించి అరెస్టు చేశారన్న ఆరోపణను అచ్చెన్నాయుడు పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి నాలుగేళ్లుగా అవినీతి కనిపించలేదా అని ప్రశ్నించారు.

2024 ఎన్నికల్లో టీడీపీ సొంతంగా 15 లోక్‌సభ స్థానాలను గెలుచుకుంటుందని ప్రీ పోల్ సర్వేలు చెబుతున్నాయి. జనసేన పార్టీతో పొత్తు పెట్టుకుని టీడీపీ ఎన్నికల్లో పోటీ చేస్తే వైఎస్సార్‌సీపీ తుడిచిపెట్టుకుపోతుందని సర్వేలు చెబుతున్నాయని అచ్చెన్నాయుడు అన్నారు. ఐ-ప్యాక్ సర్వేలో వైఎస్సార్సీపీ ఓటమి దిశగా పయనిస్తున్నట్లు తేలిందని టీడీపీ నేత పేర్కొన్నారు. ఈ సర్వేలతో కలవరపాటుకు గురైన జగన్‌రెడ్డి అక్రమ అరెస్ట్‌లకు పాల్పడుతున్నారన్నారు. టీడీపీ అధినేతను 48 గంటల పాటు రోడ్డు మార్గంలో ప్రయాణించేలా చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శాడిస్ట్ ఆనందాన్ని పొందారని ఆరోపించారు. అయితే, మాజీ ముఖ్యమంత్రి సంకల్ప శక్తిని ఎవరూ విచ్ఛిన్నం చేయలేరని ఆయన అన్నారు. చంద్రబాబును అరెస్టు చేయడం ద్వారా లోకేష్ పాదయాత్రకు అంతరాయం కలిగించేందుకు వైఎస్సార్సీపీ ప్రయత్నించిందని అచ్చెన్నాయుడు ఆరోపించారు.

## సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఒక్క అవినీతి మరక లేని నేత చంద్రబాబు

### ప్రజల సహకారంతో బంద్ విజయవంతం: ఎంఏ షరీఫ్



అమరావతి: జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే క్యాబినెట్ సబ్ కమిటీ వేసి టీడీపీ అవినీతిని బయట పెట్టామని వైసీపీ నాయకులు మాట్లాడటం సిగ్గుచేటని శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ రెడ్డి తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని రూ.41వేల కోట్ల అక్రమార్జనకు పాల్పడ్డారన్నారు. 11 సీబీఐ కేసులు నమోదై, 16 నెలలు జైల్లో ఉన్న ముఖ్యమంత్రి.. టీడీపీ పాలనపై నిందలు వేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. నాలుగున్నరేళ్లుగా ఒక్క ఆధారం దొరకలేదు. ఇప్పుడు అవినీతి అంటూ హడావుడి చేస్తూ అవినీతి మరకలు వేసే కుట్రకు తెరతీశారు.

గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి సైతం చంద్రబాబుపై అవినీతి ఆరోపణలు చేసి ఒక్కటి కూడా నిరూపించలేకపోయారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో రూ.317కోట్ల అవినీతి జరిగిందని చంద్రబాబును అరెస్ట్‌చేయడం కక్షసాధింపు చర్యలో భాగం మాత్రమే.యువతలో నైపుణ్యాలు పెంచేందుకు స్థాపించిన స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థను అవినీతి ఊబిగా మార్చే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా లక్షల మంది ఉద్యోగాలు పొందారు. ఇదే పద్ధతి గతంలో 8 రాష్ట్రాల్లో అమలయింది.

వైసీపీ నాయకుల ఆనందం కోసమే అవినీతి మరకలు అంటిస్తున్నారు. గతంలో ఈ కేసులో ఉన్న వారికి కోర్టులు బెయిల్ మంజూరు చేశాయి. చంద్రబాబు 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎప్పుడూ అవినీతికి పాల్పడకపోవడమే కాకుండా ఎవరినీ అందుకు ప్రోత్సహించరు. నేను దాదాపు 35 ఏళ్ల నుంచి చంద్రబాబుతో ఉన్నాను ఆయనేంటో నాకే కాదు, ప్రజలందరికీ తెలుసు.

హైటెక్ సిటీకి అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు వచ్చాయంటే నాడు చంద్రబాబు వేసిన బీజమే కారణం. అది ఆయన దూరదృష్టి. చంద్రబాబు విజన్ ఏంటో ప్రిజనరీ జగన్ రెడ్డికి ఏం తెలుసు? దోచుకోవడం దాచుకోవడం తప్ప జగన్‌రెడ్డికి ఏమీ లేదు. అవినీతి గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు. రూ.10లక్షల కోట్ల అప్పులతో పీకల్లోతుకు రాష్ట్రాన్ని తీసుకువెళ్లారు. పోలీస్ వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. బ్రిటీష్ పాలన కంటే ఘోరంగా నియంతృత్వ పాలనకు ఒడిగడుతున్నారు. ప్రజల సహకారంతో బంద్ విజయవంతం అయ్యింది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రానికి నష్టం చేసిన ఎవరినీ వదిలి పెట్టే ప్రసక్తి లేదని షరీఫ్ స్పష్టం చేశారు.

# అసలు ఆర్థిక నేరస్తుడు జగన్‌రెడ్డే: యనమల

- ఎలాంటి ఆధారాలు లేకుండా కల్పిత నివేదికలతో చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేశారు
- చంద్రబాబుని ఒక్క రోజైనా జైలులో పెట్టాలనే ఆత్రుత తప్ప కేసులో పసలేదు
- అవినీతి గురించి సజ్జల మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లే
- ఈ నాలుగున్నరేళ్లలో జగన్ దాదాపు రూ.2.50 లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారు



అమరావతి: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఆర్థిక నేరస్థుడిగా చిత్రీకరించేందుకు అధికార వైసీపీ యత్నిస్తోందని శాసనమండలి పక్ష నేత యనమల రామకృష్ణుడు విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో సోమవారం విలేకరులతో యనమల మాట్లాడుతూ అసలు జగన్‌రెడ్డిని మించిన ఆర్థిక నేరస్థుడు ఎవరని ప్రశ్నించారు. 16 నెలలు జైలులో ఉన్నది ఎవరు.. బినామీ లావాదేవీలతో లక్ష కోట్ల రూపాయల అవినీతికి జగన్‌రెడ్డి పాల్పడ్డారు. మేం పెట్టిన అభియోగాల్లో జగన్‌రెడ్డి రూ.43వేల కోట్ల అవినీతి చేశారని సీబీఐ తేల్చింది. ఇవన్నీ ఆర్థిక నేరాలే. క్విడ్ ప్రోకో ద్వారా రాష్ట్ర సంపదను దోచేసినవ్యక్తి ఆర్థిక నేరస్థుడా, లేక నిజాయతీగా 14ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసి, ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తా? చంద్రబాబుపై ఎలాంటి మచ్చ లేదు. ఆర్థిక నేరస్థులు హత్య చేసిన వారికంటే ప్రమాదకరమని జగన్‌రెడ్డి విషయంలో సుప్రీం వ్యాఖ్యానించింది. ఇలాంటి వారి కేసుల విషయం ఏడాదిలోనే తేల్చి శిక్షించాలని సుప్రీం చెప్పింది. ఇప్పుడు కేసులు ఎందుకు అలస్యం అవుతున్నాయో అర్థం కావడం లేదు. ఏ పదవి లేకుండానే తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని లక్ష కోట్లు దోచేసిన జగన్‌రెడ్డి జీవిత చరిత్ర అంతా అవినీతిమయమే. ఆయన అఫిడవిట్ చూస్తేనే ఇటీవలి సంవత్సరాల్లో ఆయన ఆస్తి ఎంత పెరిగిందో అర్థమవుతుంది. దీనిపై ఎందుకు సమాధానం చెప్పరు? జగన్‌రెడ్డికి సంబంధించిన రూ.5 వేల కోట్ల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఇంత ఆస్తి ఎలా సంపాదించారో వైసీపీ నేతలు, సజ్జల చెప్పాలి. 2019లో జగన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత ఈ నాలుగున్నరేళ్లలో దాదాపు రూ.2.50 లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారు. ఈ డబ్బు ఎక్కడుందో జగన్‌రెడ్డి చెప్పాలి. ఆర్థిక నేరస్థుడు ఎవరో సీబీఐ,ఇతర విచారణసంస్థలు చాలా స్పష్టంగా చెప్పాయి. దీనికి సజ్జల, వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని యనము డిమాండ్ చేశారు.

16నెలలు జైలులో ఉండటంతో చంద్రబాబును కూడా ఒక్కరోజైనా జైలులో పెట్టాలనే ఆత్రుత తప్ప స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అసలు పస లేదు. కల్పిత కథలతో కేసు సృష్టించారు. సీఐడీ వాళ్లు ఇచ్చిన రిపోర్ట్ కల్పితం. సీఐడీని జేబు సంస్థగా మార్చుకుని చంద్రబాబుని అరెస్ట్ చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కార్యకలాపాలకి, ప్రభుత్వ కార్యకలాపాలకి అసలు సంబంధం లేదు. కార్పొరేషన్‌కు ఏమైనా డబ్బు కావాలంటే ప్రభుత్వం ఇస్తుంది. కార్యకలాపాల విషయంలో ఉంటే కార్పొరేషన్‌కి, సీమెన్స్ సంస్థకు సంబంధం ఉంటుంది. అంతే తప్ప చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టి కార్పొరేషన్ కార్యకలాపాలు మొత్తం చంద్రబాబు చేయించారనే విధంగా రిమాండ్ రిపోర్ట్‌లో రాశారు. ఇది ఏ విధంగానూ న్యాయపరంగా చెల్లుబాటు కాదు. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్లు ప్రపంచవ్యాప్తంగా ఉన్నాయి. మన రాష్ట్రంలో కూడా ఉన్నాయి. మంచి ఉద్దేశంతో పెట్టారు. టెక్నాలజీ మారుతున్నప్పుడు స్కిల్స్ డెవలప్ చేయాల్సిన అవసరం ఉంది. గుజరాత్‌ను ఆదర్శంగా తీసుకున్నాము. యువతకు ఉద్యోగాల కల్పన కోసమే స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుచేశారు.చంద్రబాబు దూరదృష్టితో చేశారు. దీనిపై అవినీతి మరక అంటగట్టడం దుర్మార్గం. జగన్‌రెడ్డి చర్యల వల్ల యువత నష్టపోతారు. రాష్ట్ర ప్రజలు నష్టపోతారు. ఇప్పటికే పరిశ్రమలు రావడం లేదు. రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి నాశనం చేస్తున్నారు.తప్పుడు సంకేతాల ద్వారా అంతానాశనం చేస్తున్నారు. నిర్దోషిని పట్టుకుని దోషిగా చిత్రీకరిస్తున్నారని యనమల విమర్శించారు.

అసలు జగన్‌రెడ్డి లండన్ ఎందుకు వెళ్లారు. ఈ రోజు తిరిగొస్తున్న ఆయనకు రిటర్న్ గిఫ్ట్‌గా చంద్రబాబును అరెస్ట్ చేశారు తప్ప ఇందులో ఎలాంటి ఆధారాలు లేవు.చట్టాలను పాటించలేదు. చంద్రబాబుకి ఏదైనా హాని జరిగితే జగన్‌రెడ్డి బాధ్యత వహించాలి. 73ఏళ్ల వ్యక్తి, జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన వ్యక్తి, రాష్ట్రాభివృద్ధిని కోరే వ్యక్తి పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. మూడు రాజధానులతోనే విధ్వంసం ప్రారంభమైంది. అహం, కోరిక, పరిపాలన కాంక్షతో దుర్యోధనుడు నాశనం అయ్యాడు. ఇప్పుడు జగన్‌రెడ్డి కూడా ఇదే దారిలో వెళ్తున్నారు. రాజారెడ్డి బాటలోనే వెళ్తున్నారు. జగన్‌రెడ్డి బినామీ ట్రాన్సాక్షన్స్ నా దగ్గర ఉన్నాయి. సందర్భం వచ్చినప్పుడు బయటపెడతాం. హైదరాబాద్ లో వైఎస్ ఉండే ఇల్లు కూడా కబ్జాది కావడంతో రెగ్యులరైజేషన్‌కు అడిగారు. అలాంటి ఆర్థిక పరిస్థితులున్న జగన్‌రెడ్డికి.. నేడు లక్షల కోట్లు, ప్యాలెస్‌లు ఎలా వచ్చాయి. ప్రతిపక్షాలు లేకుండా చేయాలని చూస్తున్నారు. పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారు. జగన్‌రెడ్డి సీబీఐ కేసుల్లో రేపటి నుంచి విచారణ ప్రారంభం అవుతోంది. ట్రయల్స్‌ప్రారంభం అయితే జగన్‌రెడ్డి జైలుకి వెళ్లడం ఖాయం. భవిష్యత్‌లో డిస్ క్వాలిఫై అవుతారు. ఇంతటి దారుణమైన వ్యక్తిత్వం కలిగిన జగన్‌రెడ్డి.. చంద్రబాబు గురించి మాట్లాడటం బాధాకరం. 12 సీబీఐ కేసుల్లో నిందితుడిగా ఉన్న జగన్‌రెడ్డి తరపున సజ్జల మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. టీడీపీ అధికారంలోకి వస్తే అందరి భరతం పడతాం. ప్రజాస్వామ్య రక్షణ జరగకపోతే రాష్ట్రానికి విముక్తి ఉండదని ప్రజలు గ్రహించాలి. అప్రజాస్వామికంగా పోలీసులు వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేసినందుకు అందరికీ కృతజ్ఞతలు. జగన్‌రెడ్డి ఇంటికి వెళ్లడం ఖాయమని యనమల స్పష్టం చేశారు.



అవినీతికి వ్యతిరేకం

రెవిన్యూ శాఖలో

అవినీతిని వ్యతిరేకిస్తూ

సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగానికి

రాజీనామా చేసిన

అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి.జనార్ధన్

## కుక్క కాటుకు చెప్పు దెబ్బ

## నవ మోసాలు

- అబద్ధాలతో ఎల్లకాలం పేదల్ని ఏమార్చ గలననుకొంటే
- పదిచ్చి వంద కొట్టేస్తూ నవ మోసాలు చేయగలననుకొంటే
- తన దోపిడీని ఎదుటివారికి అంటగట్టి చెప్పిన అబద్ధానే వందసార్లు చెప్పి నమ్మించగలననుకొంటే
- దొంగ ఓట్లతో ప్రజా తీర్పును తారుమారు చేయగలననుకొంటే
- మానభంగ ప్రచారాలతో చిన్నాన హత్యను డైవర్ట్ చేయగలననుకొంటే
- భయపెట్టి బ్రతికినంతకాలం లూటీపాలన చేయగలననుకొంటే
- దోపిడీ దుడ్డు వెదజల్లి వ్యవస్థల్ని కొనుగోలు చేయగలననుకొంటే
- కుల,మత, ప్రాంతీయ చిచ్చు పెట్టి విద్వేషపు మంటల్లో చలి కాచుకోగలననుకొంటే
- ఒక్క ఛాన్స్‌తోనే సరి శిక్ష తప్పదు మరి ప్రజా కోర్టులో... చట్టబద్ధ కోర్టులో
- నిను నమ్మో... భయపడో చేయకూడనవి చేసిన వారికి చివరకు చిప్పకూడే గతి.

మన చంద్రన్న
అభివృద్ధి, సంక్షేమ విజనరీ






కంటి పరీక్ష కేంద్రాలు

67 లక్షల మంది పేదలకు

అత్యాధునిక పరికరాలతో

కంటి చికిత్స, 4,55,522

మందికి కళ్లజోళ్లు

పంపిణీ చేశారు

మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

ప్రజారోగ్యానికి ఇచ్చిన హామీలు ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?

204 99% హామీల అమలు అంటే ఇదేనా?




అందరికి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ

- అన్ని రకాల వ్యాధులు, ఆపరేషన్లు ఆరోగ్యశ్రీ పరిధిలోకి

నేడు

గతంలో ఆరోగ్యశ్రీ కింద పేద రోగులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించేవారు. ఇప్పుడది నిలిపేశారు.

నమ్మించి ప్రజలను నట్టేట ముంచిన నయవంచకుడు జగన్‌రెడ్డి

చైతన్యరథం

# అవినీతి మా రక్తంలోనే లేదు: లోకేష్

- జగన్‌కు ఒళ్లంతా విషమే
- చంద్రబాబు అంటే ఒక బ్రాండ్
- సైకో జగన్ చేసిన అతిపెద్ద తప్పు చంద్రబాబు జోలికి రావడం
- ఆయనపై ఆరోపణలను ఎవరూ నమ్మటం లేదు
- బంద్ విజయవంతమే అందుకు నిదర్శనం
- బంద్‌కు సహకరించిన పవన్, సీపీఐ రామకృష్ణ, కృష్ణ మాదిగకు ధన్యవాదాలు
- యువగళానికి తాత్కాలిక విరామం



అమరావతి: అధికారంలో ఉన్నంతకాలం ప్రజలు, రాష్ట్రం, దేశం గురించి తప్ప మరొక ఆలోచన చేయని వ్యక్తి నారా చంద్రబాబు నాయుడని అయన తనయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. పరిశ్రమలు అభివృద్ధి, ఉద్యోగాలు, సంక్షేమం తప్ప అవినీతి అనేది చంద్రబాబు రక్తంలోనే లేదన్నారు. రాజమండ్రిలో సోమవారం లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ దేశ రాజకీయాల్లోనే చంద్రబాబు అరుదైన గుర్తింపు పొందారన్నారు. దేశంలోనే కాదు..ప్రపంచంలో అందరికీ తెలుసు. బిల్ గేట్, బిల్ క్లింటన్, ఫార్చ్యూన్ కంపెనీల సీఈవోలను అడిగినా చంద్రబాబు గురించి చెప్తారు. అలాంటి వ్యక్తిపై దొంగ కేసులు పెట్టి జైలుకు పంపింది సైకో జగన్ ప్రభుత్వం. అందుకే ఎప్పుడూ లేని విధంగా ప్రజల్లో భారీ స్పందన వచ్చింది. టీడీపీ ఇచ్చిన బంద్ కు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించారు. స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు వచ్చారు. బంద్‌ను విజయవంతం చేసిన ప్రజలు, కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు, అన్నలాంటి పవన్ కళ్యాణ్ , సీపీఐ రామకృష్ణ, మంద కృష్ణమాదిగకు ధన్యవాదాలు చెప్తున్నా. సైకో జగన్ చేసిన అతిపెద్ద తప్పు చంద్రబాబు జోలికి రావడం. దీనికి రాజకీయంగా, వ్యక్తిగతంగా వారు చాలా మూల్యం చెల్లించుకుంటారని లోకేష్ హెచ్చరించారు.

## జగన్‌కు అధికారం అంటే కక్ష సాధింపులే

జగన్ అధికారం అంటే అర్థం తెలియదు. అధికారం అంటే యువతకు ఉద్యోగాలు కల్పించాలి..పరిశ్రమలు తీసుకురావాలి. కానీ జగన్ దృష్టిలో మాత్రం మాత్రం అధికారం అంటే కక్ష సాధింపులు, దొంగ కేసులు, హింసించడం, దాడులు చేయడం. పాముకు తలలో మాత్రమే విషముంటుంది... సైకో జగన్ కు ఒళ్లంతా విషముంది. చంద్రబాబుపై అవినీతి మరక వేసేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు..ఇది ఎవరూ నమ్మడం లేదు. వెస్ట్ బెంగాల్ సీఎం మమతా కూడా, జోహో సిఇఓ శ్రీధర్ అరెస్టును ఖండించారు. పింక్ డైమండ్, బాబాయ్ హత్యకేసు, కోడి కత్తికేసులో చంద్రబాబు ప్రమేయంపై ఎంత నిజముందో ఈ స్కిల్ డెవలప్ మెంట్ కేసులో కూడా అంతే నిజం ఉంది. అధికార బలంతో చంద్రబాబును అరెస్టు చేశారు తప్ప అధారాలతో చేయలేదు. చంద్రబాబు అకౌంట్లోకిగానీ, బంధువుల అకౌంట్లోకి గానీ డబ్బులు వచ్చినట్లు నిరూపించలేదు. జగన్ చరిత్ర ఏంటి, ఆయనపై ఎన్ని కేసులున్నాయి..ప్రజలకు సమాధానం చెప్పగలరా? మొత్తం 32 కేసులున్నాయి. 10 సీబీఐ, 7 ఈడీ కేసులు, 21 ఇతర కేసులు ఉన్నాయి. అయిదేళ్లుగా అవి విచారణకు కూడా రావడం లేదు. దీంతో వ్యవస్థలను ఎంత మ్యానేజ్ చేస్తున్నారో తెలుస్తోంది. బాబాయ్ హత్య కేసులో నిందితులను జగన్ కాపాడుతున్నాడు. అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేసేందుకు సీబీఐ వస్తే కర్నూలులో లా అండ్ ఆర్డర్ సంమస్య వస్తుందని పోలీసులను అడ్డంగా పెట్టుకుని అరెస్టు కాకుండా చూసుకున్నాడు. ఛార్జ్ షీట్ లో దోషిగా ఉన్న వ్యక్తిని టీటీడీ బోర్డు మెంబర్ గా చేశారని లోకేష్ విమర్శించారు.

## ఇది ఒక ఫేక్ కేసు

జగన్‌కు ఉన్న అవినీతి మరక అందరికీ అంటించాలని చూస్తున్నాడు. స్కిల్ డెవెలెప్మెంట్ కేసులో చంద్రబాబుపై అవినీతి ముద్రపడలేదు. కానీ జగన్ సైకోఇజం ఎంత పీక్ స్టేజ్ లో ఉందో అర్థమైంది. స్కిల్ డెవలప్మెంట్ కేసు ఫేక్ కేసు. ఇందులో చంద్రబాబు సంతకం కానీ, చంద్రబాబుకు డబ్బులు వచ్చాయని రిమాండ్ రిపోర్టులో కూడా చూపించలేకపోయింది. 2013లో గుజరాత్ సీఎంగా మోడీ ఉన్నారు. ఇదే ప్రాజెక్టును గుజరాత్ లో అమలు చేశారు. ఇదే కంపెనీ సీఈఓలు ప్రాజెక్టు పనుల్లో సంతకాలు చేశారు. గుజరాత్ పాటు 7 రాష్ట్రాల్లో ఈ ప్రాజెక్టును అమలు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నిరుద్యోగులకు నైపుణ్యాలు పెంపొందించి ఉద్యోగాలు వచ్చేలా చేసేందుకు టీడీపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. 42 సెంటర్లు ద్వారా 2.13 లక్షల మందికి ట్రెనింగ్ ఇచ్చి లక్ష మందిదాకా ఉద్యోగాలు వచ్చేలా చేశాం. స్కిల్ డెవలెప్మెంట్ ను స్టడీ చేసింది ప్రేమ్ చంద్రారెడ్డి. ఆనాడు ప్రాజెక్టుకు ఆమోదం తెలిపింది అజేయ్ కల్లం రెడ్డి. వారిద్దరూ ఈ ప్రభుత్వంలో సలహాదారుగా ఉన్నారు..కానీ వారిపై కేసు పెట్టలేదు. ఈ ప్రాజెక్టుకు సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్స్ కూడా సర్టిఫికెట్ ఇచ్చింది. సాఫ్ట్ వేర్, హార్డ్ వేర్, మెటీరియల్ అందిండంతో పాటు ప్రాజెక్టు సజావుగా నడుస్తోందని స్కిల్ డెవలెప్మెంట్ ఎండీ సర్టిఫికేషన్ ఇచ్చారు. 2021 డిసెంబర్ లో కేసు నమోదు చేశారు. 36 మంది ఆరోపణలు ఎదుర్కొనే వారుంటే 30 మందిని అరెస్టు చేసింది ఈ ప్రభుత్వం. 4 ఏజన్సీల ద్వారా విచారణ చేసినా ఒక్క ఛార్జ్ షీట్ కూడా రెండేళ్లుగా ఫైల్ చేయలేకపోయింది. దీనర్థం తప్పు జరగలేదు. ఈడీ రిపోర్ట్ లో కూడా మనీ లాండరింగ్ జరగలేదని స్పష్టంగా తేల్చి చెప్పింది. నేను ప్రభుత్వాన్ని సూటిగా అడుగుతున్నా..చంద్రబాబుకు డబ్బులు ఎలా వచ్చాయో ఇప్పుడైనా నిరూపించగలుగుతారా? స్టేట్ మెంట్లు కాదు...ఆధారాలతో పలానా అకౌంట్, పలానా షెల్ కంపెనీకి డైరెక్టర్లుగా ఉన్నారని నిరూపించగలగుతారా? రిమాండ్ రిపోర్టులో చంద్రబాబుకు డబ్బులు ఎలా వచ్చాయన్నదానిపై ఇప్పటికీ నిరూపించలేదని లోకేష్ అన్నారు.

## న్యాయం నిలబడే వరకూ పోరాడతా

ఏపీ పరిస్థితి చూస్తే బాధేస్తోంది. పరిశ్రమలు తెచ్చి, ఉద్యోగాలు కల్పిస్తే కేట్ కట్ చేసి సంబరాలు చేసుకుంటారు..కానీ ప్రతిపక్ష నేతపై కేసులు పెట్టి అరెస్టు చేస్తే సంబరాలు చేసుకుంటున్నారంటే ఎంత కక్షతో ఉన్నారో తెలుస్తోంది.

సీఐడీ కక్షసాధింపు డిపార్ట్‌మెంట్ గా మారింది. ప్రజలందరూ ఆలోచించాలి. ఆదిరెడ్డి వాసు, ఆదిరెడ్డి అప్పారావును కూడా రాజమండ్రి జైలుకు పంపింది. మాజీ మంత్రి చినరాజప్పపైనా అట్రాసిటీ కేసు పెట్టింది. నాపై ఇప్పటికీ 20 కేసులు పెట్టింది. ప్రజల తరపున మేము పోరాడుతున్నాం..ఏ తప్పూ చేయలేదు..ఎన్నిసార్లు జైలుకు పంపుతారో పంపుకోండి మేము సిద్ధంగా ఉన్నాం పోరాటం ఆగదు. రూ.42 వేల కోట్లు కొట్టేసి బయట తిరుగుతున్నారు. సొంత బాబాయ్ ని చంపిన అవినాష్ రెడ్డి బయట తిరుగుతున్నారు. మేము ఏ తప్పూ చేయలేదు..వేధించి కేసులు పెడతామంటే ఊరుకోం. చంద్రబాబును అరెస్టు చేసి చాలా తప్పు చేశారు..ఎవర్నీ వదిలిపెట్టను..ప్రజల్లోకి వెళ్తా సమస్యలు తెలుకుంటా..న్యాయం నిలబడే వరకూ పోరాడతా. చంద్రబాబును అరెస్టు చేస్తారని మంత్రులు ముందే చెప్పారు. ఇప్పుడు నన్ను కూడా అరెస్టు చేస్తామని ముందే చెప్తున్నారు. ట్రైలర్ చూపిస్తాం..సినిమా చూపిస్తాం అంటున్నారు. నేనెక్కడికీ పారిపోలేదు..రాజమండ్రిలోనే ఉన్నా. ప్రజల కోసం పోరాడతా..న్యాయం గెలిచే వరకూ ఎవర్నీ వదిలిపెట్టను. దొంగ కేసులకు భయపడం. పెద్ద తప్పు చేశారు. మంత్రి బొత్స వల్ల ఓక్స్ వ్యాగన్ రాష్ట్రం నుండి పోయింది..ఎందుకు పోయిందో సమాధానం చెప్పాలి. జగన్ తప్పు చేసినట్లు, రూ.42 వేల కోట్లు దోచుకున్నట్లు సీబీఐ నిరూపించిందని లోకేష్ అన్నారు.

## టీడీపీ పోరాటాన్ని ఆపాలనే దొంగ కేసులు

చంద్రబాబు ఈ ప్రభుత్వంపై పోరాడుతున్నారు..నీటి ప్రాజెక్టుల నిర్వీర్యంపై పోరాడుతున్నారు. భవిష్యత్తుకు గ్యారంటీ ద్వారా ప్రజల్లోకి వెళ్లారు..ఈ ప్రభుత్వాన్ని కదిగేశారు. స్కిల్ కేసులో హడావుడిగా కేసులు పెట్టారు.. 2021లో ఎఫ్ఐఆర్ కట్టారు..రెండేళ్ల తర్వాత 36 మంది తర్వాత 37వ వ్యక్తిగా చంద్రబాబును చేర్చారు. ఈ కేసులో కేంద్రం ఉన్నదో..లేదో మాకు తెలియదు. బీజేపీ వాళ్లనే అడగండి. మేము 7 ఏళ్లుగా మా అస్తులు ప్రకటిస్తున్నాం. గజం ఎక్కువగా చెప్తే మా అస్తులు రాసిస్తామని చెప్పాము. ఒక్క షేర్ ఎక్కువున్నా అప్పగిస్తాం. కక్ష సాధింపుతోనే దొంగ ఎఫ్ఐఆర్ తో జైలుకు పంపుతున్నారు. స్కామ్ ఉంటే 2 ఏళ్లుగా ఎందుకు చంద్రబాబును ఎందుకు విచారణకు పిలవలేదు.? అధికారంలోకి వచ్చాక పింక్ డైమండ్ చంద్రబాబు ఇంట్లో ఎక్కడుందో చూపించారా.? అమరావతిలో గజం భూమినైనా కొన్నామని నిరూపించారా.? ఇవి తప్పుడు ఆరోపణలు కాదా.? టీడీపీ పోరాటం చేస్తోంది..దీన్ని అపాలని దొంగ కేసులు పెట్టి జైలుకు పంపాలని చూస్తున్నారు..మా పోరాటం ఆగదు. టీడీపీకి సంక్షోభాలు కొత్తకాదు. ఇందిరా గాంధీ, రాజశేఖర్ రెడ్డితో టీడీపీ పోరాడింది. సైకో జగన్ ఒక లెక్కకాదు. చంద్రబాబును దొంగ కేసులతో జైలుకు పంపితే టీడీపీ, టీడీపీ సైన్యం అగిందా..ఆగదు. చంద్రబాబును అరెస్టు చేయడం మాకు స్పీడ్ బ్రేకర్ మాత్రమేనని లోకేష్ అన్నారు.

## ఇంత మంది అండగా ఉంటే ఒంటరి వాళ్లం ఎలా అవుతాం

నేను అన్నగా భావించే పవన్ అండగా నిలబడ్డారు. మమతా బెనర్జీ నిలబడ్డారు. జోహో సీఈవో కూడా బాధతో ట్విట్టర్లో పోస్టు చేశారు. లక్షలాది కార్యకర్తలు, నేతలు అండగా ఉంటే మేము ఒంటరివాళ్లం ఎలా అవుతాం? ప్రజలు స్వచ్ఛందంగా బయటకు వచ్చి షాపులు మూసి నిరసన తెలిపారు..స్కూళ్లు మూసేశారు.. నేను ఒంటరివాన్ని ఎలా అవుతాను? ఏ ప్రభుత్వంలోనైనా గ్రీన్ నోట్ ఫైనల్..అసలు ఇది కార్పొరేషన్. ఈ ఫైల్ సీఎంకే కాదు..మంత్రికే రాదు..సీఎం వద్దకు ఎలా వస్తుంది. మినిట్స్ నోట్ మాత్రమే మంత్రి వద్దకు వస్తుంది. గ్రీన్ నోట్, ఎంఓయూలో చంద్రబాబు సంతకం లేదు. ఏ కాగితంపైనా చంద్రబాబు సంతకం లేదు. అనాడు ఎండీ, ఫైనాన్స్ సెక్రటరీగా ఉన్నవారు ఇప్పుడు సీఎం వద్ద సలహాదారుగా ఉన్నారు..కానీ వారిపై కేసులు లేవు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సైకోను రాష్ట్రం నుండి తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఈ ప్రభుత్వానికి ఎవరు వ్యతిరేకంగా మాట్లాడినా విమర్శలు, దొంగ కేసులు పెడతారు. వారి కుటుంబాల వారి ఫోటోలు మార్ఫింగ్ చేస్తారు..బజార్లో పెడతారు. సొంత ఎంపీని కొట్టిన వారు వీళ్లు..దానికి సమాధానం చెప్పాలి.. చెల్లి, తల్లిని బయటకు పంపారు దీనికి సమాధానం చెప్పాలి. టీడీపీ ఒకసారి నిర్ణయం తీసుకుని ముందుకు వెళ్తే ఎవరొచ్చినా తొక్కుకుని వెళ్తామని లోకేష్ స్పష్టం చేశారు.

## యువగళానికి తాత్కాలిక విరామం

లీగల్ అంశాలు సమన్వయం చేస్తున్నందున యువగళం పాదయాత్ర ప్రస్తుతం తాత్కాలికంగా విరామం ఇచ్చా. చంద్రబాబుపై దాడి జరుగుతోంది..దాన్ని అపాల్సిన బాధ్యత నాపై ఉంది. మా పార్టీ నేతలతో సమావేశమై మళ్లీ పాదయాత్ర ఎప్పుడు ప్రారంభిస్తామో చెప్తా. న్యాయపోరాటం జరుగుతోంది.. జడ్జిమెంట్ వచ్చిన తర్వాత పాదయాత్ర ఎప్పుడు ప్రారంభించాలో నిర్ణయిస్తాం. నేను సీఎంను బూతులు తిట్టానని చంద్రబాబును జైల్లో పెట్టారా.? సైకో, హాలిడే అనే పదాలు బూతు పదాలు కాదు. బ్రోకర్ సజ్జల బూతు పదం కాదు..సజ్జల అనే పదం బూతుపదమైతే మార్చుకోవాలి. నేను ఈ మాటలన్నందుకు చంద్రబాబును అరెస్టు చేశారా? గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు కాలర్ పట్టుకోవాలి, నడిరోడ్డుపై కాల్చండి, చీపురుతో కొట్టండని జగన్ అన్నారు..కానీ నేను అనలేదు. తాము అవినీతిపరులని వైసీపీ వాళ్లకే అర్థమైంది. చంద్రబాబుపై అవినీతి ముద్ర వేయాలని బురజ చల్లుతూ జైలుకు పంపారు. గేటు దాటిన తర్వాత చంద్రబాబు సీఐడీ ఆఫీసులోని ఫోటోలు బయటకు వచ్చాయి. వాటిని ఆధారంగా చేసుకుని కించపరుస్తున్నారు. కానీ వాటికీ మేము వాటికి భయపడం. జగన్ పై 38 కేసులున్నాయి. కోడికత్తి, బాబాయ్ హత్య కేసు ఆగిపోయాయి.. దానిపై ఎందుకు మాట్లాడటం లేదు.. దీన్ని బట్టి అర్థంకావడం లేదా..వ్యవస్థలను ఎవరు మ్యానేజ్ చేస్తున్నారు.? దొంగ కేసులు వాళ్లే పెట్టి మ్యానేజ్‌చేసి చంద్రబాబును జైల్లో పెట్టారు. చంద్రబాబుకు ప్రజలు అండగా ఉండి సానుభూతి తెలుపుతున్నారు. 40ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న వ్యక్తిపై తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారని ప్రజలు భావిస్తున్నారు. దేశంలోని ప్రజలూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. బెయిల్ కోసం ఏసీబీ కోర్టులో మేం పిటిషన్ వేశాం. అందులో స్పష్టంగా హౌస్ అరెస్ట్ ఇవ్వాలని కోరాం. దానికి కారణం నక్సలైట్లు, మాజీ నక్సలైట్లు, ఫ్యాక్షనిస్టులు, గంజాయి స్మగ్లర్లు, ఎర్రచందనం స్మగ్లర్లు సెంట్రల్ జైల్లో ఉన్నారు. దాని వల్ల చంద్రబాబు ప్రాణానికి హాని ఉంది..అందుకే హౌస్ అరెస్టు కోరాం. తీర్పు వచ్చాక కార్యాచరణ ప్రారంభిస్తాం. రాష్ట్రంలో మంగళవారం టీడీపీ పార్లమెంట్‌స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేస్తాం. బుధవారం అన్ని నియోజకవర్గాల్లో ఏం చేయాలన్న దానిపై భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం. ప్రజల్లో చైతన్యం, మా నేతపై జరుగుతున్నదాడిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఏంచేయాలనే విషయమై అందరితో చర్చించి నిర్ణయిస్తాం.

- (మిగతా వివరాలు 6లో)

## రాజమండ్రి జైల్లో
# చంద్రబాబుకు ప్రాణహాని
### ఎంపీ రఘురామ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌పై వైసీపీ రెబల్ ఎంపీ రఘురామ కృష్ణరాజు సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం రఘురామ మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబుకు రాజమండ్రి జైల్లో ప్రాణహాని ఉంది. ఒక పథకం ప్రకారమే ఇదంతా చేస్తున్నారు. చేస్తుంటారు..చంద్రబాబు ప్రాణానికి రిస్కు ఉంది. జైల్లో ఆయనను ఉంచడం సరికాదు. చంద్రబాబుకు హౌజ్‌అరెస్ట్ ఇవ్వరు. హైకోర్టులో కూడా బెయిల్ రాదు అని నేను అనుకుంటున్నా. సుప్రీంకోర్టుకు రావడం ఉత్తమం. సుప్రీంకోర్టులో న్యాయ జరుగుతుందని నేను అనుకుంటున్నాను. చంద్రబాబుకు జరిగిన అన్యాయంపై దేశంలో ఉన్న సీఎం లకు లేఖ ద్వారా వివరిస్తా. చంద్రబాబు అక్రమ అరెస్టును చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా దృష్టికి తీసుకెళ్తాను. ఏపీలో దుర్మార్గపు పాలన నడుస్తోంది. వివేకానందరెడ్డి హత్య కేసులో వైసీపీ నేత అవినాష్‌రెడ్డికి బెయిల్ రద్దు తథ్యం. అవినాష్ బెయిల్ రద్దు అయి.. కేసులో మరో రెండు పేర్లు కూడా చేరతాయి. రాష్ట్రంలో నరమేధం జరుగుతోంది. 13వ తేదీన జగన్ ఢిల్లీకి రావొచ్చు... చంద్రబాబుకు ఉన్న ఎన్ఎస్‌జీ సెక్యూరిటీని తీసేయమని కేంద్రప్రభుత్వాన్ని అడగొచ్చు. జూనియర్ ఐఏఎస్‌ను తీసుకొచ్చి చీఫ్ సెక్రటరీని చేస్తే ఇతర ఐఏఎస్‌లు ఎందుకు మాట్లాడడం లేదు. అన్ని కడప జిల్లావారికేనా.. ఐఏఎస్ అధికారులు ఎందుకు మాట్లాడడం లేదని రఘురామ ప్రశ్నించారు.

# అంతిమ విజయం ధర్మానిదే




### - టీడీపీ నేతల స్పష్టీకరణ

అమరావతి: అక్రమ కేసుల పేరుతో జగన్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా అంతిమ విజయం ధర్మానిదేనని టీడీపీ సీనియర్ నాయకులు స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడిని తప్పుడు కేసులతో అక్రమంగా అరెస్టు చేయడాన్ని పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. సోమవారం టీడీపీ జాతీయ కార్యాలయంలో అందుబాటులో ఉన్న ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా బంద్, పార్టీ శ్రేణులపై పోలీసుల దౌర్జన్యం, తప్పుడు కేసులు, హౌస్ అరెస్టులు వంటి అంశాల గురించి చర్చించారు. పార్టీ నేతలు మాట్లాడుతూ... కార్యకర్తలందరూ సంయమనం పాటించాలని, భావోద్వేగాలకు గురికావద్దని కోరారు. చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టుతో భావోద్వేగానికి గురై ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు యనమల రామకృష్ణుడు, ధూళిపాళ్ల నరేంద్ర, ఎం.ఏ.షరీఫ్,నక్కా ఆనంద్‌బాబు, కావలి ప్రతిభాభారతి, అశోక్‌బాబు, ఏలూరి సాంబశివరావు, డోలా బాలవీరాంజనేయస్వామి, భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, పంచుమర్తి అనూరాధ, కన్నా లక్ష్మీనారాయణ,నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి,బీద రవిచంద్ర, కళా వెంకట్రావు, కంభంపాటి రామ్మోహన్ రావు, కొమ్మారెడ్డి పట్టాభి, బొజ్జల సుధీర్‌రెడ్డి, అనగాని సత్యప్రసాద్,దామచర్ల సత్య, చింతకాయల విజయ్, బుచ్చి రాంప్రసాద్, గురజాల మాల్యాద్రి, కావలి కృష్ణారెడ్డి, ఎ.వి.రమణ, హరీష్, దారపనేని నరేంద్రతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కల్పిత ఆధారాలతో
# చంద్రబాబుపై అక్రమ కేసులు

- ఆర్థిక నేరస్తుడు, క్రిమినల్ మనస్తత్వమున్న జగన్‌రెడ్డి ఇంతకంటే ఏం చేయగలడు?
- అసమర్థుడి పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి
- తన అవినీతి బురదను చంద్రబాబుకి అంటించేందుకు జగన్ కుట్రలు
- వచ్చే ఎన్నికల్లో ప్రజలు జగన్ రెడ్డిని, వైసీపీని రాష్ట్రం నుంచి తరిమేస్తారు
- మండిపడ్డ టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కళావెంకట్రావు



అమరావతి: ఆర్థిక నేరస్తుడు జగన్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా అయినప్పటినుంచీ రాష్ట్రం అన్ని విధాలా వెనుకబడిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కిమిడి కళా వెంకట్రావు విమర్శించారు. జగన్ పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కు వెళ్లిందని, నాలుగేళ్ల తన పాలనా వైఫల్యాలు, చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికే, వ్యవస్థల్ని తనచేతిలో పెట్టుకొని టీడీపీ అధినేత, మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని అన్యాయంగా జైలుపాలు చేశారన్నారు. క్రిమినల్ మనస్తత్వం ఉన్న వ్యక్తి ఇంతకంటే ఏం చేయగలడని ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేరపూరిత మనస్తత్వం ఉన్న వారి దుశ్చర్యలు, దుర్మార్గాలతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు. ఈవాస్తవం గ్రహించే జగన్ రెడ్డి, అయన మంత్రివర్గం స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ లో అవినీతి అని ప్రచారంచేసి, ఏ తప్పూ చేయని చంద్రబాబుని దోషిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తోంది. టీడీపీ ప్రభుత్వంలో ఏర్పాటైన స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ద్వారా 2,13,000 యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందిస్తే, వారిలో 70వేల మందికి ఉద్యోగాలు లభించాయి. ఆ ప్రాజెక్ట్ పనితీరు క్షేత్రస్థాయిలో ఉత్తమంగా నిలిచింది. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లో ఎక్కడా ఎలాంటి అవినీతి జరగకపోయినా జగన్‌రెడ్డి ప్రభుత్వం కావాలనే తప్పుడు ఆధారాలు సృష్టించి చంద్రబాబుని ఇరికించింది. అలానే టీడీపీ యువనేత లోకేశ్‌ను కూడా ఇరికించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇలా తప్పుడు కేసులతో ప్రజాస్వామ్యాన్ని ఎన్నాళ్లు ఖూనీ చేస్తారు? యువగళంతో లోకేశ్ ప్రజల్లో మంచి పేరు ప్రఖ్యాతులు పొందారు. అయనకు లభిస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే చెత్త ఆరోపణలు చేస్తున్నారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యుడిని అడ్డుకోలేరనే వాస్తవాన్ని జగన్‌రెడ్డి, అతని ప్రభుత్వం తెలుసుకోవాలని కళావెంకట్రావు హితవు పలికారు.

కేవలం వచ్చే ఎన్నికల్లో లబ్ధిపొందడానికి, తమపార్టీని, తమను తాము కాపాడుకోవడానికి జగన్‌రెడ్డి, మంత్రులు కల్పిత ఆధారాలతో చంద్రబాబుని జైలుకు పంపారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఏర్పాటైన శిక్షణా కేంద్రాల్లో అన్ని పరికరాలు ఉన్నాయని, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం యువతకు అందుబాటులో ఉందని, శిక్షణా కేంద్రాలు బాగానే పనిచేస్తున్నాయని గతంలో కేంద్రప్రభుత్వ సంస్థ సెంట్రల్ టూల్ డిజైన్ క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇచ్చింది. కేంద్రప్రభుత్వ సంస్థకు కనిపించని అవినీతి జగన్ రెడ్డికి, సీఐడీకి కనిపించడం కేవలం కక్షపూరితమే. అలానే వైసీపీ ప్రభుత్వంలో ఏ శ్రీకాంత్ అనే ఐపీఎస్ అధికారి స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణా కేంద్రాలు బాగా పనిచేస్తున్నాయని సర్టిఫై చేశాడు. తన ప్రభుత్వంలోని అధికారికి కనిపించని అవినీతి, జగన్ రెడ్డికి, అతని జేబుసంస్థలకు కనిపించడం, దానిలో చంద్రబాబుని దోషిగా నిలబెట్టడం కుట్రకోణం కాదా అని కళా ప్రశ్నించారు.

తన చొక్కా మొత్తం బురదలో ముంచుకొన్న జగన్ రెడ్డి, ఆ బురదను చంద్రబాబుకి పూసి, ఆయన తప్పుచేశారని చెప్పే ప్రయత్నం చేస్తున్నాడు. దానిలో భాగమే చంద్రబాబు అక్రమ అరెస్ట్. ఎన్నికల క్షేత్రంలో తెలుగుదేశాన్ని, చంద్రబాబుని ఎదుర్కొనే ధైర్యం లేకనే అవినీతి ముఖ్యమంత్రి ఇలాంటి కుట్రలకు తెరలేపాడు. దుర్మార్గుడు, అవినీతి పరుడు, ఆర్థిక ఉగ్రవాది అయిన జగన్ రెడ్డిని నిలువరించకపోతే రాష్ట్రం ఎటు పోతుందో ప్రజలే ఆలోచించాలి. ఏ1, ఏ2 సహా మొత్తం వైసీపీకి తగిన విధంగా బుద్ధి చెప్పి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందని కళా వెంకట్రావు స్పష్టం చేశారు.

## పకడ్బందీ కుట్రలో భాగంగానే
# చంద్రబాబు అరెస్ట్: వర్ల

- తాను 16 నెలలు చెంచల్ గూడ జైల్లో ఉన్నందున 16 రోజులైనా బాబును జైల్లో ఉంచాలనేది జగన్ ఆకాంక్ష
- అందుకు అనుగుణంగానే అక్రమ కేసులో అరెస్ట్ చేసి జైలుకు పంపించారు



అమరావతి: తాను 16 నెలలు చెంచల్ గూడ జైల్లో ఉన్నందున, 16 రోజులైనా చంద్రబాబును జైల్లో ఉంచాలనేది జగన్ ఆకాంక్ష అని, ఆయన ఆకాంక్షకు అనుగుణంగా చంద్రబాబును జైలుకు పంపి చూపారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. సోమవారం జూమ్ ద్వారా నిర్వహించిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ పాలకులు అవినీతిపరులైతే నీతిమంతులు జైల్లో ఉంటారని గతంలో క్యూబా అధ్యక్షుడు ఫిడెల్ క్యాస్ట్రో చెప్పిన మాటలు నేడు అక్షర సత్యాలయ్యాయన్నారు. జగన్ మన రాష్ట్ర పాలకుడు అవినీతిపరుడిగా ముద్ర పడిన వ్యక్తి. అవినీతిపరుడు అధికారంలో ఉన్నాడు కాబట్టి నీతిమంతులు జైలుకెళ్లాలి. అందులో భాగంగానే చంద్రబాబు జైలుకు వెళ్లారు. జగన్ కబంధ హస్తాల నుంచి చంద్రబాబును కాపాడాలని చంద్రబాబు సతీమణి భువనేశ్వరి కనకదుర్గమ్మను వేడుకుంటే.. ఓ మహిళా మంత్రి వ్యంగ్యంగా మాట్లాడటం దారుణం. భువనేశ్వరి సిగ్గుపడాలనడం సిగ్గే సిగ్గుపడేలా ఉంది. కక్ష, పగ, ఈర్ష్య, ద్వేషాలలో భాగమే చంద్రబాబు అరెస్టు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం చంద్రబాబు అహొరాత్రులు కృషి చేశారు. సీఐడీ చీఫ్ సంజయ్ తన స్థాయిని దిగజార్చుకుని సమాజంలో అభాసుపాలయ్యారు. జగన్ ఆడిన ఈ చదరంగంలో అనేకమంది పావులుగా మారారు. చంద్రబాబును అరెస్టు చేయడంలో చూపిన చొరవ వివేకా హత్య కేసు నిందితుడు అవినాష్ రెడ్డిని అరెస్టు చేయడంలో జగన్ ఎందుకు చూపలేదు? వివేకానందరెడ్డిని గొడ్డలితో నరికి చంపిన నిందితులను పట్టుకోవడంలో ఏమైంది మీ సామర్థ్యం? నిందితుడు అవినాష్ రెడ్డి కర్నూలులో తన తల్లి ఆసుపత్రిలో ఉందని ఆడిన డ్రామాను ఎందుకు అడ్డుకోలేకపోయారని వర్ల ప్రశ్నించారు.

రాజకీయ క్రీడలో భాగంగా చంద్రబాబును అభాసుపాలు చేయడం న్యాయమా?. గతంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సైతం చంద్రబాబునాయుడును ఏమైనా అంటే ఊరుకునేది లేదన్న విషయం ఒకసారి ప్రజానీకం గుర్తు చేసుకోవాలి. చంద్రబాబు అరెస్టుతో సంబరాలు చేసుకుంటున్న వైసీపీ నాయకులు, మంత్రులకు ప్రజలే త్వరలో సమాధానం చెబుతారు. అత్యంత ధనవంతుడైన రాజకీయ నాయకుడిగా జగన్ ఎలా ఎదిగారో ప్రజలే ఆలోచించాలి. వైసీపీ నాయకుల వెకిలి చేష్టలు, హేళన, నీచ బుద్ధి, సరైంది కాదు. ఏం తప్పు చేశారని చంద్రబాబునాయుడిని రాజమండ్రి సెంట్రల్ జైల్లో పెట్టారు? 14 సంవత్సరాలపాటు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి, 40 సంవత్సరాలపాటు రాజకీయ యవనిక మీద ఏ మచ్చ లేని వ్యక్తి చంద్రబాబునాయుడు. కక్ష, పగ, ఈర్ష్య, ద్వేషంలో భాగంగానే ఆయనను అరెస్టు చేయించారు. ఏ సంబంధం లేని కేసులో ఆయనను అరెస్టు చేశారు.

కోర్టులను కూడా తప్పుదారి పట్టించారు. తప్పుడు సాక్ష్యాలు సృష్టించి కోర్టుకు సమర్పించారు. చంద్రబాబు అరెస్టులో పకడ్బందీగా వ్యవహరించారు. అధికారం ఉంది కదా అని చంద్రబాబును అంత ఇబ్బందులపాలు చేస్తారా? అంతా ఒక పథకం ప్రకారం చేశారు. చంద్రబాబును అరెస్టు చేయడంతో ఓ మహిళా మంత్రి బాణాసంచా కాల్చి స్వీట్లు పంచారు. చంద్రబాబునాయుడు అంటే ఆ మహిళా మంత్రికి ఎందుకంత పగ అని వర్ల ప్రశ్నించారు.

చంద్రబాబునాయుడు ఎంతోమంది యువతకు అమెరికాకు పంపి వారి జీవితాలలో వెలుగులు నింపారు. ఇదే స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా వేలాది మంది బిడ్డలను జీవితాల్లో సెటిల్ చేశారు. ఎంతో మంది రైతు బిడ్డల్ని, వారి కుటుంబాలను ఆదుకున్నారు. డీఐజీ రఘురామిరెడ్డి, సీఐడీ ఛీఫ్ సంజయ్ లు జగన్ ఆడిన నాటకంలో పాత్రధారులు. భవిష్యత్తులో వీరు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది జగన్ టీంకు ఒక న్యాయం? ప్రతిపక్షాలకు ఒక న్యాయమా? చంద్రబాబునాయుడు వివాహ వార్షికోత్సవం రోజున ఆయన చేత కంటతడి పెట్టించడం అన్యాయం. హైదరాబాద్ లో లోటస్ పాండ్, బెంగుళూరు యలహంకలో 29 ఎకరాల్లో కట్టుకున్న ప్యాలెస్ ఎక్కడివి. అదంతా అవినీతి సొమ్ము కాదా? అమెరికా సంయుక్త రాష్ట్రాల లో శ్వేత సౌధాన్ని మించిన బంగ్లాలు మీరు ఇండియాలో కట్టారు. ఇదంతా అవినీతి సొమ్ము కాదా? అక్రమ కేసులో చంద్రబాబునాయుడిని జైలుపాలు చేయడం సబబుకాదని.. కడిగిన ముత్యంలా మా నాయకుడు బయటికి వస్తారని వర్ల రామయ్య స్పష్టం చేశారు.

# చంద్రబాబు అక్రమ అరెస్ట్‌తో జగన్‌రెడ్డి తన గొయ్యి తానే తవ్వుకున్నారు: పంచుమర్తి

- 151 సీట్లున్న అధికారపార్టీ అహంకారంతో 151 అడుగుల గొయ్యిలో పడనుంది
- చరిత్ర ముగిసిందని తెలిసినా వైసీపీ నేతలు, మంత్రుల ప్రగల్బాలు
- బహిరంగ చర్చకు రమ్మంటే రాని వైసీపీ నేతలు, మంత్రులు సొంత మీడియా ముందు నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు

అమరావతి: ఆంధ్రరాష్ట్ర ప్రజలందరూ చంద్రబాబుకి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ, ప్రస్తుత కాలాన్ని చీకటిరోజులుగా పరిగణిస్తున్నారని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ విమర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌తో జగన్‌రెడ్డి సెల్ఫ్‌గోల్ వేసుకున్నారన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబుని ఉద్దేశించి మంత్రులు, వైసీపీ నేతలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతలకు మొసళ్ల పండగ ముందుంది. 151 సీట్లున్న వైసీపీ, చంద్రబాబు అక్రమ అరెస్ట్ తో శాశ్వతంగా భూ స్థాపితం కావడానికి తనకు తానే 151 అడుగుల గొయ్యి తవ్వుకుందని పంచుమర్తి అన్నారు.

## పోలవరం ప్రాజెక్ట్‌కి ఎన్ని గేట్లు ఉంటాయో తెలియని అంబటి చంద్రబాబుని అనడం సిగ్గుచేటు

చేతగాని దద్దమ్మ ఇరిగేషన్ మంత్రి అంబటి రాంబాబు నోరు అదుపులో పెట్టుకోవాలి. పోలవరాన్ని 72 శాతం పూర్తిచేసిన చంద్రబాబు గురించి,ప్రాజెక్టుకి ఎన్ని గేట్లు ఉంటాయో తెలియని అంబటి మాట్లాడటం సిగ్గు చేటు.రూ. 68వేలకోట్లు ఇరిగేషన్ రంగానికి ఖర్చు పెట్టిన చంద్రబాబు గురించి మాట్లాడే నైతికత, ఇరిగేషన్ మంత్రిగా ఉండి అరఎకరాకు కూడా నీళ్లివ్వని అంబటికి లేదు. అమరావతిలో ఇన్ సైడ్ ట్రేడింగ్ జరగలేదని హైకోర్టు చెప్పినా అంబటి న్యాయవ్యవస్థను అగౌరవ పరిచేలా మాట్లాడుతున్నాడు. 38కేసులు ఉన్న జగన్ రెడ్డి ఏవిధంగా వ్యవస్థల్ని, న్యాయస్థానాల్ని మేనేజ్ చేసి బయట తిరుగుతున్నాడో మంత్రులు సమాధానం చెప్పాలి. వివేకా హత్యకేసులో ఏ 8గా ఉన్న వైసీపీ ఎంపీ అవినాశ్‌రెడ్డి గురించి సీబీఐ తన ఛార్జ్‌షీట్లోని పేజీ-14, పేరా 16లో వివేకా హత్యకు కడప ఎంపీ సీటు వివాదమే కారణమని పేర్కొంది. సీటు వివాదం వ్యవహారం మనసులో పెట్టుకొనే అవినాశ్‌రెడ్డి, వివేకానంద రెడ్డి హత్యకు పాల్పడ్డాడని కూడా సీబీఐ చెప్పింది. ఇంత స్పష్టంగా అవినాశ్‌రెడ్డి పాత్ర కనిపిస్తుంటే, అతన్ని రక్షించడానికి జగన్‌రెడ్డి డ్రామాలు ఆడించాడు. అవినాశ్‌రెడ్డి తల్లిని ఆసుపత్రిలో చేర్పించి, అతన్ని అరెస్ట్ చేయడానికి వెళ్లిన సీబీఐవారిని భయభ్రాంతులకు గురిచేసి,అడ్డుకున్నారు.అవినాశ్‌రెడ్డిని కాపాడటానికి జగన్, అతని ప్రభుత్వం ఏరకంగా వ్యవస్థలను మేనేజ్ చేసిందో మంత్రి అంబటి మరిచిపోయాడా? జగన్ వ్యవస్థల్ని మేనేజ్ చేయబట్టే, అవినాశ్‌రెడ్డి చొక్కా ఎగరేస్తూ తిరుగుతున్నది నిజంకాదా అని పంచుమర్తి ప్రశ్నించారు.

కోర్టుల్లో విచారణకు హాజరు కాకుండా తప్పించుకోవడానికి ఇప్పటివరకు జగన్ వేసిన పిటిషన్లు 320 ఉంటే, స్టే పిటిషన్లు 158 వరకు ఉన్నాయి. జగన్ 11 ఏళ్ల నుంచి దర్జాగా బయట ఎలా తిరుగుతున్నాడో ప్రజలకు అర్థమైంది. వ్యవస్థల్ని మేనేజ్ చేయబట్టే జగన్ రెడ్డి ఇంకా జైలుకెళ్లలేదని అందరికీ అర్థమైందని పంచుమర్తి అన్నారు.

## ఏమీ నిరూపించలేక చివరకు తోక ముడిచిన రాజశేఖర్ రెడ్డి

గతంలో కూడా చంద్రబాబుపై కేసుల మీద కేసులు వేసిన దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా టీడీపీ అధినేత వెంట్రుక పీకలేకపోయాడు..జగనెంత? ఏలేశ్వరం ప్రాజెక్ట్‌లో పెద్ద స్కామ్ జరిగిందని ప్రచారం చేసి, చంద్రబాబుపై అభియోగాలు మోపి, జస్టిస్ సోమ శేఖర్ కమిషన్ వేసి, 10రోజుల చంద్రబాబుని విచారించి, చివరకు వైఎస్ అంతటి వాడే ఏమీ నిరూపించలేక తోక ముడిచాడు.వైఎస్ ఎంత దుష్ప్రచారం చేసినా చివరకు చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యి ప్రజాసేవ చేశారు. హైదరాబాద్‌ను బ్రహ్మాండంగా అభివృద్ధి చేశారు. ఇప్పుడు కూడా అదేపునరావృతం కాబోతోంది. తెలుగుదేశం ఎప్పుడూ రాజకీయ ప్రయోజనాల కోసం పని చేయదు.



బడుగు బలహీనవర్గాలు,దళిత, మైనారిటీల సంక్షేమం, సంతోషం కోసమే పనిచేస్తుంది. జగన్‌రెడ్డి దుర్మార్గపు పాలనతో విసిగిపోయిన ప్రజలు టీడీపీకే 175 స్థానాలు కట్టబెట్టాలనే నిర్ణయానికి వచ్చేశారు. అమరావతిలో ఇన్ సైడర్ ట్రేడింగ్ జరగలేదని న్యాయస్థానాలు స్పష్టంగా చెప్పినా, వైసీపీ నేతలు ముగిసిపోయిన దాన్ని పట్టుకొని మాట్లాడుతున్నారు.అమరావతి భూములపై కూడా బహిరంగ చర్చకు సిద్ధమని చాలాసార్లు చెప్పాం.. కానీ ఒక్కరూ రాలేదు. సాక్షి మీడియాతో, టీవీ-9తో ఎక్కడో చెట్లు, పుట్ల పక్కన మాట్లాడి పారిపోతే ఎలా? దమ్ముంటే ప్రజల మధ్య చర్చకు రావాలని పంచుమర్తి సవాల్ విసిరారు.

## తనపై 38 కేసులుంటే, చంద్రబాబుపై ఒక్కటైనా పెట్టకపోతే ఎలా అనే జగన్‌రెడ్డి దుస్సాహసం

రాష్ట్రంలో ఇసుక, మద్యం మాఫియాలు, మెడికల్ కాలేజీ సీట్ల అమ్మకం, సెంటు పట్టా భూముల్లో చేసిన కుంభకోణాలను ప్రజల దృష్టి నుంచి మళ్లించేందుకే చంద్రబాబుని అన్యాయంగా, అక్రమంగా అరెస్ట్ చేసి, చేయని తప్పుకి జైలుకు పంపారు. రాజకీయ లబ్ధి పొందాలన్న దురుద్దేశం వైసీపీ ప్రభుత్వానికి ఉండబట్టే,స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఏ 37 ముద్దాయిగా కావాలనే చంద్రబాబు పేరు చేర్చారు. డిసెంబర్ 2021లో ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసినప్పుడు లేని చంద్రబాబు పేరు, నిన్నటికి నిన్ననే మెమో ద్వారా చేర్చడం ఎవరి కుట్రో, ఎలాంటి కుట్రో ప్రజలకు తెలియదనుకుంటున్నారా? 38 కేసులు తనపై ఉంటే, చంద్రబాబుపై ఒక్క కేసైనా పెట్టకపోతే ఎలాగన్న కుళ్లు బుద్ధి తోనే జగన్ ఇంతటి దుస్సాహసానికి ఒడిగట్టాడు. జగన్ ప్రభుత్వం డెకాయిట్ ప్రభుత్వ మని ప్రజలే అంటున్నారు. నిప్పులా బతికిన వ్యక్తి, మహానాయకుడు, తప్పుచేయని వ్యక్తి, ప్రజల కోసం పాటుపడే ప్రజానాయకుడు చంద్రబాబునాయుడని పంచుమర్తి స్పష్టం చేశారు.

## ఆగడాలు తోటి మంత్రులే తట్టుకోలేకపోతున్నారు

స్కిల్ అంటే ఏంటో తెలియని మంత్రి రోజా నోటికొచ్చినట్టు మాట్లాడటం సిగ్గుచేటు. రోజా ఆగడాలు తట్టుకోలేక తోటిమంత్రులే ఆమెను ఎలా అడ్డుకోవాలా అని ఆలోచిస్తున్నారు. ఈ విషయం ప్రజలకు కూడా తెలుసు.ఎస్సీ,ఎస్టీల భూముల్లో పరిహారంపేరుతో రోజా ఎంత మింగిందో, దేవుడి భూముల్ని కాజేయడానికి ఎలాప్రయత్నిస్తోందో, ఇసుక దోపిడీలో ఎంత మింగిందో, ఒకప్పుడు చెక్ బౌన్స్ కేసులు ఎదుర్కొని నేడు 20 వరకు విలాసవంతమైన కార్లు ఎలా సంపాదించిందో, ప్రజల సొమ్ముతో ఎలా కులుకుతుందో అందరికీ తెలుసు. ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరుతీసేసినప్పుడు రోజా గొంతు పూడుకు పోయిందా? ఏం స్థాయి ఉందని ఎన్టీఆర్ పేరు రోజా ఉచ్చరిస్తోంది? స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌పై బహిరంగ చర్చకు రావాలని రోజాకు సవాల్ విసుతున్నా. కనీస పరిజ్ఞానం లేని రోజా, మేకప్ వేసుకొని అనుకూల మీడియాలో ఇష్టానుసారం మాట్లాడితే సరిపోయిందా? చంద్రబాబు అరెస్ట్‌పై ఆగ్రహంతో బయటకు వచ్చేవారిని నియంత్రించడానికి 144సెక్షన్ పెట్టిన పోలీసులకు, వైసీపీ నేతలు, కార్యకర్తలు చేస్తున్న వివ్యాసాలు కనిపించలేదా? వారికి 144సెక్షన్ వర్తించదా?వైసీపీనేతల ఆగడాలను కాలం, ప్రకృతి గమనిస్తున్నాయి..అవే సరైనసమయంలో సమాధానం చెబుతాయి.మా నాయకుడు చంద్రన్న కడిగిన ముత్యంలా బయటకు రావడం, మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని అనురాధ స్పష్టం చేశారు.

# అవినీతి మా రక్తంలోనే లేదు: లోకేష్

(4వ పేజీ తరువాయి)

## చంద్రబాబు అరెస్టుతో షాక్ అయ్యాం

ములాఖత్ కు ఎంత మందికి అనుమతిస్తారో చూసి అమ్మ, బ్రాహ్మణితో కలసి చంద్రబాబును కలుస్తాం. చంద్రబాబు అరెస్టుతో షాక్ అయ్యాం..నిజాయితీకి ఆయన మారుపేరు. ఆయన తప్పులు చేసి కోర్టుకు వెళ్లాలనుకునే వ్యక్తి కాదు.

ఏ తప్పూ చేయలేదు..అహర్నిశలు శ్రమిస్తూ ప్రజల కోసం 20 గంటలు పని చేశారు. 8వ తరగతి తర్వాతే నేను మా నాన్నను నేరుగా చూశా..అంతక ముందు పేపర్లు, టీవీలోనే చూసేవాడిని. అలాంటి వ్యక్తిపై దొంగ కేసులు పెట్టి జైలుకు పంపితే బాధ, ఆవేదన ఉండదా...? మా వాదనలు స్పష్టంగా జడ్జి ముందు పెట్టాం..అయినా ఏ కారణాల వల్లో తెలియదు మా నాయకుడికి రిమాండ్ విధించారు. రిమాండ్ రిపోర్ట్ అందరూ దయచేసి చదవండి..డబ్బులు ఎలా వచ్చాయో ఆధారాలు చూపించలేకపోయారు. మేము పోరాడతాం.. మా న్యాయ పోరాటం కొన సాగుతుంది. 3రోజులుగా నేతలు, కార్యకర్తలను పోలీసులు ఇబ్బంది పెడుతున్నారు. కార్యకర్తలు, నేతలపై ఈ ప్రభుత్వం పోలీసులును వినియోగిస్తోంది. పోలీసులను పక్కనబెట్టి వైసీపీ నేరుగా రావాలి. కొంత మంది ఉన్నతాధికారుల తప్పుడునిర్ణయిలతో పోలీస్ వ్యవస్థకే చెడ్డపేరు వస్తోంది. పోలీసులు కూడా ఆలోచించాలి.. ఒక్క ఆధారం కూడాలేని వ్యక్తిపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పం పారు. దీనిపై శాంతియుతంగా టీడీపీ నిరసన తెలిపింది. రాష్ట్రంలో ఎక్కడా టీడీపీ ఒక్క గొడవ చేయలేదు. శాంతి యుతంగా నిరసన తెలుపుతుంటే దాడులు చేస్తు న్నారు. దీక్షలు చేస్తుంటే పోలీసులను పెట్టుకుని శిభిరాలపై వైసీపీ నేతలుదాడులు



చేస్తున్నారు. పరి శ్రమలు తెచ్చి ఉద్యోగాలిస్తే డ్యాన్సులు వేసి, టపాసులు కాల్చాలి. కానీ ప్రతిపక్ష నేతపై కక్షతో కేసులు పెట్టి అరెస్టుచేస్తే ఎందుకు టపాసులు కాల్చుతున్నారో ప్రజ లకు వైసీపీ సమాధానం చెప్పాలి. 14ఏళ్లు సీఎంగా చేసిన చంద్రబాబుపైనే దొంగ కేసులు పెట్టి జైలుకు పంపా రంటే ఎలాంటి పరిస్థితి ఉందో ఆలోచించండి. స్కిల్ డెవలెప్మెంట్, అమరావతి, ఫైబర్ గ్రిడ్ ఫైళ్లు నా వద్దకు రాలేదు. నేను మంత్రిగా ఉన్నప్పుడు 1500 ఫైళ్లు క్లియర్ చేశా.. తప్పున్నట్లు ఒక్కటి కూడా నిరూపించలేదు.

నేను 2,900 కి.మీ పాదయాత్ర చేశా.. అందుకే ప్రభుత్వం భయపడి కేసులు పెట్టింది. ప్రజల కోసం పోరాడుతున్నాం.. ఎన్ని కేసులు పెడతారో పెట్టుకోండి.. బయటకు వస్తే మమ్మల్ని ప్రజలే భుజస్కాందాలపై పెట్టుకుని నడిపిస్తారు. చంద్రబాబు నాతో చివరి మాటగా ప్రజల సమస్యలపై నీ పోరాటం ఆపొద్దని అన్నారు. ఆదివారం చంద్రబాబు పెళ్లిరోజు..అ రోజే కోర్టుకు తీసుకెళ్లారు.. అదే రోజు రిమాండ్‌కు పంపారు.. కుటుంబ సభ్యులతో 5 నిమిషాలు కూడా మాట్లాడనివ్వ లేదు. ఎన్ఎస్జీ కమాండర్ల రక్షణలో ఉన్న వ్యక్తి చంద్ర బాబు.. హెలికాప్టర్‌లో అయితే టీం మొత్తం ఆయనతో వెళ్లలేదని ఎన్ఎస్జీ కమాండర్ అన్నారు..అందుకే రోడ్డు మార్గం గుండా చంద్రబాబు విజయవాడ వచ్చారని లోకేష్ స్పష్టం చేశారు.

## లోకేష్‌కు సీపీఐ నారాయణ ఫోన్

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కి సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఫోన్‌చేసి పరామర్శించారు.ఈసందర్భంగా చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ని నారాయణ తీవ్రంగా ఖండించారు.బంద్‌కి సంపూర్ణ మద్దతు తెలిపామన్నారు. నియంత పాలనపై అందరూ కలిసి పోరాడదాం అన్నారు.కాగా బంద్‌కి మద్దతు ఇచ్చినందుకు నారాయణకు లోకేష్ ధన్యవాదాలు తెలిపారు.

## ముఖ్యనేతలతో లోకేష్ సమావేశం

తదుపరి కార్యక్రమాలపై చర్చ

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సోమవారం రాజమండ్రిలో పార్టీ ముఖ్యనేతలతో సమావేశమయ్యారు. చంద్రబాబు అరెస్టు తరువాత పరిణామాలు, నిరసనలపై పార్టీ ముఖ్యనేతలతో సమీక్షించారు. ముఖ్యనేతలు, పొలిట్ బ్యూరో సభ్యులతో ఇకపై చేపట్టబోయే కార్యక్రమాలపై చర్చించారు. పార్టీ నేతల సూచనలు, ఫీడ్ బ్యాక్ మేరకు తదుపరి ప్రణాళికకు రూపకల్పన చేయనున్నారు. బంద్‌కు మద్దతు ఇచ్చి నిరసనల్లో పాల్గొన్న జనసేన, సీపీఐ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. పోలీసులు దౌర్జన్యాన్ని ఎదుర్కొని మరీ బంద్, నిరసనల్లో పాల్గొన్న నేతలు, కార్యకర్తలను అభినందించారు. టీడీపీ నేతలను ఎక్కడికక్కడ హౌస్ అరెస్టులు చేసినా.... నిరసనల్లో పాల్గొన్న క్యాడర్‌నే అభినందించారు. టీడీపీ నిరసనలను అణిచివేసేందుకు, బంద్‌ను అడ్డుకునేందుకు మొత్తం యంత్రాంగాన్ని ప్రభుత్వం వాడుకుందన్నారు. అయినా రాష్ట్రం మొత్తం ఒకటై బంద్‌ను విజయవంతం చేసిందన్నారు.చంద్రబాబు అరెస్టును యావత్తు రాష్ట్రం ఖండించిందన్నారు. ప్రభుత్వ కుట్రపూరిత చర్యలపై అన్ని వర్గాలనుంచి వ్యతిరేకత వస్తోందన్నారు.

## సైకో జగన్ నియంత పాలనపై కలిసి పోరాడుదాం

**- ధైర్యంగా ఉండాలంటూ లోకేష్‌కు ఫోన్ చేసి సంఘీభావం తెలిపిన పవన్ కళ్యాణ్**

సైకో జగన్ నియంత పాలనపై కలిసి పోరాడుదామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబుని అక్రమ కేసులో జగన్ సర్కారు అరెస్టు చేసిన నేపథ్యంలో పవన్ కళ్యాణ్ ఫోన్లో లోకేష్ ని పరామర్శించారు. ప్రజల కోసం పోరాడుతున్న ప్రతిపక్ష నేతని అక్రమ కేసుల్లో అరెస్ట్ చేయించి వేధించడం సైకో జగన్ కి అలవాటుగా మారిందన్నారు. నియంతలా జగన్ సాగిస్తున్న అరాచకాలపై అంతా కలిసి పోరాడుదామని పవన్ పేర్కొన్నారు.

### తాను జైలుకు వెళ్లాడు కాబట్టి

# అందరినీ జైలుకు పంపాలనేది జగన్ నీచ మనస్తత్వం: కన్నా

## - జగన్ జేబు సంస్థలా సీఐడీ మారిపోయిందని మండిపాటు

అమరావతి (చైతన్యరథం): చంద్రబాబు నాయుడిని జైలుకి పంపాలన్నది జగన్ రెడ్డి నాలుగున్నరేళ్ల కల అని టీడీపీ సీనియర్ నాయకుడు కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్కిల్ డెవలప్ మెంట్ అనేది ప్రధాని మోదీకి ఎంతో ఇష్టమైందన్నారు. అందుకే గుజరాత్ సహా అనేక రాష్ట్రాల్లో ప్రవేశపెట్టారు. యువతకు ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. రాష్ట్రాభివృద్ధిని కాంక్షించే వారు, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశం ఉన్నవారంతా స్కిల్ డెవలప్‌మెంట్‌ను పలు రాష్ట్రాల్లో ప్రవేశపెట్టారు. స్కిల్ డెవలప్‌మెంట్ కింద 2 లక్షలమందికి పైగా శిక్షణ ఇచ్చి లక్షమందికి పైగా ఉద్యోగాలు కల్పించిన ఘనత చంద్రబాబుదే. ఈ స్కీమ్ ద్వారా ఎంతోమంది లబ్ధి పొందారని జగన్ ప్రభుత్వం ప్రశంసించింది కూడా. సీమెన్స్ కేసులో పలువురికి హైకోర్టు బెయిల్ కూడా ఇచ్చింది. తాను జైలుకు వెళ్లాడు కాబట్టి చంద్రబాబు సహా అనేకమంది నేతలను బెయిల్ మీద ఉన్న వారిగా చేయాలని జగన్ రెడ్డి నిర్ణయించుకున్నాడు. ఆ పనిని సీఐడీకి అప్పగించాడు. వైసీపీ జేబు సంస్థగా సీఐడీ పనిచేస్తోందని కన్నా ఆరోపించారు. రఘురామ కృష్ణరాజును అరెస్ట్ చేయించి, హింసించి వీడియో కాల్ లో అది చూసి పైశాచిక ఆనందం పొందిన వ్యక్తి జగన్ రెడ్డి. రాష్ట్ర సంపదను ఏకీకృతం చేసుకుని తానొక్కడే సంపాదించుకుంటూ పోలీసులను పహారా పెట్టుకున్నాడు. రిమాండ్ రిపోర్టులో కట్టు కథలు అల్లారు. లండన్ నుంచి వచ్చేసరికి సీఎం కళ్లలో ఆనందం చూడాలని అత్రుత తప్పా ఆ రిమాండ్ రిపోర్టులో ఏం లేదని కన్నా తెలిపారు.



రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పీవీ రమేష్ వ్యాఖ్యలను కూడా వక్రీకరించారు. రోజువారీ కార్యక్రమాల్లో ఆయా సంస్థల ఎండీలదే ప్రధాన పాత్ర అన్నారు. న్యాయవ్యవస్థ కూడా ఈ విషయాన్ని ఆలోచించాలి. గురివింద తీరుగా జగన్ రెడ్డి వ్యవహరిస్తున్నాడు. కొండంత అవినీతిని చేసి తాను అవినీతికి తావు ఇవ్వనని జగన్ రెడ్డి చెప్పడం సిగ్గుచేటు. యువత భవిష్యత్ కు బాట వేసిన వ్యక్తి చంద్రబాబు. ఆయన చేసి ఐటీ అభివృద్ధి వల్లే దేశ, విదేశాల్లో యువత పనిచేసుకుంటున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా ఈ నాలుగేళ్లలో జగన్ రెడ్డి ఏం చేశాడు? ఇంతటి విధ్వంసపాలన, రాక్షస క్రీడ ఎక్కడా లేదు. ఇంతటి పోలీసుల దమనకాండ బ్రిటీష్ వారి కాలంలోనూ లేదు. సత్తెనపల్లిలో శాంతియుతంగా బంద్ చేస్తున్న టీడీపీ నేతలు, కార్యకర్తలను పోలీసులు ఈడ్చుకెళ్లిన తీరు దుర్మార్గం. వచ్చే ఎన్నికల తరువాత జగన్ రెడ్డి జైలుకెళ్లడం ఖాయం. సీఐడీని ఉపయోగించకుని చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి సైకో ఆనందం పొందుతున్నారు. జగన్ లండన్ వెళ్లడం, ఆయన వచ్చేసరికి చంద్రబాబు జైల్లో ఉండాలని ఆదేశాలివ్వడం, సీఐడీ అందుకు తగ్గట్టు పనిచేయడం చూశాం. జగన్ రెడ్డిలాంటి రాక్షసులను తరిమికొడదాం. పవన్ కల్యాణ్ ను అన్యాయంగా దూషిస్తున్నారు. ఈ పీడిత పాలనకు ప్రజలు చరమగీతం పలకాలని కన్నా పిలుపు ఇచ్చారు.

# జగన్ రెడ్డికి కౌంట్‌డౌన్ మొదలైంది

### : బండారు అప్పలనాయుడు

### తప్పుడు కేసులు పెట్టి మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని విమర్శ



అమరావతి (చైతన్యరథం): వైసీపీ పాలనలో రాష్ట్రం రావణ కాష్టలాగా తయారయిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఆనందం కోసమే మచ్చలేని చంద్రబాబుకి మసిపూసి అవినీతి మరకలు అంటిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డికి కౌంట్‌డౌన్ మొదలైంది. కేసులో పేరు లేకపోయినా దొంగ సర్టిఫికెట్లు, దొంగ పత్రాలు చూపించి కోర్టులను మభ్యపెట్టి చంద్రబాబుని అరెస్టు చేయించి పైశాచికానందం పొందుతున్నారు. కోర్టులు వైసీపీకి అనుకూలంగా ఉంటే ఒకలాగా.. లేకపోతే ఒకలాగా మాట్లాడుతారు. నాలుకకు నరం లేదు కాబట్టే నోటికి ఇష్టం వచ్చినట్లు దుర్భాషలాడుతున్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజల కోసం కనీసం ఒక్క కంపెనీ, అయినా తీసుకొచ్చారా.. జగన్ మోహన్ రెడ్డికి ఖైదీ నెంబర్ 6090 అనే ముద్ర ఉంది. కాబట్టి, చంద్రబాబుకి కూడా ఖైదీ అనే ఒక నెంబర్ వేయించి నేరస్తుణ్ని చెయ్యాలని చూస్తున్నారు. రూ. 290 కోట్ల కుంభకోణం ఏ విధంగా జరిగిందో చెప్పగల సత్తా జగన్ మోహన్ రెడ్డికి గానీ, వైసీపీ నాయకులకు గానీ ఉందా? చంద్రబాబు జెడ్ ప్లస్ కేటగిరి భద్రత ఉన్న వ్యక్తి, ఉమ్మడి రాష్ట్రాన్ని అత్యధిక కాలంపాటు ముఖ్యమంత్రిగా పాలించారు కాబట్టే జైల్లో ప్రత్యేక సదుపాయాలు పొందటం ఆయన హక్కు. ఈ సదుపాయాలు కూడా మేమే కల్పించాము అని చెప్పడం హేయంగా ఉంది. యువగళం పాదయాత్రలో లోకేష్‌కి వస్తున్న ప్రజాదరణ చూసి తట్టుకోలేక కుట్రలు పన్ని పాదయాత్రను ఆపాలని చూస్తున్నారు. మా నాయకుడి అరెస్టు రెండు రోజులు మాత్రమే. ఇంకో రెండు, మూడు రోజుల్లో చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు రావడం ఖాయం... అవినీతిని ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికీ బుద్ధి చెప్పడం కూడా ఖాయమని అప్పలనాయుడు స్పష్టం చేశారు.

# దేశంలోనే మచ్చలేని గొప్పనాయకుడు చంద్రబాబు

### - రాష్ట్రంలో రాక్షస పాలనకు సీఎం జగన్ తెరలేపారు

### - మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్

రాజాం (చైతన్యరథం): దేశంలోనే మచ్చలేని నీతి వంతమయిన నిజాయతీ కలిగిన గొప్పనాయకుడు పరిపాలన దక్షుడు అయిన నారా చంద్రబాబు నాయుడు అని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కోండ్రు మురళీ మోహన్ ఒక ప్రకటన తెలిపారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు. పార్టీ శ్రేణుల మీద జరిగిన దమనకాండ జగన్ రెడ్డి కక్షపూరిత రాజకీయాలకు నిదర్శనం అని సీఎం జగన్ మోహన్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ కేసులో విరోచితంగా పోరాటంతో నిప్పులాగా నిజాయితీగా బయటికి రావటం జరుగుతుంది. అదే భవిష్యతు తరాలకి పాఠంశ్యం కాబోతుందన్నారు. చంద్రబాబును 45 ఏళ్ళ రాజకీయ జీవితంలో ఎన్నో సంస్కరణలు చారిత్రాత్మక విజయాలు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఏ నాడు వాటిని ఉల్లంఘన చేయకుండా పరిపాలన చేసిన దేశంలోనే గొప్ప పరిపాలన దార్శనికుడని, తన పాలనలో ఎన్నో సంస్కరణలు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు పేద బడుగు బలహీన వర్గాల బాల బాలికల భవిష్యత్తు కోసం శ్రమించిన వ్యక్తి చంద్రబాబు అని కోండ్రు అన్నారు. తన రాజకీయ జీవితంలో ఫ్యాక్షన్ రాజకీయాలకు పగ, ప్రతికారాలకు తావు ఇవ్వలేదన్నారు. తన అధికారాన్ని అడ్డు పెట్టుకొని ఏ తప్పు చేయని నాయకుడు దేశంలో ఎవరైనా ఉన్నారు అంటే దేశంలో మొట్ట మొదటి వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు మాత్రమేనని కోండ్రు అన్నారు. నేడు జరిగిన చారిత్మక ఘట్టం అయినంటువంటి అక్రమ కేసు. అరెస్ట్, రిమాండ్ కూడా చంద్రబాబు నిజాయితీని ఏమి చేయలేవు అన్నారు. అతను ఏ తప్పు చేయని నిర్దోషిలాగా బయటకు రావటం తథ్యం అని కోండ్రు మురళీ మోహన్ అన్నారు.



# మంత్రి రోజా తీరు అసహ్యకరం: సుధీర్‌రెడ్డి

### నోటికొచ్చినట్లు మాట్లాడుతోందని ఆగ్రహం

అమరావతి (చైతన్యరథం): నిజాయితీకి నిలువెత్తు రూపం, అభివృద్ధి స్ఫూర్తిప్రదాత చంద్రబాబు నాయుడిని జైలుకి పంపించిన ఘనత దొంగ జగన్ రెడ్డికే దక్కిందని టీడీపీ నాయకుడు బొజ్జల సుధీర్ రెడ్డి విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో సోమవారం విలేకరులతో సుధీర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు జైలు కెళ్లారని మంత్రి రోజా సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. రోజా వ్యవహిస్తున్న తీరు అసహ్యకరంగా ఉంది. స్కిల్ అంటే ఏంటో తెలియని మంత్రి రోజా నోటికొచ్చినట్టు మాట్లాడు తోంది. లక్ష కోట్ల అవినీతి చేసి 16 నెలలు జైల్లో ఉన్న జగన్ రెడ్డి రోజాకు నీతిమంతుడిలా కనిపిస్తున్నాడా? రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా చంద్రబాబు 72 వేల ఉద్యోగాలు ఇస్తే జగన్ రెడ్డి రాజకీయ కక్షతో ఆయన్ను ఇరికించారు. రాజారెడ్డి, వైఎస్, జగన్ రెడ్డి అందరిదీ ఫ్యాక్షన్



చరిత్రే. సీమెన్స్ కంపెనీ పనిచేసిన 8 రాష్ట్రాల్లోనూ ఇలాగే అరెస్ట్ చేశారా? ప్రపంచంలో పేరొందిన కంపెనీలు తెచ్చి యువతకు ఉద్యోగాలు ఇవ్వడమేనా చంద్రబాబు చేసిన తప్పు? రోజాది నోరా మోరీనా? స్వీట్లు పంచుతావా? శాంతియుతంగా 13 జిల్లాల్లో బంద్ చేస్తున్న టీడీపీ క్యాడర్‌పై హత్యాయత్నం కేసులు పెట్టి జైలుకు తోస్తారా? కొందరు పోలీసులు వైసీపీ తొత్తులుగా పనిచేస్తున్నారు. ఈడీ, సీబీఐ కేరాఫ్ అడ్రస్ జగన్ రెడ్డి. 16 నెలలు జైలు శిక్ష అనుభవించిన జగన్ రెడ్డి గురించి రోజా మాట్లాడుతోంది. రోజా మంత్రి అయ్యాక ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చింది? ఎంతమంది ప్రజలకు మేలు చేసింది? సమాధానం చెప్పాలి. చిత్తూరు జిల్లాలో మంత్రులు పెద్దిరెడ్డి, రోజా దందాలు అన్నీ ఇన్నీ కావు. క్వారీలు, ల్యాండ్, శాండ్, నిర్మాణ రంగాల్లో వీరిద్దరూ భారీ అవినీతికి పాల్పడుతున్నారు. ఇంకో ఏడునెలలే రోజాకి సమయం. నీ జబర్దస్త్ డ్రామాలకు చెక్ పడబోతోంది. మా సహనాన్ని చేతకానితనంగా తీసుకోవద్దు. చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు మాదే. మేము అధికారంలోకి రాగానే ఇంతకు పదింతలు మీ సంగతి చూస్తామని సుధీర్‌రెడ్డి హెచ్చరించారు.

## చంద్రబాబు నిర్దోషి..అరెస్ట్ అక్రమమని

# సీఐడీ రిమాండ్ రిపోర్టే చెబుతోంది: పట్టాభి

### మంత్రులు, సజ్జల దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్

- సీఐడీ రిమాండ్ రిపోర్ట్‌లో ఎక్కడా చంద్రబాబు తప్పుచేశారని చెప్పే ఆధారాలు, సాక్ష్యాలు లేవు
- చంద్రబాబును జైలుకు పంపడం జగన్ రెడ్డి రాజకీయ కుట్రలో భాగమేనని ఆ రిపోర్టే చెబుతోంది
- చంద్రబాబుకి డబ్బు అందినట్టు ఇంకా నిర్ధారణకు రాలేదని, ఆ డబ్బు ఎవరికి చేరిందో కూడా తెలియదని సీఐడీ స్పష్టంగా పేర్కొంది
- డబ్బు ఎంతో తెలియకుండా, ఎవరి ఖాతాల్లోకి వెళ్లిందో తేలకుండా, చంద్రబాబు తప్పు చేశారని ఎలా అంటారు?
- ఇన్ కంటాక్స్ విభాగం చంద్రబాబుకి ఇచ్చింది అంటున్న నోటీసు కాపీ తమవద్ద లేదని సీఐడీ పేర్కొంది.
- ఐటీ నోటీసు కాపీ లేనప్పుడు, దాని ఆధారంగా కేసు ఎలా పెడతారో, రిమాండ్ రిపోర్ట్‌లో ఎలా అసత్యాలు రాశారో సీఐడీ అధికారులు సమాధానం చెప్పాలి



అమరావతి (చైతన్యరథం): ఎటువంటి ఆధారాలు బయటపెట్టకుండా, ఎలాంటి సాక్ష్యాలు న్యాయస్థానంలో ప్రవేశ పెట్టకుండా కేవలం ప్రజల పక్షాన నిలిచి జగన్ రెడ్డి దుర్మార్గపు, అవినీతి ప్రభుత్వంపై పోరాడుతున్నారన్న అక్కసుతోనే స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ లో అవినీతి అంటూ తప్పుడు కేసుపెట్టి చంద్రబాబుని జైలుకు పంపారని టీడీపీ జాతీయ అధికారప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ విమర్శించారు. 11 సీబీఐ ఛార్జ్ షీట్లు, 6 ఈడీ ఛార్జ్ షీట్లలో ముద్దాయిగా ఉన్న ఆర్థిక ఉగ్రవాది, లక్షలకోట్లు దిగమింగిన అత్యంత అవినీతిపరుడైన జగన్ రెడ్డి, ఏ తప్పూ చేయని చంద్రబాబుని అరెస్ట్ చేయించడం కేవలం తన రాజకీయ వికృత క్రీడలో భాగమేనని ఆయన స్పష్టం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ రెడ్డి దుర్మార్గాలు, అవినీతి, దోపిడీని ప్రజలు అర్థం చేసుకున్నారన్నారు. నాలుగేళ్లలో జగన్ రెడ్డి సాగించిన దోపిడీని, చేసిన విధ్వంసాన్ని చంద్రబాబు ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తున్నారు. ప్రజల్లో నానాటికీ క్షీణిస్తున్న తన పరపతిని ఎలాగైనా కాపాడుకోవాలన్న దుగ్ధతోనే జగన్ ఈ దుస్సాహసానికి ఒడిగట్టాడు. సీఐడీ విభాగం కోర్టులో వేసిన 30 పేజీల రిమాండ్ రిపోర్ట్ లో ఇదిగో ఈ రకంగా అవినీతి జరిగిందని..ఈ మార్గంలో చంద్రబాబుకి డబ్బు చేరిందని ఎక్కడా లేదు. మా దగ్గర ఎలాంటి సాక్ష్యాలు లేవని, డబ్బు లావాదేవీలు ఎటునుంచి ఎటుపోయాయో తెలియదని సీఐడీనే రిపోర్ట్ లో పేర్కొంది. ఉదయం నుంచి పిచ్చిపట్టినట్టు ఏది పడితే అది మాట్లాడుతున్న సజ్జల రామకృష్ణారెడ్డి.. మంత్రులు... వైసీపీ నేతలు ముందు సీఐడీ రిమాండ్ రిపోర్ట్ లో ఏముందో తెలుసుకోవాలని పట్టాభి సూచించారు.

#### రిమాండ్ రిపోర్ట్ లో సీఐడీ పేర్కొన్న కీలక విషయాలు..

రిమాండ్ రిపోర్ట్ లోని పేజీ నెం-21, పేరాగ్రాఫ్ -10లో చాలా స్పష్టంగా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ లో జరిగిందంటున్న అవినీతి, వికాస్ కన్విల్కర్ తదితరులకు సంబంధించిన డబ్బు లావాదేవీలపై ఇంకా మేం నిర్ధారణకు రాలేదని, నిజానిజాలు నిగ్గు తేల్చాల్సి ఉందని సీఐడీ చెప్పింది. (the end use of the monies which were apparently being drawn out as cash and parked with vikas khanvilkar etc are required to be ascertained) సీఐడీ ఇంత నేరుగా డబ్బు లావాదేవీలపై తమకు స్పష్టత లేదని, ఆ వివరాలు ఇంకా కనుగొనాల్సి ఉందని చెబుతుంటే, చంద్రబాబు అవినీతి చేశాడని పిచ్చికుక్కలు ఎలా చెబుతాయి? సీఐడీ రిపోర్ట్ లో అవినీతి సొమ్ముపై ఒక్కోచోట ఒక్కో అంకె వేశారు. పేజీ నెం-16 లోని ఒక పేరాలో రూ.145.37కోట్ల అవినీతి అన్నారు.. కిందనే ఉన్న మరోపేరాలో రూ. 279 కోట్లు అన్నారు. పేజీ నెం-21లో అసలు ఆ సొమ్మంతా ఎటు పోయిందో, ఎవరి ఖాతాల్లోకి వెళ్లిందో తెలియదంటున్నారు. డబ్బు ఎంతో తెలియకుండా, ఎవరి ఖాతాల్లోకి వెళ్లిందో తేలనప్పుడు చంద్రబాబు తప్పు చేశారని ఎలా అంటారు.. ఇష్టమొచ్చినట్లు ఎలా మొరుగుతారు? దీనిద్వారా లక్షల మంది నిరుద్యోగ యువతకు మేలు చేస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ లో జరగనటువంటి అవినీతి, జరిగిందని సృష్టించే ప్రయత్నం చేశారే తప్ప, ఎక్కడా పైసా కూడా ఎవరి జేబుల్లోకి వెళ్లినట్టు సీఐడీ నేటికీ నిరూపించలేకపోయింది అన్న విషయం స్పష్టంగా అర్థమవుతోందని పట్టాభి వివరించారు.

మంత్రులు, మాజీ మంత్రులు పెద్దిరెడ్డి, బొత్స, సీదిరి అప్పలరాజు, రోజా, కన్నబాబు, పేర్ని నాని, అంబటి, కాకాణి గోవర్ధన్ రెడ్డిలు ఏం మాట్లాడారో వారికే తెలియదు. జగన్ రెడ్డి అవినీతి బురదలో పొర్లుతూ, ఆ బురదను చంద్రబాబుకి అంటించే ప్రయత్న చేస్తున్నాడు. ఎన్నికలకు ముందు ఇదే వైసీపీ నేతలు, జగన్ రెడ్డి, అవినీతి మీడియా చంద్రబాబు రూ.6 లక్షల కోట్లు తినేశాడని గగ్గోలు పెట్టారు. తప్పుడు సమాచారంతో పుస్తకాలు ముద్రించి, ప్రజల్లోకి వదిలారు. చివరకు ఆ కాగితాలు పొట్లాలు కట్టుకోవడానికి తప్ప దేనికి పనికిరాకుండా పోయాయి. నిజంగా చంద్రబాబు రూ.6 లక్షల కోట్ల అవినీతికి పాల్పడి ఉంటే, జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఎందుకు నిజానిజాలు నిగ్గుతేల్చలేదు? తను ఆడమన్నట్టు ఆడుతున్న దర్యాప్తు సంస్థలతో ఎందుకు విచారణ జరిపించలేదు? వచ్చే ఎన్నికల్లో దారుణంగా ఓడిపోతున్నామని తెలిసే జగన్ రెడ్డి అతని ప్రభుత్వం చంద్రబాబు లక్ష్యంగా కుట్ర రాజకీయాలకు తెరలేపింది. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకొంటూ, వారి భవిష్యత్ కు భరోసా ఇస్తున్న చంద్రబాబుపై ఏదో రకంగా అవినీతి బురద వేసి, ఎన్నికల్లో గెలవాలన్న కుట్రలు తప్ప స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్టులో ఎలాంటి అవినీతిలేదు. టీడీపీ ప్రభుత్వం ప్రాజెక్ట్ అమలు కోసం చెల్లించిన రూ.371కోట్లలో రూపాయి కూడా దుర్వినియోగం కాలేదు. ఇదే వాస్తవం. ప్రతిరూపాయిని టీడీపీ ప్రభుత్వం సక్రమంగా యువత భవితకోసం సద్వినియోగం చేసింది. దానికి నిదర్శనం ఇప్పటికీ రాష్ట్రంలో పనిచేస్తున్న 42 స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కేంద్రాలు..వాటిలో శిక్షణ పొందిన లక్షలమంది యువతే. అవినీతి జరిగితే స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల్లోకి అధునాతన పరికరాలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎలా వచ్చాయో జగన్ రెడ్డి, అతనికి ఊడిగం చేసే తాబేదార్లు సమాధానం చెప్పాలి. జగన్ రెడ్డి సహా, పిచ్చిపట్టిన వాళ్లలా మొరుగుతున్న వైసీపీ నేతలు ఎవరైనా సరే తమతో ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ కేంద్రానికి వస్తే స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కేంద్రంలోని పరికరాలు ఏ విధంగా ఉంటాయో, యువతకు ఏరకంగా మేలు జరుగుతోందో కళ్లకు కట్టినట్టు చూపిస్తామని పట్టాభి స్పష్టం చేశారు.

#### ఐటీ నోటీసుపైనా విషప్రచారం...

చంద్రబాబుకి ఐటీ నోటీసు అంటూ జగన్ రెడ్డి అవినీతి మీడియా, నీలి మీడియా పనిగట్టుకొని మరీ విషప్రచారం చేస్తోంది. అసలు ఆ నోటీసు ఏంటో, దానిలో ఏముందో ఎవరికి తెలుసు? వారి చేతిలో లేని నోటీసుని ఆధారం చేసుకొని చంద్రబాబుపై వేసిన రిమాండ్ రిపోర్ట్ లో సీఐడీ రాసిందంతా ఒక కట్టుకథే. రిమాండ్ రిపోర్ట్ లోని పేజీ నెం-20, పేరాగ్రాఫ్-8, పాయింట్ నెం-2 లో చంద్రబాబుకి వచ్చిందని భావిస్తున్న ఇన్‌కంటాక్స్ నోటీసు సర్టిఫైడ్ కాపీ కావాలని సెంట్రల్ బోర్డ్ అఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ ఛైర్మన్‌కు లేఖ రాశామని, కానీ మాకు నేటికీ వారివద్ద నుంచి ఎటువంటి సమాచారం రాలేదని, మా చేతికి ఇంకా సదరు నోటీస్ కాపీ అందలేదని రాశారు. (for getting the certified copies of the evidences from the incometax department, a letter was addressed to the chairman, central board of direct taxes, new delhi and the obtaining of the material is pending) వారి చేతికి అందని, సమాచారం లేని ఐటీ నోటీసు ఆధారంగా రిమాండ్ రిపోర్ట్ లో ఎలా పిచ్చిరాతలు రాశారో సీఐడీ అధికారులు సమాధానం చెప్పాలి. ఐటీ నోటీసు అని పదిరోజుల నుంచి తెగ హడావుడి చేస్తున్న నీలి మీడియా, వైసీపీ నాయకులు తమ ఇష్టానుసారం ఎలా దుష్ప్రచారం చేస్తారు? దీనిని బట్టి వైసీపీ నేతలు, నీలి మీడియా అనైతిక వ్యవహారాలు మరోసారి బయటపడ్డాయి. కోర్టులో సీఐడీ వేసిన రిమాండ్ రిపోర్ట్ లో తమ వద్ద లేని ఇన్‌కంటాక్స్ నోటీసుని ఉటంకిస్తూ చంద్రబాబు అవినీతి చేశారని ఎలా చెబుతున్నారో సీఐడీ అధికారులు చెప్పాలి. ఇన్‌కంటాక్స్ నోటీసు ఉండదు.. అవినీతి జరిగింది అంటున్న డబ్బు ఎటుపోయిందో తెలియదు...కానీ చంద్రబాబు తప్పుచేశారు... ప్రజలసొమ్ము కొట్టేశారని మాత్రం నోటికొచ్చినట్టు మాట్లాడతారు. వైసీపీ నేతల్లా నోటికొచ్చింది మేం మాట్లాడం. ఆధారాలు, రుజువులతోనే వారి దుష్ప్రచారాన్ని ఎండగడతాం. అసలు అవినీతి గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి ఉందా అని పట్టాభి ప్రశ్నించారు.

ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఒంగోలు వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి అప్రూవర్ గా మారాడా..లేదా? తాను అవినీతికి పాల్పడ్డానని, కోట్లు మింగానని ఒప్పుకున్న సొంత పార్టీ ఎంపీని వదిలేసి ఏ తప్పూ చేయని చంద్రబాబుపై నిందలేస్తారా? న్యాయస్థానంలో తాను తప్పుచేశానని ఒప్పుకున్న వైసీపీ ఎంపీపై జగన్ రెడ్డి ఏం చర్యలు తీసుకున్నాడు? ఏ 2 విజయసాయిరెడ్డి సమీప బంధువు, అరబిందో సంస్థ నిర్వాహకుడు శరత్ చంద్రారెడ్డి కూడా లిక్కర్ స్కామ్ లో తాను అప్రూవర్ గా మారానని, ఈ స్కామ్ లో కీలక పాత్ర తనదేనని కోర్టుబోనులో నిలబడి మరీ చెప్పిన మాట వాస్తవం కాదా? అంటే తాను ఆర్థిక నేరానికి పాల్పడ్డానని ఒప్పుకున్నట్టే కదా జగన్ రెడ్డి.. మరి అతనిపై ఏం చర్యలు తీసుకున్నారు? పైగా సిగ్గులేకుండా అలాంటి అవినీతిపరుడిని పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డులో సభ్యుడిగా నియమిస్తావా? కోర్టు బోనులో నిలబడి మేము తప్పు చేశాం..అవినీతికి పాల్పడ్డామని ఒప్పుకున్న సొంతపార్టీ ఎంపీలను వదిలేసి, బుద్ధి లేకుండా చంద్రబాబుపై విషప్రచారం చేస్తారా? శరత్ చంద్రారెడ్డి, మాగుంట శ్రీనివాస రెడ్డిల వ్యవహారంపై మతిలేని మంత్రులు నోరు విప్పరేమని పట్టాభి ప్రశ్నించారు.

#### జగన్ రెడ్డి నేడు దేశంలో అత్యంత ధనిక సీఎం ఎలా అయ్యాడు?

ప్రజలిచ్చిన అధికారంతో నాలుగేళ్లలో ప్రజల్ని రోడ్డునపడేసి, రాష్ట్రాన్ని లూఠీచేసి నాలుగేళ్లలో జగన్ రెడ్డి ఎంత దోచేశాడో, ఎన్నివేల కోట్లు దిగమింగాడో ప్రజలకు అంతా తెలుసు. ఏం వ్యాపారం చేసి సంపాదిస్తే జగన్ రెడ్డి దేశంలో అత్యంత ధనిక ముఖ్యమంత్రి అయ్యాడు? 2009 ఎన్నికల అఫిడవిట్లో రూ.77కోట్ల ఆదాయమున్నట్టు చెప్పాడు. 2011నాటికి అది రూ.345 కోట్లుగా చూపాడు. ఇప్పుడు అసలు ఎంత సొమ్ము ఉందో ఆయనకే లెక్క తెలియదు. ఈ విధంగా లక్షల కోట్లు కొట్టేసి, కేసుల విచారణకు హాజరు కాకుండా కుంటిసాకులు చెప్పి తప్పించుకుంటూ, ఆఖరికి దేశందాటి వెళ్లాలంటే కోర్టుల అనుమతి తీసుకునే దౌర్భాగ్యపు పరిస్థితిలో ఉన్న జగన్ రెడ్డి ఉంటే, సిగ్గు శరం లేకుండా వైసీపీ నేతలు, మంత్రులు చంద్రబాబుని అవినీతిపరుడు అంటారా? 2019లో ముఖ్యమంత్రి అవ్వగానే చంద్రబాబు అవినీతిని నిరూపిస్తే అధికారులకు సన్మానం చేస్తానన్న జగన్ రెడ్డి, ముందు నీ అవినీతి సంగతి చెప్పు. నాలుగేళ్లలో ఒక్కరికైనా సన్మానం చేశావా? జగన్ రెడ్డి తలకిందులుగా తపస్సు చేసినా చంద్రబాబు తప్పు చేశారని నిరూపించలేడు. చంద్రబాబు నిప్పు.. జగన్ రెడ్డిలా ప్రజలసొమ్ము కొట్టేసే దగుల్బాజీ కాదు. ఊరికే చేతిలో సొంత మీడియా ఉందని నోటికొచ్చినట్లు మాట్లాడటం కాదు... మంత్రులకు దమ్ము ధైర్యం ఉంటే సీఐడీ రిమాండ్ రిపోర్ట్ లోని అంశాలపై సమాధానం చెప్పాలి. ఐటీ నోటీసులపై.... చంద్రబాబు కాజేశాడంటున్న సొమ్ముపై మంత్రులు నోరు విప్పాలని పట్టాభి డిమాండ్ చేశారు.

#### జైల్లోపెడితే చంద్రబాబు వెనకడుగు వేస్తాడనుకోవడం వైసీపీ మూర్ఖత్వం..

కుట్రపన్ని, డబ్బు.. అధికారంతో వ్యవస్థల్ని గుప్పిటపట్టి చంద్రబాబుని జైలుకు పంపినంత మాత్రాన ఆయన తప్పుడు మనిషి అయిపోరు. ఆయన్ని కడిగిన ముత్యంలా బయటకు తీసుకొచ్చేవరకు పోరాడతాం. జగన్ రెడ్డి దుర్మార్గాలు తెలిసే నేడు ప్రజలు స్వచ్ఛందంగా టీడీపీ పిలుపునిచ్చిన బంద్‌లో పాల్గొన్నారు. ప్రజల్ని పోలీసుల సాయంతో ఎంతకాలం నిరోధిస్తారు? 5కోట్లమందిని కొట్టడానికి సరిపడినన్ని లాఠీలు పోలీసుల వద్ద ఉన్నాయా? జగన్ రెడ్డీ.. నిన్ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. నీతో సహా, నీ కేబినెట్ లోని మంత్రులందరి భరతాం పడతాం. ఇప్పుడు జగన్ రెడ్డిపై ఉన్న 11 సీబీఐ ఛార్జ్ షీట్లు రేపు 110 అవుతాయి. చంద్రబాబు అక్రమ అరెస్ట్ పై ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదు. కొద్దిరోజులు జైల్లో పెడితే చంద్రబాబు వెనకడుగు వేస్తారనుకోవడం మీ మూర్ఖత్వమే. సింహం ఒకడుగు వెనక్కు వేస్తే, భయపడినట్టు కాదని తెలుసుకోండి. లంఘించి దూకేముందే మృగరాజు ఒకడుగు వెనక్కువేస్తుంది. అది దూకాక చుట్టూ ఎవరూ కనిపించరు. రేపు చంద్రబాబు ప్రజాక్షేత్రంలోకి దూకితే మీరంతా తడుపుకోవాల్సిందేనని గుర్తుపెట్టుకోండి. చంద్రబాబుని విచారిస్తున్న సమయంలో సాక్షి కెమెరామెన్, సీఐడీ కార్యాలయంలోకి ఎలా వెళ్లాడు? మిగతా మీడియా సంస్థల్ని వదిలేసి సాక్షి సిబ్బందిని మాత్రమే ఎందుకు అనుమతించారు? ఎందుకంటే లండన్లో కూర్చొని జగన్ రెడ్డి లైవ్ చూస్తూ రాక్షసానందం పొందడానికి. మీడియా ముందుకొచ్చి మిడిమిడి జ్ఞానంతో చంద్రబాబుపై నిందలేయడం కాదు... దమ్ము, ధైర్యముంటే వైసీపీనేతలు, మంత్రులు తాము లేవనెత్తిన అంశాలపై సమాధానం చెప్పాలి. నిత్యం ప్రజల మధ్య ఉండి, జగన్ రెడ్డి అవినీతిని బయటపెడుతున్నాడన్న అక్కసు, భయంతోనే చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేయించారు. సీఐడీ రిమాండ్ రిపోర్ట్ పై తాను లేవనెత్తిన అంశాలపై తక్షణమే జవాబు చెప్పాలని పట్టాభి డిమాండ్ చేశారు.

సంపాదకీయం

చైతన్యరథం

# కేంద్రప్రభుత్వ అండతోనే చంద్రబాబు అరెస్టు?

ప్రధాని నరేంద్రమోదీ,హోం మంత్రి అమిత్ షా అండ లేకుండా జగన్ రెడ్డి ప్రతి పక్ష నాయకుడు చంద్రబాబును అరెస్టు చెయ్యడం సాధ్యమా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. 14 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా, అంతే కాలం ప్రతిపక్షనాయకుడుగా, జాతీయ రాజకీయాలలో క్రియా శీలంగా వ్యవహరించిన నాయకుడుగా, దేశ రాజకీయాల్లో సీనియర్ నాయకుడుగా, ప్రపంచదేశాల్లో పేరున్న చంద్రబాబును కేంద్రప్రభుత్వ అండ లేకుండా అరెస్టు చెయ్యడం సాధ్యమా? వారి సాయంతోనే జగన్ రెడ్డి చంద్రబాబును అరెస్టు చేశారు.రాత్రి ప్రశాంతంగా నిద్ర పోయిన వారు ఇద్దరే ఒకరు ప్రధాని నరేంద్ర మోడీ, రెండు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి. కేంద్ర ప్రభుత్వం చంద్రబాబుని దెబ్బ తీసి జగన్‌కి మేలు చేయాలని నిర్ణయించినట్లు కనిపిస్తుంది. చంద్రబాబును అత్యంత దారుణాతి, దారుణంగా వేధిస్తూ అరెస్టు చేస్తే ఖండించడానికి కేంద్ర ప్రభుత్వ పెద్దలకు నోరు రాలేదు. తెలంగాణా ప్రభుత్వం జగన్ చెల్లెలు షర్మిళను అరెస్టు చేస్తే ఫోన్ చేసి పరామర్శించిన ప్రధాని మోడీ,14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన, 73 ఏళ్ల చంద్రబాబును 48 గంటలు నిద్రలేకుండా జగన్ ప్రభుత్వం వేధిస్తే కనీసం ఫోన్ చేసి పరామర్శించలేదంటే చంద్రబాబు పట్ల ఎంత ద్వేషంతో వున్నారో అర్ధం అవుతుంది. కక్ష పూరితంగా అర్ధ రాత్రి వేలమంది పోలీసులతో వెళ్లి ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండా అరెస్టు చేసినా మోడీ కానీ, కేంద్ర ప్రభుత్వం కానీ స్పందించలేదు. వివేకా హత్య కేసులో పాపాలన్నిటికి ప్రత్యక్ష ముద్దాయి ఎంపీ అవినాశ్‌రెడ్డే అని తెలినా అతనిపై ఈగ వాలకుండా, అరెస్టు చెయ్యకుండా సీబీఐ ఆడిన నాటకం వెనుక కేంద్ర పెద్దలు వున్నారని జగమెరిగిన సత్యం. బిజెపి-వైసీపీ మధ్య భంధం లేకపోతే అవినాష్ రెడ్డిని ఎప్పుడు అరెస్టు చేశారు.రాష్ట్రాలలో తమ ప్రభుత్వాలు అయినా వుండాలి. లేకుంటే తమ కనుసన్నల్లో నడిచే, తమ అడుగులకు మడుగులొత్తే ప్రభుత్వాలు అయినా వుండాలి ఇది బిజెపి లక్ష్యం, పైకి విమర్శించుకొన్నా ఆ రెండు పార్టీల దోస్తీ ప్రత్యక్షంగా కనిపిస్తూనే వున్నది. నాలుగ్గున్నరేళ్లుగా బిజెపి-జగన్ రెడ్డి దుష్పరిపాలనకు దన్నుగా నిలుస్తుందన్నవిషయం విధితమే., మేము జగన్‌కి మద్దతుగా లేము అంటూ రాష్ట్ర బిజెపి నాయకులు ఎన్ని పత్తిత్తు పలుకులు పలికినా, కేంద్ర ప్రభుత్వం ఎవరి పక్షమో వారి చర్యలు ద్వారా అవగతం అవుతుంది. జగన్ ప్రభుత్వానికి కేంద్ర అండదండలు దండిగా ఉన్నాయని అనేక అంశాల్లో వెల్లడైంది.అధికారాన్ని అడ్డం పెట్టుకొని అంతులేని అక్రమ సంపాదన పోగేసుకొన్న జగన్ రెడ్డికి మోడీ అండగా నిలుస్తున్నారు. కేవలం బెయిల్‌పై వున్న వ్యక్తి రాష్ట్రాన్ని పాలిస్తుంటే ఏ తప్పు చెయ్యని చంద్రబాబుని అరెస్టు చేస్తే ప్రధాని మోడీ మాట్లాడరా? విద్వేషంతో వ్యవహరిస్తున్న మీకు స్వస్తి, ఆస్తి, విశ్వ ప్రార్ధనా శ్లోకం చెప్పే అర్హత ఉన్నదా?

రాష్ట్రంలో ప్రతిపక్షం మాట్లాడటమే మహా నేరంగా అక్రమ కేసులు బనాయించి వేధిస్తూ విమర్శకు కూడా స్థానం లేకుండా నియంతృత్వంతో ప్రభుత్వం వ్యవహరించడాన్ని కేంద్రప్రభుత్వం సమర్థిస్తుందా? ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాల్సి వచ్చి ఆత్మ రక్షణలో పడ్డప్పుడు ప్రతిపక్షం వారిపై సిఐడి, ఏసీబీ లను ప్రయోగిస్తున్నది.జగన్ ప్రభుత్వ తప్పుడు విధానాలు, అరాచకం, అవినీతి, నిరంకుశానికి కేంద్రం మద్దతు ఇస్తుందా? భారత రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు, పౌరహక్కులు, ప్రజాస్వా మ్య హక్కులు అంధ్రప్రదేశ్ ప్రజలు అనుభవిస్తున్నారో అణచి వెయ్యబడుతున్నారో కేంద్రమే సమాధానం చెప్పాలి. జగన్ తమ్ముడైన అవినాశ్ రెడ్డిని అరెస్టు చేసేందుకు వచ్చిన కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐకి రాష్ట్ర పోలీసు యంత్రాంగం సహకరించకుండా, శాంతి, భద్రతల సాకుతో డ్రామాలు ఆడిన తీరును ప్రజలు మర్చిపోలేదు. అదే కర్నూలు జిల్లాలో ఒక మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర సంస్థల భద్రత కలిగిన చంద్రబాబు నాయుడు పట్ల రాష్ట్ర పోలీసు విభాగాలు వ్యవహరించిన తీరు చూస్తే రాష్ట్రంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ఉందా? మోడీ సమాధానం చెప్పగలరా? దక్షిణాదిన అత్యంత ఆప్త మిత్రుడుగా జగన్ రెడ్డిని చూస్తున్నారు కమల నాధులు.. వారికి కావాల్సింది ఇటువంటి వంది మాగధులు, వారు ఆడమన్నట్లు ఆడే జగన్ రెడ్డి వంటి ముఖ్యమంత్రి కావాలి..అందుకే రాష్ట్రంలో అరాచక పాలన చేస్తూ, అక్రమ కేసులు పెడుతూ,ప్రతిపక్షాలను అణచి వేస్తూ, నిర్బంధించడం వంటి చర్యలతో రాక్షస పాలన సాగించినా,ఆర్థిక అరాచకానికి పాల్పడి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినా ఒక్క మాట అనడం లేదు. కేంద్ర ప్రభుత్వం. కేంద్రం అండ దండలు లేకుండా ఇంత నిరంకుసంగా, ఫాసిస్టు పాలన సాగిస్తారా? కేంద్రం. పార్లమెంటులో ఏ బిల్లు పెట్టినా, అదెంత వివాదస్పద అంశమైనా వైసీపీ ఎంపీలు జై కొట్టారు . కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని జగన్ ప్రభుత్వం తు.చ తప్పక అమలు చేస్తోంది. పైగా రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించినా, కేంద్రాన్ని ఏమాత్రం ఇబ్బంది పెట్టకుండా జగన్ సహకరిస్తున్నారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించాలని కేంద్రం ఆదేశిస్తే బీజేపీ రాష్ట్రాల కంటే ముందుగానే ఏపీలో అమలు చేశారు. రాష్ట్రాన్ని బాగుచేయ్యడానికి సహకరించక పోయినా పర్వాలేదు. కానీ రాష్ట్రాన్నిసర్వ నాశనం చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి అండగా నిలిచింది .రాష్ట్రానికి ద్రోహం చేస్తు, ప్రజా ప్రయోజనాలకు హాని చేస్తూ,రాష్ట్ర హక్కులు హరించింది బిజెపి.కేంద్ర ప్రభుత్వ అండ లేకుండా జగన్ ప్రభుత్వం నిబంధనలు ఉల్లంఘించి అప్పులు మీద అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని దివాళా అంచుకు చేర్చినా . దొంగ దాటుగా కేంద్రం కళ్ళు కప్పి,రిజర్వు బ్యాంక్ కళ్ళు కప్పి,ఇష్టానుసారం అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినా కేంద్రం కన్నెర్ర చేయకుండా అదనపు అప్పులు తెచ్చుకోవడానికి అనుమతులు ఇస్తున్నది.

ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు అరెస్టు కేవలం పక్కారాజకీయ కక్ష సాధింపే అని ప్రతి ఒక్కరు అంటున్నారు. రెండేళ్ల క్రితం నమోదు అయిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల జాబితాలో చంద్రబాబు పేరేలేదు. రెండేళ్ల తర్వాత ఉన్నట్లుండి చంద్రబాబును కావాలనే అరెస్టు చేశారు. జగన్ రెడ్డి కళ్ళలో వికృత ఆనందం చూడటం కోసమే సిఐడి పాలేళ్ళు ఇంతటి పాపకార్యానికి ఒడిగట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు ప్రజాస్వామ్యంలో కాకుండా ఖాకీల స్వామ్యంలో జీవిస్తున్నారు. చట్టానికి విధేయులుగా ఉండాల్సిన సిఐడి పోలీసులు జగన్ పాదపూజకు పోటీపడుతున్నారు. రూ.271 కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని చంద్రబాబు సీఎంగా ఉండగా ఏపీ మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయం అది. తదనుగుణంగా జీవోలు విడుదల చేశారు,నిధుల వ్యయం అధికారులది బాధ్యత. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ పైల్స్ చూస్తే స్పష్టంగా తెలుస్తుంది. చంద్రబాబు అధికారుల మీద ఒత్తిడి తెచ్చి డబ్బులు రిలీజ్ చేయించడం సాధ్యమా? తప్పు చేసిన అధికారులను కాకుండా మాజీ సియంను అరెస్టు చెయ్యడం ఏమిటి?అధికారుల తప్పులను నాయకులకు ఎలా ఆపాదిస్తారు? ప్రతి బ్యాంకు ఎకౌంట్లలో ఏం జరుగుతుందో సీఎంకి ఎలా తెలుస్తుంది? ఇందులో నిధులు దుర్వినియోగం జరిగిందంటూ 2021 డిసెంబరులో కేసు నమోదు చేశారు. ఇప్పటి వరకు 36 మంది అధికారులను అరెస్టు చేసి వారిపై అభియోగాలు మోపారు. వీరిలో కొందరి రిమాండ్ రిపోర్టు తిరస్కరణకు గురైంది. కొందరు బెయిల్, మరికొందరు ముందస్తు బెయిల్ పొందారు. మొత్తానికి 36 మందీ బయటనే ఉన్నారు. కానీ కేసు ఎలాంటి ట్రయల్ కాకుండానే, ఎలాంటి చార్జిషీట్ వేయకుండానే, సాక్ష్యాలు లేకుండానే. చంద్రబాబును అరెస్టు చేయడం రాజకీయ కక్ష సాధింపు కాక మరేమిటి? దాదాపు రెండేళ్ల తర్వాత అది కూడా 36 మంది అధికారులు బయట ఉండగా ఎలాంటి పురోగతి లేని కేసులో ఎలాంటి సాక్ష్యాలు బయటపడని 36 మందిని వదిలేసి 37వ వ్యక్తిపై సాక్ష్యాలు లేకుండానే 37వ నిందితుడిగా చంద్రబాబును అరెస్టు చేయడం ఎంత దారుణం.? జగన్మోహన్‌రెడ్డి హిట్ లిస్ట్‌లో ఉన్న చంద్రబాబును జైలుకు పంపారు.ఇప్పుడు ఆయనకు మనఃశాంతి లభించి ఉంటుంది. నాలుగున్నరేళ్లుగా పగ, ప్రతీకారాలతో రగిలిపోతున్న జగన్‌రెడ్డి అభివృద్ధి మర్చిపోయి ప్రత్యర్థులను కేసులలో ఇరికించి జైలుకు పంపడం పైనే దృష్టి సారించారు. తాను పదహారు నెలల పాటు జైలుకు వెళ్లి గడపాల్సి రావడానికి కారణం చంద్రబాబు అన్న అభిప్రాయానికి వచ్చిన జగన్‌రెడ్డి, అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చంద్రబాబుపైనే దృష్టి కేంద్రీకరించారు. నాలుగేళ్లుగా సీఐడీ అధికారులు ఏదో ఒక కేసు నమోదు చేయడం, దానిపై చంద్రబాబు కోర్టులను ఆశ్రయించవలసి రావడం జరుగుతూనే ఉంది. తాడేపల్లి ప్యాలెస్ నుంచి ఆదేశాలు రావడమే తరువాయి సీఐడీ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించారు. అధికార మదంతో జగన్ రెడ్డి అనేక దుష్ట సంప్రదాయాలకు తెర తీస్తున్నారు. ప్రభుత్వాలు అనేక నిర్ణయాలు తీసుకుంటాయి. వాటి వల్ల అయాచితంగా లబ్ధి పొందిన వారు ఎవరో నిర్ధారించకుండా కేసులు పెట్టుకుంటూ పోతారా? ఇప్పుడు జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్నపద్ధతి వచ్చే ప్రభుత్వాలు పాటిస్తే భవిష్యత్తులో ఇలాంటి విపరిణామాలే చోటుచేసుకుంటాయి. ప్రత్యర్థులను ఏయే కేసులలో ఇరికించవచ్చునన్నది శోధించడమే జగన్ ప్రభుత్వం దినచర్యగా మారింది.

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, జడ్ ప్లస్ భద్రత కలిగిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పరిస్థితులను పరిగణలోకి తీసుకుంటే రాష్ట్ర విచారణ సంస్థగా ఉండాల్సిన సీఐడీ పోలీసు విభాగం పూర్తిగా జగన్ ఇంట్లో పాలేళ్ళుగా మారిపోయింది. అక్రమ కేసులకు ఆంధ్రప్రదేశ్ సిఐడి కార్యాలయం అడ్డాగా మారింది. గాలి పోగేసి గాలి కేసులు పెడుతున్నారు. అధికారపార్టీ పిర్యాదు చెయ్యడమే ఆలస్యం విచారణ లేకుండా ప్రతిపక్షాన్ని వేధించడమే లక్ష్యంగా పని చేస్తుంది సిఐడి. పిర్యాదుపై విచారణ చెయ్యకుండా ప్రతిపక్షనేతలను వేధిస్తుంది సిఐడి.వారు పెడుతున్న అక్రమ కేసుల్లో న్యాయాన్యాయాలు విచారణ చెయ్యకుండా కోర్టులు అన్యాయ మైన తీర్పులు ఇస్తూ తప్పు చెయ్యని వారిని బలిపశువులను చేస్తున్నారు. పరిపాలన చేతకాక,ప్రతిపక్షనాయకుడు చంద్రబాబుకు జిల్లాల పర్యటనల్లో ప్రజలనుంచి వస్తున్న స్పందన చూసి ప్రజల దృష్టి మళ్లించేందుకు చంద్రబాబు పై అక్రమకేసులు బనాయించి చంద్రబాబు పై కక్ష సాధిస్తున్నారు.జగన్ పాలనలో రాక్షస రాజకీయం కోరలు చాచింది. ప్రజా స్వామ్యంలో గెలుపోటములు సహజం. గెలుపు శాశ్వతంకాదు.ఓటమి అంతిమం కాదు. వైసీపీ నాయకులు అధికారం ఉందని మిడిసిపడుతున్నారు. మాకు ఎదురులేదు,తిరుగులేదు అని విర్రవీగిన వారు కాలగర్భంలో కలిసిపోయిన వాస్తవాలు గుర్తించాలి.చంద్ర బాబుపై ఆధారాలు లేని తప్పుడు కేసులు వేసి న్యాయస్థానాలను మేనేజ్ చేసి చంద్రబాబును అన్యాయంగా అరెస్టు చేశారు. బురదలో పొర్లిన వారికి శుభ్రంగా వున్నవాడు నచ్చడట. తనకంటిన అవినీతి బురదని చంద్రబాబుకి పులిమి దోషిగా నిలబెట్టే ప్రయత్నం చేసారు. తమ తప్పులు ఎత్తి చూపిన వారిని,విమర్శించిన వారిపై ఎదురుదాడి చెయ్యడం, అవినీతి బురద పుస్తున్నారు. అధికారం లో వున్నాం ఏదైనా చేస్తాం, అన్న విధంగా వ్యవహరిస్తున్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న సమస్త విధానాలు అన్ని అ ప్రజాస్వామిక మైనవే కాదు. అనాలోచిత మయినవి, అసంబద్ధమైనవి, నిరంకుశ మైనవే, కక్షపూరితంగా అక్రమకేసులు పెట్టి వేధించడం, వ్యక్తిగత ఆస్తులు ధ్వంసం, దాడులు చెయ్యడం, సిఐడి పోలీసులతో అక్రమ కేసులు పెట్టడం తారాస్థాయికి చేరింది. చంద్రబాబును, ఆయన కుమారుడు లోకేశ్‌ను రాజకీయంగా పాతాళానికి తొక్కేస్తామని ప్రభుత్వ సలహాదారు,తాడే పల్లి బ్రోకర్ సజ్జల అంటున్నారు. సజ్జల మిడిచి పడవద్దు. ప్రజలు మిమ్మల్ని పాతాళంలో తొక్కడానికి సిద్ధంగా వున్నారు. ధర్మం-అధర్మానికి మధ్య పోటీ జరిగితే మొదట అధర్మానిదే పై చేయి అయివుండ వచ్చు కానీ అంతిమ విజయం ధర్మానిదే అన్నది చరిత్ర చెబుతున్న సత్యం. తాడేపల్లి బ్రోకర్ తెలుసుకోవాలి. తాత్కాలిక రిమాండ్ తో సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటు. మీరు వల్లించే పారదర్శకత,జవాబుదారిలకు విలువలేదు. మీ పాపాలు పక్వానికి వచ్చాయి. నోరు అదుపులో పెట్టుకోవాలి సజ్జల.

## వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలి

**నందమూరి చైతన్యకృష్ణ పిలుపు**



హైదరాబాద్ (చైతన్యరథం): తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌పై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగు తున్నాయి. నంద మూరి జయకృష్ణ కుమారుడు చైతన్యకృష్ణ చంద్రబాబు అరెస్ట్‌పై స్పందించారు. చంద్రబాబును అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. చంద్రబాబును కాపాడుకునేందుకు ప్రభుత్వంపై పోరాటం చేయాలని తెలుగుదేశం కుటుంబసభ్యులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. చంద్రబాబు అరెస్టుపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు స్పందించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఓ వీడియోను విడుదల చేశారు. ఓడిపోయింది చంద్రబాబు కాదని, అవినీతి గెలిచిందని చైతన్యకృష్ణ పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వాధికారులను ప్రలోభాలకు గురిచేసి చంద్రబాబును అరెస్ట్ చేశారంటూ చైతన్యకృష్ణ ఆరోపించారు. ఈ అవినీతి ప్రభుత్వానికి చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. లక్ష కోట్లు అక్రమంగా సంపాదించిన వ్యక్తి బయట తిరుగుతున్నాడని.. రాజకీయాల ద్వారా రూపాయి కూడా సంపాదించని వ్యక్తిని నేడు జైల్లో పెట్టారని మండిపడ్డారు.

## నారా లోకేష్‌కు సీపీఐ రామకృష్ణ పరామర్శ

**చంద్రబాబు మంచితనమే ఆయన్ని కాపాడుతుంది**



రాజమహేంద్రవరం చైతన్యరథం: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, ప్రముఖ అడ్వకేట్ ముప్పాళ్ల సుబ్బారావు సోమవారం పరామర్శించారు. చంద్రబాబు అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తూ మనో ధైర్యంతో ఉండాలని లోకేష్ కు సూచించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ..రాష్ట్రంలో ఒక నియంతతో ప్రతిపక్షాలు, ప్రజలు పోరాడుతున్నారని అన్నారు. జగన్ ప్రజాస్వామ్యాన్ని, ప్రజల తరపున పోరాడుతున్న వారి గొంతు నొక్కుతున్నారని అన్నారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా చంద్రబాబునాయుడు ఏనాడు వీధి రాజకీయాలు చేయలేదన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ కు ప్రజలు గుణపాఠం చెప్తారని అన్నారు. చంద్రబాబు మంచి తనమే ఆయన్ని కాపాడుతుందన్నారు. రామకృష్ణ, నాగేశ్వరావు, సుబ్బారావుకు లోకేష్ ధన్యవాదాలు తెలిపారు.

# సత్యం వద.. ధర్మం చర

రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలనకు పాతరేసి ఆటవిక, అరాచక పాలన కొనసాగిస్తున్నారు. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్లుగా ఉంది. పచ్చకామెర్ల రోగికి లోకమంతా పచ్చగా కనిపిస్తుంది. అదేవిధంగా జగన్ రెడ్డికి అంటిన అవినీతి మరకను అందరికీ అంటించాలని చూస్తున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఎలాంటి అక్రమాలు జరగనప్పటికి, చంద్రబాబు పాత్రపై ఎలాంటి ఆధారాలు లేనప్పటికీ అన్యాయంగా ఇరికించారు. 14 రోజుల పాటు ఆయన్ను రిమాండ్‌కు పంపడం జగన్ రెడ్డి రాక్షసత్వానికి పరాకాష్ట. పథకం ప్రకారమే సెలవురోజున అరెస్ట్ చేశారు. ఈ పాపం శాపమై జగన్ రెడ్డిని దహించి వేస్తుంది. ప్రజల సొమ్ము దోచుకుని జైలు కూడు తిన్నానని.. అందరికీ జైలుకూడు తినిపించాలని జగన్ రెడ్డి అరాటపడుతున్నారు. ప్రపంచం మొత్తం జీ-20 సమావేశాలవైపు చూస్తున్న వేళ జగన్ రెడ్డి చూపు కక్షలు, కార్పణ్యాల వైపు చూస్తోంది. 11 సీబీఐ కేసుల్లో ఏ-1 నిందితుడిగా ఉండి, 16 నెలల పాటు జైలు జీవితం గడిపారు. ఖైదీ నెం.6093గా గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబుపై, మీడియా యాజమాన్యాలపై అక్రమ కేసులు పెట్టి వారిని కూడా నేరస్థులుగా చిత్రీకరించాలని చూస్తున్నారు.

నేడు జగన్ రెడ్డి దేశంలోనే అన్ని వ్యవస్థలను తానే మేనేజ్ చేస్తున్నారు. చంద్రబాబు వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారని చెప్పడం విడ్డూరంగా ఉంది. 14ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా, 14ఏళ్ల పాటు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న చంద్రబాబును అత్యంత దుర్మార్గంగా, అర్ధరాత్రి వేళ అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏముంది? కనీసం ఆయన వయసును కూడా పరిగణనలోకి తీసుకోకుండా పోలీసు అధికారులు ఉన్మాదంగా వ్యవహరించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో చంద్రబాబు పేరు లేదు, గవర్నర్ అనుమతి కూడా తీసుకోకుండా అరెస్ట్ ఎలా చేస్తారు? ఇది రాజ్యాంగ విరుద్ధం కాదా? 2021లో కేసు నమోదు చేస్తే.. ఇప్పటి వరకు ఎందుకు మౌనంగా ఉన్నారు? గుజరాత్ సహా తమిళనాడు, కర్ణాటక వంటి అనేక రాష్ట్రాలు చేసుకున్న స్కిల్ డెవలప్ మెంట్ ఒప్పందాన్ని ఏవిధంగా తప్పంటారు? 2.13 లక్షల మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చి 72 వేల మందికి ఉద్యోగాలు కల్పించడం వాస్తవం కాదా?

స్కిల్ డెవలప్‌మెంట్‌కేసు అనేది రాజకీయ ప్రేరేపితంగా, దురుద్దేశంతో ఆపాదిస్తున్నారు. కనీస ఆధారాలు లేకుండా ప్రజాసమస్యలపై ప్రజల పక్షాన పోరాడుతున్న చంద్రబాబును ఏవిధంగా నిర్బంధిస్తారు? రిమాండ్ రిపోర్ట్‌లో కూడా ఒకదానికొకటి పొంతన లేదు. స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవహారంలో రిటైర్డ్ ఐఏఎస్, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శిగా వ్యవహరించిన పీవీ రమేష్ వాంగ్మూలంతోనే చంద్రబాబును అరెస్ట్ చేశామనే వాదనను ఆయనే ఖండించారు. తాను అప్రూవర్‌గా మారారనే ప్రచారం అవాస్తమన్నారు. అసలుఫైలే లేకుండా కేసులు ఎలా పెడతారని ప్రశ్నించారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఆర్థికశాఖ ఏ తప్పూ చేయలేదన్నారు. ఒకవేళ తప్పు చేస్తే అజయ్ కల్లాంరెడ్డి, ప్రేమచంద్రారెడ్డి పేర్లు ఎఫ్ఐఆర్‌లో ఎందుకు లేవు? దీనిని బట్టి సీఐడీ తీరుపై అనుమానం కలుగుతోంది. జగన్ రెడ్డి ప్రైవేటు సైన్యంలా సీఐడీ వ్యవహరిస్తోంది.



మన్నవ సుబ్బారావు

జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినరోజు దగ్గర నుంచి పాలన గాలికి వదిలేసి కేవలం ప్రత్యర్థులను తుదముట్టించే ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నారు. లండన్ నుంచే పథకం రచన చేసి అమలు చేశారు. స్కిల్ డెవలప్ మెంట్‌లో భారీ కుంభకోణం జరిగినట్లు పథకం ప్రకారం ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తూ అరెస్ట్‌కు తెగబడ్డారు. చంద్రబాబును మానసికంగా, శారీరకంగా వేధించి అంతమొందించాలనే కుట్ర కూడా చేశారు. చిత్తూరు జిల్లా అంగళ్ళ, కుప్పం ఇంకా తదితర ప్రాంతాల్లో జరిగిన దాడులే ఇందుకు నిదర్శనం. పోలీసులు, సీఐడీ విభాగాలను అడ్డుపెట్టు కుని అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేస్తూ అడ్డగోలుగా కస్టడీలోకి తీసుకుని ఉన్మాదంతో వ్యవహరిస్తున్నారు. చంద్రబాబును మరికొద్ది రోజులు జైల్లోనే ఉంచేలా ఆయనకు బెయిల్ రాకుండా ఇతర కేసుల్లో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో సీఐడీ పీటీ వారెంట్ పిటీషన్ దాఖలు చేయడమే ఇందుకు నిదర్శనం. ఈఎస్ఐ కేసులో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నివేదికలో అచ్చెన్నాయుడు పేరు లేనప్పటికి అక్రమంగా ఇరికించారు.

పగ, ప్రతీకారంపై ఉన్న ప్రేమ ఓటేసి గెలిపించిన ప్రజలపై లేదు. కక్షసాధింపు చర్యల్లో భాగంగా వందలమందిపై అక్రమ కేసులు పెట్టారు. సుమారు 75 మంది తెలుగుదేశం కార్యకర్తలను హతమార్చారు. ప్రజా స్వామ్యానికి పాతరేసి నిరంకుశత్వం ఎలా ఉంటుందో పాల కులు ప్రజలకు రుచిచూపిస్తు న్నారు. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ పనితీరు ఏకపక్షంగా ఉన్నట్లు నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో నివేదికల్లో వెల్లడైంది. సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా, ప్రతిపక్షనేతగా పనిచేసిన చంద్రబాబు తన సొంత నియోజకవర్గంలో సైతం స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేకపోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటి? జనసేన అధినేత పవన్ కల్యాణ్, నారా లోకేష్‌లను కనీసం పరామర్శకు కూడా రాకుండా అడ్డుకోవడంలో ఆంతర్యమేమిటి? కృష్ణా జిల్లా ఎస్పీ శాంతిభద్రతల సమస్యను సాకుగా చూపిస్తూ పవన్ కల్యాణ్ ప్రయాణించాలనుకున్న ప్రత్యేక విమానానికి అనుమతులు ఇవ్వనీయకుండా లేఖలు రాయడం దుర్మార్గం కాదా? దేశచరిత్రలో ఇలాంటి ఘటనలు ఎప్పుడైనా చూశామా?

చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ రోడ్డెక్కిన ప్రజలు, పార్టీ శ్రేణులు, మహిళలు, మీడియా ప్రతినిధులను విచక్షణారహితంగా కొడుతూ పోలీసులు దాష్టీకాన్ని ప్రదర్శించారు. చంద్రబాబు అరెస్ట్, రెండు రోజులుగా చోటుచేసుకుంటున్న ఉద్రిక్తలతో ఆందోళనకు గురై రాష్ట్రవ్యాప్తంగా 13 మంది గుండెపోటుతో చనిపోయారు. ఒకరు ఆత్మహత్యకు పాల్పడటం మనం చూశాం. జడ్‌ప్లస్ కేటగిరీలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటిపై దాడిచేసినా, తెలుగుదేశం పార్టీ కార్యాలయాలపై దాడులు చేసినా కేసులు లేవు. పైగా దాడులు చేసిన వారికి పదోన్నతులు కల్పించారు. చట్టం అధికారంలో ఉన్నవారికి చుట్టంలా మారింది. వారు చేస్తున్న ఫిర్యాదులపై పోలీసులు వేగంగా స్పందిస్తున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో మంచి, చెడు విచక్షణ కోల్పోయి పోలీసులు చెలరేగిపోతున్నారు.

సాక్షాత్తూ పోలీసులే శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ రాష్ట్రాన్ని తగులబడుతుంటే చలికాచుకుంటూ రాక్షసానందం పొందుతున్నారు. సంజయ్, కొల్లి రఘురామిరెడ్డి లాంటి సీఐడీ ఉన్నతాధికారుల ప్రవర్తన పోలీసు వ్యవస్థపై మాయని మచ్చలా మిగులుతుంది. వీరిద్దరి అరాచకాలు హద్దులు దాటాయి. అధికారమదంతో తాను ఏం చేసినా ఎదురులేదనే భావనతో విర్రవీగుతున్నారు. గౌతమ్ సవాంగ్, సునీల్ కుమార్ ఇంతకంటే విశ్వాసంగా పనిచేసినా అవమానాలు తప్పలేదు. నిన్నటి వరకు అధికార పార్టీ నిర్బంధాలకు, విధ్వంసాలకు వైసీపీ కార్యకర్తలకు పోలీసులు సహకరించడం చూశాం. ఇప్పుడు పోలీసులే ప్రత్యక్షంగా వైసీపీ కార్యకర్తల పాత్ర పోషిస్తున్నారు. ప్రజలు, ప్రతిపక్షాలు జగన్ రెడ్డి దయాదాక్షిణ్యాలపై ఆధారపడి జీవించాల్సిన పరిస్థితులు పోలీసులు కల్పిస్తున్నారు. వివేకానందరెడ్డి హత్య కేసులో బాధితుల పక్షాన ఉండాల్సిన రాష్ట్ర పోలీసులు నిందితుల వైపు ఉన్నారని సాక్షాత్తూ సుప్రీంకోర్టు వ్యాఖ్యానించడం ఇందుకు అద్దం పడుతోంది. సోషల్ మీడియాలో పోస్టులు విషయంలో పాలకపక్షానికి తొత్తులుగా మారి అక్రమ కేసులు పెడుతున్నారు.

సకల శాఖ మంత్రి సజ్జల కనుసన్నల్లో పోలీసు వ్యవస్థ పనిచేస్తోంది. ఆయన ఆదేశాలతో చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని బాధితులను నేరస్థులుగా, నేరస్థులను బాధితులుగా చిత్రీకరిస్తున్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ లాంటి వాటిని వదిలేసి రాజకీయ కక్షసాధింపులకు తమ సంపూర్ణ మద్దతును ఇస్తున్నారు. పాలకపక్ష ప్రయోజనాలను కాపాడటమే పరమావధిగా పనిచేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల పాత్ర కూడా చాలా కీలకమైంది. అసలు ప్రతిపక్షం లేకుండా చేయాలనుకోవడం ప్రజాస్వామ్యాన్ని సమాధి చేయడమే అవుతుంది. పోలీసులు పాలకపక్షానికి ఊడిగం చేయడం మాని నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. బాధితులకు అండగా ఉండి శాంతిభద్రతలను కాపాడాలి. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు.. ఇంతకంటే పెద్ద నియంతలే చరిత్రలో కాలగర్భంలో కలిసిపోయారు. వెయ్యిగొడ్లను తిన్న రాబందు ఒక్క గాలివానకు కొట్టుకుపోయినట్లుగా.. జగన్ రెడ్డి తీరు మార్చుకోకపోతే ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదు.

## రాష్ట్ర ప్రజల కోసం కష్టపడిన వ్యక్తిని అరెస్ట్ కావడం దురదృష్టకరం



- చంద్రబాబుపై కుట్ర పూరిత రాజకీయం అనేది జగమెరిగిన సత్యం
- నిత్యం ప్రజల హితం కోసం పనిచేసే వ్యక్తి అరెస్ట్ కావడం దురదృష్టకరం
- మాజీ మంత్రి నారాయణ మండిపాటు
- పైశాచిక ఆనందం పొందేవారు పొందవచ్చు.. అంతిమ విజయం ధర్మానిదే
- నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్.అబ్దుల్ అజీజ్

నెల్లూరు చైతన్యరథం: ఉమ్మడి తెలుగు రాష్ట్రం కోసం, ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి అక్రమ అరెస్ట్ కావడం దురదృష్టకరమని మాజీ మంత్రి పొంగురు నారాయణ అవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. స్కిల్ డెవలప్మెంట్ యాక్టివిటీలో చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారని అభియోగం మోపాడం దారుణమన్నారు. సీమెన్స్ లాంటి అంతర్జాతీయ కంపెనీ నీ అంధ్ర రాష్ట్రానికి తెచ్చి రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు నైపుణ్యం కలిగించాలన్న ఉద్దేశంతో చంద్రబాబు పని చేశారని అన్నారు. చంద్రబాబు చెప్పగానే అధికారులు ఏది పడితే అది చేసే పరిస్థితులు కావని, చంద్రబాబు కేవలం స్కిల్ డెవలప్మెంట్‌కి మాత్రమే హెడ్ ఆఫ్ ది అర్గనైజేషన్ కాదని, రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరిగినా దానికి ముఖ్యమంత్రే హెడ్ ఆఫ్ ది అర్గనైజేషన్ అని అరోపించారు. ఏ అభివృధి జరిగిన ముఖ్యమంత్రి తాను చేశానని చెప్పుకుంటారని, హెడ్ ఆఫ్ ది అర్గనైజేషన్ చంద్రబాబు చెప్తేనే అన్నీ జరిగాయి అంటే రాష్ట్రంలో ఏ అవాంఛనీయ ఘటనలు జరిగినా ముఖ్యమంత్రి నీ జైలులో వేస్తారా అని ప్రశ్నించారు. చంద్రబాబుపై జరుగుతుండేది కక్ష, కుట్ర పూరిత రాజకీయాలనేది జగమెరిగిన సత్యమని, భవిష్యత్తుకి కుట్రపూరిత రాజకీయాలు మంచిది కాదని నారాయణ హితవు పలికారు.

నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్.అబ్దుల్ అజీజ్ మాజీ మంత్రి పొంగూరు నారాయణను సోమవారం ఆయన నివాసంలో మర్యదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సమాజంలో మార్పు తేవాలని అనునిత్యం పాటుపడుతున్న చంద్రబాబు లాంటి నిజాయితీ పరుడ్ని అక్రమ అరెస్టలతో బయపెట్టలేరని ఈ కేసులో చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. తాము న్యాయస్థానాన్ని తప్పు పట్టడం లేదని, గౌరవిస్తామని, మనం ఏ ఇంపుట్స్ ఇస్తే వాటికి అనుగుణంగా న్యాయస్థానం తీర్పు ఇస్తుందని, చంద్రబాబు కేసు విషయంలో అన్నీ మ్యానిపులేషన్స్‌తో కూడిన ఇన్పుట్స్‌ను పొందుపరిచారని అన్నారు. కేవలం న్యాయస్థానాల వల్లే ఇంకా ప్రజాస్వామ్యం బతికి ఉందని, హై కోర్టులో బెయిల్ పిటీషన్ వేశామని, ఈ 24 గంటలు పైశాచిక ఆనందం పొందే వారు పొందవచ్చని అంతిమ విజయం ధర్మానిదేనని అన్నారు. చంద్రబాబు రాత్రికి రాత్రే విదేశాలకు పారిపోయే వ్యక్తి కాదని, కేసు 2021 నుంచి నడుస్తుందని, సాక్ష్యాలను తారుమారు చేయాల్సిన అవసరం చంద్రబాబుకు లేదని అన్నారు. చంద్రబాబును రిమాండ్‌కు తరలిస్తారని ఎవరు అనుకోలేదని, చాలా మంది ధర్నాల గురించి అడుగుతున్నారని, స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనమని పిలుపునిచ్చామే తప్ప దౌర్జన్యాలు చేస్తాం దొమ్మీలు చేస్తామని చెప్పలేదని అలా చేసే ఆలోచనలు అసలు టీడీపీకి లేదని చెప్పారు. ఈ పైశాచిక ప్రభుత్వం గురించి ప్రజలకు తెలియజేసే ప్రక్రియలో భాగమే బంద్ అని దానికి కూడా చిన్న నాయకుడి దగ్గర నుంచి పెద్ద నాయకుడి వరకు ప్రతి ఒక్కరినీ హౌస్ అరెస్టులు చేశారని ఇది మంచి పద్ధతి కాదని దీనిని ఇంతటితో ఆపేయాలని, ప్రజలు కూడా దీన్ని ఖండించాలని తెలిపారు.

### చంద్రబాబుపై అపవాదు తొలగించేందుకు

# నా పిల్లల శిక్షణకు అయిన ఖర్చంతా తిరిగి చెల్లిస్తా

- ముందుకొచ్చిన తిరుపతి వాసి అబ్బూరి
- స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సొమ్మంతా చంద్రబాబు దోచుకుంటే మరి శిక్షణ ఎవరి డబ్బుతో ఇచ్చారని ప్రశ్న





అమరావతి: కుంభకోణం జరిగిందని ప్రభుత్వం ఆరోపిస్తున్న రూ. 370 కోట్ల రూపాయలతోనే గతంలో తన ఇద్దరు కుమార్తెలు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధ్వర్యంలో శిక్షణ తీసుకున్నారని, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ సొమ్ము దోచుకుని ఉంటే మరి తన కుమార్తెలకు శిక్షణ ఎవరి సొమ్ముతో ఇచ్చారని తిరుపతి వాసి అబ్బూరి శ్రీనివాసులు ప్రశ్నించారు. చంద్రబాబుపై పడిన అపనిందను తొలగించేందుకు, గతంలో తన ఇద్దరు కుమార్తెలకు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున పెట్టిన ఖర్చును తాము తిరిగి చెల్లిస్తామని సోమవారం ఒక ప్రకటనలో శ్రీనివాసులు స్పష్టం చేశారు. తన పెద్ద కుమార్తె బీటెక్ చదివేటప్పుడు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ పొందిందన్నారు. ట్రైనింగ్ పూర్తయ్యాక ఆమె, ఇతర విద్యార్థినులు, 2017 ఏప్రిల్ నెలలో అమరావతికి వెళ్లి అనాటి మంత్రి కొల్లు రవీంద్రను, అనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిశారన్నారు. తన చిన్న కుమార్తె కూడా బీబీఏ చదివేటప్పుడు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ తీసుకుందన్నారు.

స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌కు కేటాయించిన రూ.370 కోట్ల నుండే నా ఇద్దరు కుమార్తెలు ట్రైనింగ్ తీసుకున్నారు. ఆ సొమ్మును చంద్రబాబు నాయుడు దోచుకుని ఉంటే నా కుమార్తెలకు ట్రైనింగ్ ను ఎవరి డబ్బుతో ఇచ్చారు? కావాలంటే నా కుమార్తెల ట్రైనింగ్‌కు అంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా అయిన ఖర్చు ఎంతో చెబితే నేను తిరిగి చెల్లిస్తాను. చంద్రబాబు దోచుకున్నా రంటున్న మొత్తం నుండి నేను కట్టే సొమ్మును మినహాయించండి. నా కుమార్తెల లాంటి వారికి ట్రైనింగ్ ఇప్పించి, ఎంతో మంది క్యాంపస్ ఇంటర్వ్యూలలో సెలెక్ట్ అయి మంచి జీతాలతో ఉద్యోగాలు చేయగలిగే పరిస్థితి కల్పించిన ఆ మహానుభావుడికి, నా కుమార్తెల లాంటి వారి భవిష్యత్తు కోసం ఖర్చు పెట్టిన సొమ్మును దోచుకున్నాడనే మచ్చ రావడం తన కుటుంబానికి చాలా బాధను కలిగిస్తోందని శ్రీనివాసులు తెలిపారు.

# టీడీపీ శ్రేణులపై గుంటూరు మేయర్ లాఠీ ఛార్జ్

- జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన కోవెలమూడి రవీంద్ర



గుంటూరు (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ ఏపీ వ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చింది. అయితే ఈ బంద్‌ను ఆపేందుకు వైసీపీ నేతలు నానా కుయుక్తులు పన్నారు. గుంటూరులో మేయర్ మనోహర్‌నాయుడు పోలీస్ లాఠీ పట్టుకొని శాంతియుతంగా బంద్ పాటిస్తున్న టీడీపీ నేతలపై దాడికి దిగారు. దీంతో టీడీపీ నేతలు ప్రతిఘటించారు. ఘటనపై జిల్లా ఎస్పీకి పశ్చిమనియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ కోవెలమూడి రవీంద్ర సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం కోవెలమూడి రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ..పోలీసుల చేతుల్లో ఉండాల్సిన లాఠీలు వైసీపీ నేతల చేతుల్లోకి ఎలా వచ్చాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా ఎస్పీ తక్షణమే దీనిపై స్పందించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. 144 సెక్షన్ అమలులో ఉండగా మేయర్ మనోహర్ పోలీసుల లాఠీతో తిరగడం పోలీస్ శాఖకు కనపడదా అని ప్రశ్నించారు. తెలుగుదేశంలో గెలిచి వైసీపీలో కొనసాగే ఎమ్మెల్యే మద్దాలి గిరి చంద్రబాబు గురించి మాట్లాడం సిగ్గుచేటన్నారు. మేయర్ మనోహర్ నాయుడుకు పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే స్థాయి కాదన్నారు.

## ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు లేదా?

మన్నవమోహనకృష్ణ




గుంటూరు (చైతన్యరథం): జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి రాష్ట్రంలో విషసంస్కృతికి తెరలేపారని, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారు అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం టీడీపీ అధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర బంద్‌లో పాల్గొనేందుకు బయలుదేరుతున్న మన్నవ మోహనకృష్ణను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పాటుపడిన చంద్రబాబునాయుడిపై అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు పెట్టడం చంద్రబాబు చేసిన తప్పా? అని ప్రశ్నించారు. చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన సైకో జగన్మోహన్‌రెడ్డి.... రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ప్రజాస్వామ్య దేశంలో శాంతియుతంగా బంద్ పాటించే అర్హత ఉన్నప్పటికి ప్రభుత్వం బలవంతంగా ప్రతిపక్షాల నోరునొక్కే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. జగన్ ప్రభుత్వం రాక్షస ఆనందం పొందుతోందని, గత మూడు రోజులుగా ఇలా పోలీస్ వ్యవస్థలను అడ్డం పెట్టుకొని తెలుగుదేశం పార్టీ నాయకులను అరెస్టులు చేయడం దారుణమని, ఈ సైకో ప్రభుత్వం ఎన్ని రోజులు ఉద్యమాలను ఆపగలదు అని మోహన కృష్ణ ప్రశ్నించారు. ఖచ్చితంగా న్యాయం గెలుస్తుందని జగన్ రెడ్డి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మోహన కృష్ణ హెచ్చరించారు.

## సీఐడీ రిమాండ్ రిపోర్టు తప్పుల తడక

- సీబీఐ మాజీ డైరెక్టర్ నాగేశ్వరరావు



విజయవాడ: స్కిల్ డెవల ప్మెంట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబు అరెస్టుకు సంబంధించి ఏపీ సీఐడీ దాఖలు చేసిన రిమాండ్ రిపోర్టు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ రిమాండ్ రిపోర్టుపై సీబీఐ మాజీ డైరెక్టర్ ఎం నాగేశ్వరావు స్పందించారు. సీఐడీ విచారణ అధికారి దాఖలు చేసిన నివేదిక అంతా కాకమ్మ కబుర్లు లాగా ఉందన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఆయన ఆరోపించారు. నిరాధార మైన ఆరోపణలు, తప్పుడు సమాచారంతో చంద్రబాబుపై కోర్టులో వాదనలు వినిపించారు. కేసుకు సంబంధంలేని ఉదాహరణలతో.. గతంలో వేర్వేరు కేసుల్లో ఇచ్చిన తీర్పులను కూడా తప్పుగా అన్వయించి చూపారు. సుప్రీంకోర్టు గతంలో పలు కేసుల్లో ఇచ్చిన తీర్పులను తప్పుగా ప్రస్తావించారు" అని సీబీఐ మాజీ డైరెక్టర్ ఎం నాగేశ్వరావు పేర్కొన్నారు.

## అధికారులను కాకుండా మాజీ సీఎంను అరెస్ట్ చేయడమేంటి?

- స్కిల్ స్కాంపై విశ్రాంత ఐఏఎస్ అధికారి పీవీ రమేష్ ప్రశ్న
- నా వాంగ్మూలంతోనే చంద్రబాబును అరెస్ట్ చేశారనడం హాస్యాస్పదమని వ్యాఖ్య
- ఎండీ, కార్యదర్శి పాత్రే ప్రధానం.. కేసులో వారి పేర్లు లేవని విస్మయం



హైదరాబాద్: ఏపీ స్కిల్ డెవలప్మెంట్ వ్యవహారంలో తన స్టేట్మెంట్ ఆధారంగానే కేసు పెట్టారనడం దిగ్భ్రాంతికరమని విశ్రాంత ఐఏఎస్ అధికారి, గతంలో ఏపీ ప్రభుత్వంలో ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శిగా వ్యవహరించిన పీవీ రమేశ్ అన్నారు. ఈ కేసుపై గతంలో ఆయన సీఐడీకి లిఖితపూర్వక సమాధానాలు ఇచ్చారు. తాజాగా తెదేపా అధినేత చంద్రబాబు అరెస్ట్ తదితర పరిణామాల నేపథ్యంలో పీవీ రమేశ్ స్పందించారు.

**ఎండీ, కార్యదర్శి పాత్రే ప్రధానం.. వారి పేర్లేవీ?**

నా వాంగ్మూలంతోనే చంద్రబాబును అరెస్ట్ చేశారనడం హాస్యాస్పదం. నేను అప్రూవర్‌గా మారాననే ప్రచారం అవాస్తవం. అసలు ఫైలే లేకుండా కేసులు ఎలా పెడతారు? స్కిల్ డెవలప్మెంట్లో ఆర్థికశాఖ ఏ తప్పూ చేయలేదు. సీఐడీ తీరుపై అనుమానం కలుగుతోంది. నేను చెప్పింది సీఐడీ తనకు అనుకూలంగా మార్చుకుందని నా అనుమానం. గతంలో నిధులు విడుదల చేసిన వారిలో కొందరి పేర్లు కేసులో లేవు. స్కిల్ డెవలప్మెంట్ ఎండీ, కార్యదర్శి పాత్రే ప్రధానం.. వారి పేర్లు ఎందుకు లేవు? అధికారులను కాకుండా మాజీ సీఎంను అరెస్ట్ చేయడమేంటి? సీఎంగా ఉండేవారు కొన్ని వందల అంశాలను పర్యవేక్షిస్తారు. ఆయా శాఖల అధికారులే ప్రధాన బాధ్యత వహించాలి. ప్రతి బ్యాంక్ అకౌంట్ లో ఏం జరుగుతుందో సీఎంకి ఏం తెలుస్తుంది? ఆనాడు విధాన నిర్ణయం తీసుకున్న ఫైల్స్ ఏమయ్యాయి? స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఫైల్స్ చూస్తే స్పష్టంగా తెలుస్తుంది. సీఎం అధికారుల మీద ఒత్తిడితెచ్చి డబ్బులు రిలీజ్ చేయించడం జరగదు. స్కిల్ డెవలప్ మెంట్‌పై రాసిన నోట్ ఫైల్స్ ఏమయ్యాయి? తప్పు చేసిన అధికారులను కాకుండా మాజీ సీఎంను అరెస్ట్ చేయడమేంటి? అధికారుల తప్పులను నాయకులకు ఎలా ఆపాదిస్తారని పీవీ రమేశ్ ప్రశ్నించారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజూ ఈ క్రింది వాట్సాప్ నెంబర్‌కి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలు ఒక ఫోటో జత చేసి పంపించగలరు

9618727040

## పోలీసుల తీరుపై మండిపడ్డ కోటంరెడ్డి

నెల్లూరు చైతన్యరథం: పోలీసుల తీరుపై నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మండిపడ్డారు. గత మూడు రోజులుగా స్థానిక ప్రజలు ఇబ్బందులు గురవుతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. హౌస్ అరెస్ట్ పేరుతో తన నివాసం చుట్టుపక్కల బారికేడ్లు ఏర్పాటు చేసి ఎవరిని అనుమతించకుండా వారిని తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారని ఆరోపించారు. తన వ్యక్తిగత సిబ్బందిని సైతం అడ్డుకుంటున్నారన్నారు. టీడీపీ బంద్ నేపధ్యంలో హౌస్ అరెస్ట్ చేస్తున్నట్లు తెలియజేసి నోటీసు తీసుకోవాల్సిందిగా కోరారు. దీనిపై కోటంరెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తన వల్ల స్థానికులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన కార్యాలయానికి వెళ్తే స్థానిక ప్రజలకు ఇబ్బంది ఉండదని తెలియజేశారు. దానికి పోలీసులు అంగీకరించక పోవడంతో కోటంరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దానికి పోలీసులు అంగీకరించకపోవడంతో కోటంరెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు. అయితే తనను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లాలని, అవసరమైతే లాకప్‌లో అయినా పెట్టండని స్పష్టం చేశారు. చివరకు డిఎస్పీ వెనక్కు తగ్గి బారి కేడ్లు తొలగిస్తామని, స్థానికులకు ఇబ్బంది లేకుండా కేవలం మీ ఇంటి వద్ద మాత్రమే పోలీసులు ఉండేలా చూస్తమని హామీ ఇవ్వడంతో కోటంరెడ్డి శాంతించారు. ఆ తర్వాత హౌస్ అరెస్ట్ నోటీసు తీసుకున్నారు. తరువాత పోలీసులు బారికేడ్లు తొలగించారు.

## మాజీమంత్రి కాలవకు అస్వస్థత

**- ఆస్పత్రిలో కాలవ శ్రీనివాసులును పరామర్శించిన సీపీఐ రామకృష్ణ**



విజయవాడ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు సోమవారం అస్వస్థతకు గురయ్యారు. ఉదయం ఛాతీలో నొప్పిరావడంతో వ్యక్తిగత సిబ్బంది విజయవాడ రమేష్ ఆస్పత్రిలో చేర్చారు. ప్రాథమిక పరీక్షల అనంతరం యాంజియో సీటీ నిర్వహించారు. ప్రమాదమేమీ లేదని మందులు వాడుతూ, కొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవాలని కాలువకు చికిత్స అందిస్తున్న డాక్టర్ రమేష్ బృందం సూచించింది. విషయం తెలుసుకున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ సోమవారం సాయంత్రం ఆస్పత్రిలో 'కాలవ'ను పరామర్శించారు. ఆయన ఆరోగ్యంపై రామకృష్ణ డాక్టర్లతో మాట్లాడారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

పలువురు తెలుగుదేశం నాయకులు కాలవ శ్రీనివాసులును ఫోనులో పరామర్శించారు. గత మూడు రోజులుగా నిద్రాహారాలు సరిగా లేకపోవడంతో పాటు పార్టీ అధినేత చంద్రబాబు వెంటే ఉండడం వల్ల తీవ్ర ఒత్తిడికి గురై ఉంటారని, అందువల్లే ఛాతీలో చిన్నపాటి సమస్య వచ్చి ఉంటుందని వైద్యులు అభిప్రాయపడ్డారు.

### ప్రతిపక్షాల గొంతు ఎంత నొక్కినా..

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్తాం

**- టీడీపీ, జనసేన నాయకులు**



మచిలీపట్నం (చైతన్యరథం): జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ ఒక నియంత పాలకుడు లాగా పరిపాలన సాగిస్తున్నాడు. అందుకు నిదర్శనం 45 సంవత్సరాల రాజకీయ ప్రస్థానం కలిగిన మాజీ ముఖ్యమంత్రి అయినటువంటి నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అర్ధరాత్రి అరెస్టు చేసి వ్యవస్థలన్నీ మేనేజ్ చేసుకుంటూ ఒక కుట్ర పూరితంగా రిమాండ్ కు పంపించడం అంటూ కృష్ణ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు స్వగృహం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, మచిలీపట్నం మాజీ పార్లమెంట్ సభ్యులు జనసేన పార్టీ నాయకులు బండ్రెడ్డి రామకృష్ణ, మచిలీపట్నం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని టిడిపి చేపట్టిన రాష్ట్ర బంద్‌కు కృష్ణాజిల్లా జనసేన పార్టీ తరపున సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా కొనకళ్ళ నారాయణరావు, కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అలాగే వారి మంత్రులు చేస్తున్న అన్యాయాలపై అక్రమాలపై ఎప్పటికప్పుడు తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ తమ సభల ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లడం అలాగే వారి సభలకు లోకేష్ యువగళం పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ఒక కుట్ర పూర్వకంగా చంద్రబాబు నాయుడుని రిమాండు పంపించారని ఆయన అన్నారు. అదే విధంగా రాష్ట్ర పోలీసులు అడ్డం పెట్టుకొని ప్రభుత్వ అరాచకాలపై గొంతెత్తే వారిపై అక్రమంగా కేసులో బనాయిస్తున్నారని అదేవిధంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వారి పార్టీ కార్యకలాపాలకు హాజర అవ్వాలని చెప్పేసి హైదరాబాదులో ఉన్న ప్రత్యేక విమానం కోరగా ఇవ్వకపోగా రోడ్డు మార్గం ద్వారా వస్తున్న వారిని ఎన్నో ఆటంకాలు ఇబ్బందులు అడ్డంకులు పెట్టి రాక్షసానందం పొందుతున్నారని అన్నారు. అంతేకాకుండా ప్రజల్లో వైసిపి ప్రభుత్వంకి వస్తున్న వ్యతిరేకతకు రానున్న ఎన్నికల్లో తన ఓడిపోతానని గ్రహించి ఇటువంటి బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని. అదేవిధంగా చంద్రబాబు నాయుడు రిమాండ్‌కు నిరసనగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బంద్ ప్రకటించగా రాష్ట్రంలోని అన్ని వర్గాలవారు వ్యాపార వర్తకులు వాణిజ్య షాపులు స్వచ్ఛందంగా మూసివేసి ఈ బంద్ కు మద్దతు ప్రకటించి విజయవంతం చేస్తే వారిపై అక్రమ కేసులు పెట్టి బెదిరిస్తున్నారని అన్నారు. ఎన్ని కుట్రలు అరెస్టులు అడ్డంకులు పెట్టిన ప్రభుత్వ అరాచకాలను ఎండగడుతూ ప్రజల తరపున పోరాడుతామని అదేవిధంగా ఈ బందును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ మరి ముఖ్యంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి కృష్ణాజిల్లా జనసేన పార్టీ నాయకులకు బంద్‌కు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## పరిటాల శ్రీరామ్ ఆందోళనతో ధర్మవరంలో ఉద్రిక్తతలు

- పోలీసులు ఇంటిని చుట్టుముట్టగా గోడదూకి వచ్చిన పరిటాల శ్రీరామ్
- ఆందోళన చేస్తున్న టీడీపీ నాయకులపై పోలీసుల లాటీచార్జ్
- పలువురికి గాయాలు.. ఉద్రిక్తతల నడుమ అరెస్టులు
- టీడీపీ ఆందోళనకు జనసేన మద్దతు
- జగన్ కళ్లలో ఆనందం కోసమే చంద్రబాబు అరెస్ట్



ధర్మవరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో ఆ పార్టీ నాయకులు ధర్మవరంలో చేపట్టిన బంద్ తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. ఒకరోజు ముందే బంద్ ప్రకటించినప్పటికీ పోలీసులు ఎక్కడికక్కడ ఆంక్షలు విధించారు. ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఆయన ఇంటిని పోలీసులు చుట్టు ముట్టారు. అయితే పరిటాల శ్రీరామ్ మాత్రం పోలీసుల కళ్లు గప్పి తన ఇంటి గోడదూకి బయటకు వచ్చారు. అక్కడ నుంచి కార్యకర్తల సాయంతో ఎలాంటి భద్రత లేకున్నా కూడా ధర్మవరంలోని ఎన్టీఆర్ సర్కిల్ కు చేరుకున్నారు అక్కడ నుంచి టీడీపీ నాయకులతో కలిసి గాంధీ నగర్ వద్ద ఆందోళనకు దిగారు. శ్రీరామ్ ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడికి తరలివచ్చారు. ఈ సంఘటనతో పోలీసులు ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. టిడిపి నాయకులను ఆందోళన విరమించాలంటూ విజ్ఞప్తి చేశారు. అయితే దీనికి పరిటాల శ్రీరామ్ ససేమీరా అన్నారు. దీంతో పోలీసులకు టీడీపీ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అనంతరం వారిని బలవంతంగా అక్కడి నుంచి తరలించే ప్రయత్నం చేశారు టీడీపీ నాయకులు గట్టిగా ప్రతిఘటించడంతో పోలీసులు స్వల్పంగా లాటిచార్జ్ చేశారు. ఈ క్రమంలో టిడిపి నాయకులకు గాయాలయ్యాయి. ఇటు మహిళా నేతలను తీసుకెళుతున్న క్రమంలో వారికీ గాయాలయ్యాయి. తెలుగుదేశం పార్టీ నాయకుల బంద్‌కు జనసేన పార్టీ నాయకులు కూడా మద్దతు పలికారు. వారిని కూడా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. స్టేషన్ లో కూడా పోలీసులకు నాయకుల మధ్య వాగ్వాదాలు జరిగాయి. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ టీడిపి అధినేత చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో చాలామంది ప్రజలు స్వచ్ఛందంగా బంద్ పాటించారన్నారు. కానీ పోలీసులు మాత్రం నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేస్తూ అడ్డుకున్నారన్నారు. అయినప్పటికీ తెలుగుదేశం పార్టీ నాయకులు వెనక్కు తగ్గకుండా బంద్ విజయవంతం చేశారన్నారు. మరోవైపు జగన్ కళ్లలో ఆనందం కోసమే చంద్రబాబును అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులు జగన్ ని కూడా గతంలో అరెస్టు చేశారని వాదిస్తున్నారని అయితే ఆయన లక్ష కోట్లు అవినీతి చేసిన సంగతి గుర్తించడం లేదన్నారు. చంద్రబాబు ఎక్కడ ఏ పొరపాటు చేయలేదని కానీ లేని స్కాం ను అధికారులు సృష్టించారని ఆరోపించారు.

తమ నాయకుడు ఏ తప్పు చేయకపోయినా కఠినమైన సెక్షన్లు విధించి జైలుకు వెళ్లేలా చేశారన్నారు. జగన్ తనకున్న అవినీతి మరకను అందరికీ అంటించాలని చూస్తున్నారని.. అయితే ఎవరు అవినీతిపరులో నిజాయితీపరులో ప్రజలకు తెలుసు అన్నారు. ఇప్పుడు జైలుకు పంపించామన్న ఆనందంలో వైసిపి నాయకులు ఉన్నారని రేపు అధికారంలోకి వచ్చాక వారి పరిస్థితి ఏంటో ఒకసారి ఊహించుకోవాలన్నారు. స్కిల్ డెవలప్మెంట్ పేరుతో వేలాదిమంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగాలు కల్పించార న్నారు. ప్రజల్లో రోజురోజుకీ ప్రభుత్వం పై వ్యతిరేకత పెరుగు తుండటం తెలుగుదేశం పార్టీ అధినేతకు విశేష జన స్పందన వస్తుండటం చూసి జగన్ ఇలా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధినేతను అరెస్టు చేసినంత మాత్రాన ఏమీ కాదని ఆయన త్వరలో బెయిల్ పై వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తామన్నారు.

## రాజారెడ్డి రాజ్యాంగం ఎంతో కాలం సాగదు జగన్‌రెడ్డి

**- ఇక్కడ నుండే నీ ప్రభుత్వ పతనానికి నాంది : ఎంఎస్ బేగ్**



విజయవాడ పశ్చిమ (చైతన్యరథం) : అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్ట్, రిమాండ్ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చిన బంద్‌కు విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) సూచనల మేరకు నిరసన చేయడానికి వెళ్తున్న ఎంఎస్ బేగ్ని టీం టీడీపీ నాయకుల్ని పోలీసులు అడ్డుకున్నారు. బయటకు వెళ్ళే ప్రయత్నం చేసిన ఎంఎస్ బేగ్‌ని, అడ్డుకొని విచక్షణారహితంగా,అత్యంత దుర్మార్గంగా ప్రవర్తించిన పోలీసుల తీరుపై ఆయన మండిపడ్డారు. దీంతో బేగ్ ఇంటి వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. తక్షణమే తను ఇంటి నుంచి బయటకు వెళ్లాలన్న బేగ్‌ను అడ్డుకున్న పోలీసులకు టీడీపీ శ్రేణుల మధ్య తోపులాట జరిగింది.

ఈ సందర్భంగా ఎంఎస్ బేగ్ మాట్లాడుతూ.. తక్షణమే గవర్నర్ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు, రిమాండ్, విషయం లో స్పందించాలి. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఉంటే జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు మీద కక్ష సాధింపు ఉద్దేశంతో అరెస్ట్ చేయడం జరిగింది. ప్రపంచంలో ఉన్న తెలుగుదేశం తెలుగు ప్రజలందరూ దీన్ని వ్యతిరేకించారు. చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నారు ఎక్కడ కూడా ఒక చిన్న అవినీతి మరక లేకుండా ప్రజ సేవ చేశారు. తెలంగాణ సీఎం కేసీఆర్ కూడా ఇప్పటివరకు చంద్రబాబు నాయుడు చేసిన మంచి పనులు పొగిడారే తప్ప ఏ ఒక్క అవినీతి మచ్చ లేదు అని కెటీఆర్ పొగిడిన విషయం గుర్తు చేసుకోవాలి అన్నారు. అక్రమ అరెస్టు విషయమై ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉద్దేశంతో స్వచ్ఛందంగా బంద్ చేపట్టే నిర్ణయంతో మేము ఉంటే దాని పోలీసులతో అణిచివేయటం దుర్మార్గం దారుణమని అన్నారు. రిమాండ్ విషయం విషయం లో గవర్నర్ జోక్యం చేసుకొని వైకాపా ప్రభుత్వాన్ని రద్దు చేయాలని లేదంటే రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ ఆదేశాలతో కేశినేని నాని ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువత,, మహిళ, అనుబంధం సంఘాల నాయకులు టీం టీడీపీ కుటుంబ సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టీడీపీ శ్రేణులపై పోలీసుల దాడి

**- సొమ్మసిల్లిన టీడీపీ నేత వరదరాజులు**



ప్రొద్దుటూరు (చైతన్యరథం): తెలుగుదేశం అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం నేతలు రాష్ట్ర బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో.. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎక్కడికక్కడ రోడ్డెక్కి నిరసన తెలుపుతున్నారు. జిల్లాల్లోని ఆర్టీసీ బస్టాండ్లు, పలు కూడళ్లలో ఆందోళనకు దిగారు. ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్లకు తరలిస్తున్నారు. పోలీసుల వ్యవహరిస్తున్న తీరుపై టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ జిల్లా ప్రొద్దుటూరులో ఉద్రిక్తత చోటు చేసుకుంది. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి శివాలయం కూడలిలో తన అనుచరులతో కలిసి ఆందోళనకు దిగారు. పోలీసులు ఆందోళనను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ క్రమంలో పోలీసులుకు, టీడీపీ నాయకులకు మధ్య తోపులాట జరిగింది. దీంతో వరదరాజులు రెడ్డి రోడ్డుపైనే బైఠాయించి ఆందోళన చేశారు. ఈ ఘటనలో వరదరాజులు సొమ్మ సిల్లి పడిపోవడంతో అయన్ను వాహనంలో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

## శునకానందం పొందుతున్నా మంత్రి రోజాకి మానవత్వ లేదా? : మీరా

నగరి (చైతన్యరథం): నలభై సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తి ,పద్నాలుగు సంవత్సరాల ముఖ్యమంత్రిగా పని చేసిన మచ్చలేని నాయకుడు చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్ట్ చేసి రాక్షస ఆనందం పొందుతూన్నా వైసీపీ నాయకులు మీరు మనుషులేనా? రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి ఆర్. మీరానేతాజీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేక్‌లు కట్ చేసి టపాసులు కలుస్తూ శునకానందం పొందుతున్నా మంత్రి రోజాని ఒక్కటే అడుగుతున్నా? మీ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి బెయిల్ పై ఉన్నారని మరచి పోయారా? రాపోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని, మీ నాయకుడు మళ్ళీ జైలుకెళ్లడం ఖాయమని ఆమె అన్నారు. ఆనాడు చంద్రబాబు నీకు రాజకీయ బిక్ష పెట్టారు. లేకుంటే నువ్వు సినిమాల్లో ఇప్పుడు క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఉండేపోయేదానవు. నగరి ప్రజలు నిన్ను వసూల్ రాణి అని అంటున్నారు అంటే నీ అవినీతి ఎంతలా ఉందొ అర్థమవుతుంది. నగరి ప్రజలే నిన్న రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చేపోయడానికి రెడీగా ఉన్నారని ఆమె ఆరోపించారు.

# చంద్రబాబు అరెస్టు వెనుక భారీ కుట్ర

**అసలు దొంగల్ని తాడేపల్లి ప్యాలెస్‌లో దాచి... చంద్రబాబుపై కేసులా?: ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం) : ఒక అవినీతిపరుడు, అరాచకవాదికి అధికారం అందితే ఎలాంటి విపరిణామాలు, దారుణాలు చూడాల్సి వస్తుందో సైకో ముఖ్యమంత్రి జగన్ ఇవాళ కళ్లకు కడుతున్నారని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. చంద్రబాబు అరెస్టు వెనక భారీ కుట్ర ఉందని.. అసలు దొంగల్ని తాడేపల్లి ప్యాలెస్‌లో దాచి చంద్రబాబుపై కేసులా? అని మండిపడ్డారు. 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో మచ్చలేని విజనరీ నాయకుడు చంద్రబాబు అని.. 73 ఏళ్ల వయసులోనూ నవ యువకుడిగా రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రతిక్షణం పరితపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కేబినేట్, చట్టసభల అనుమతితోనే వనరుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్న దాని మీద కేసుపెట్టి అరెస్టు చేయడం దుర్మార్గమని అన్నారు. చంద్రబాబు హయాంలో అర్థికశాఖ ఉన్నతాధికారిగా పనిచేసిన పీవీ రమేశ్ వ్యాఖ్యాలను కూడా వక్రీరించాని మండిపడ్డారు. నాటి స్కిల్ డెవలెప్‌మెంట్ ఎండీ, కార్యదర్శిల పేర్లు ఎందుకు పెట్టలేదని.. ఎండీ, కార్యదర్శిల పాత్రే ప్రధానమని.. వారి పేర్లు ఏవి? అని ప్రశ్నించారు. చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడుతూ జగన్ కబంధ హస్తాల్లో చిక్కుకున్న రాష్ట్రాన్ని చెరవిడిపించాలని.. తిరిగి అభివృద్ధి బాట పట్టించాలని చంద్రబాబు పోరుబాట పట్టారని అన్నారు.

అరెస్టులు, నిర్బంధాలు, అణచివేతలు, దాడులు ఉంటాయని తెలిసి కూడా ప్రజల కోసం, ప్రజల మేలు కోసం, ఆ ప్రజల మధ్యే నిలబడ్డారని తెలిపారు. జగన్ రాక్షస వేధింపులకు, అరాచక దాడులకు భయపడే వ్యక్తి అయితే పార్టీ కార్యాలయంపై దాడి జరిగినప్పుడు, తన ఇంటిపై వైకాపా దండయాత్ర చేసినప్పుడు, ఎన్ఎస్‌జీ రక్షణ చట్రంలో ఉన్న చంద్రబాబును చంపాలని చూసినప్పుడే వెనకడుగు వేసేవారని.. కానీ మా నాయకుడికి అది తెలియదని.. తనకన్నా, తన ప్రాణం కన్నా, తన పదవుల కన్నా, తన రాజకీయం కన్నా ఈ రాష్ట్రం బాగుండాలి.. ఈ ప్రజలు బాగుండాలి అన్న ఒకే ఒక సంకల్పంతో ఈ పోరాటాన్ని ప్రారంభించారని వ్యాఖ్యానించారు. చంద్రబాబును వేధించి జగన్ పొందిన సైకో ఆనందం ఏంటో ప్రజలు వారి కళ్లతో చూశారని.. అ జనమే జవాబు చెబుతారని.. ఇక్కడ కావాల్సిందిల్లా సందర్భమని.. ఆ సందర్భానికి మా నాయకుడు ఇంతకు రెట్టించిన ఉత్సాహంతో ప్రజాబలంతో మీ ముందు నిలబడతారు.. అరోజు నువ్వు కాదు కదా నిన్ను పుట్టించిన అ జేజమ్మ వచ్చినా నువ్వు తప్పించుకోలేవని జగన్‌ను ఉద్దేశించి హెచ్చరించారు. మా నాయకుడిని జైలులో పెట్టానని సంబరం పడు తున్నావా జగన్... లెక్కబెట్టుకో ఇక నీ కౌంట్‌డౌన్ మొదలైంది.. నిన్ను, నీ పార్టీని బంగాళాఖాతం లోకి విసిరేయడం ఖాయమని అభిప్రాయపడ్డారు.

## గుడివాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత



**- కార్యకర్తలపై పోలీసుల లాఠీచార్జ్...**
**- ఖండించిన టీడీపీ నేత వెనిగండ్ల రాము**

గుడివాడ (చైతన్యరథం): గుడివాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ గుడివాడలో టీడీపీ కార్యకర్తలు చేపట్టిన నిరసనను పోలీసులు అడ్డుకోని స్టేషన్‌కు తరలించారు. అరెస్టైన కార్యకర్తలను నియోజకవర్గ టీడీపీ నేత వెనిగండ్ల రాము పరామర్శించారు. తమ కార్యకర్తలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పోలీసుల తీరుకు నిరసనగా స్టేషన్ వద్ద వెనిగండ్ల రాము మెరుపు ధర్నా చేపట్టారు. కార్యకర్తలపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. దీంతో ఒక్కసారిగా అక్కడ తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు చోటుచేసుకున్నాయి. చంద్రబాబుపై అకారణంగా కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, నిరసన తెలుపుతున్న కార్యకర్తలను పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమని వెంటనే వారిని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## బాబుని రిమాండ్‌కు పంపినందుకు నిరసన తెలిపిన టీడీపీ - జనసేన నాయకులు

**- పోలీస్ స్టేషన్‌లో కలిసి నిరసన కార్యక్రమం**



కదిరి (చైతన్యరథం) : నియోజవర్గం గాండ్లపెంట పోలీస్ స్టేషన్లో ముందస్తు జాగ్రత్తగా టీడీపీ నాయకులను అందరిని అరెస్ట్ చేసి గాండ్ల పెంట పోలీస్ స్టేషన్లో ఉంచారు. గాండ్లపెంట పోలీస్ స్టేషన్లోనే టీడీపీ -జనసేన నాయకులు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని ఏసీటీ కోర్టు రిమాండ్‌కు పంపినందుకు గాను, తమ నాయ కుడు ఎటువంటి అవినీతికి పాల్పడలేదని టీడీపీ కదిరి నియోజవర్గ ఇన్చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ఆరోపించారు. అరెస్ట్ ని ఖండించారు. అలాగే జనసేన పార్టీ నాయకులు భైరప్రసాద్ వారికి మద్దతును తెలియజేశారు.

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా బంద్‌కు పిలుపు

**- సైకో పోవాలి - సైకిల్ రావాలంటూ హోరెత్తిన బనగానపల్లె**



బనగానపల్లె (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇంది రా రెడ్డిని, బీసీ రాజారెడ్డిని, బీసీ రామనాథ్ రెడ్డిని ఉదయం హౌస్ అరెస్ట్ చేయడం విదితమే. పట్టణంలోని రాఘవేంద్ర బుక్ షాప్ నందు టీడీపీ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై మిత్రపక్షాలైన జనసేన పార్టీ శ్రేణులతో కలిసి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి డౌన్ డౌన్, సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలతో హెూరెత్తించారు. అనంతరం పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళన విరమించాలని పార్టీ శ్రేణులతో వాగ్వాదానికి దిగటంతో కొద్దిసేపు ఉత్కంఠ వాతావరణం నెలకొంది.

## నేరస్థులు పాలకులైతే నీతిమంతులు జైలుకెళ్తారనేది నిరూపించారు



రంపచోడవరం (చైతన్యరథం): నేరస్థులు పాలకులైతే నీతిమంతులు జైలుకెళ్తారనేది వాస్తవమని టీడీపీ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి అన్నారు. టీడీపీ క్యాంప్ కార్యాలయంలో చంద్రబాబు నాయుడు రిమాండ్, అరెస్టును ఖండిస్తూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అదేశానుసారం బంద్ కార్యక్రమానికి తెదేపా శ్రేణులతో కలిసి బయలుదేరిన వంతల రాజేశ్వరిని వారి కార్యాలయంలో పోలీసులు నిలువరించడంతో మిత్రపక్షాలు, జనసేన పార్టీ నేతలు వంతల రాజేశ్వరిని వారి కార్యాలయంలో కలుసుకొని సంఘీభావం తెలియజేసి తెదేపా ఆధ్వర్యంలో జరుగుతున్న బందుకు వారి పూర్తి మద్దతును తెలియజేశారు.



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు పై టీడీపీ రాష్ట్ర బంద్ పిలుపు మేరకు టీడీపీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు పెనుకొండ నియోజకవర్గ ఇన్చార్జి బీకే పార్థసారథి, నాయకులు, కార్యకర్తలతో పెనుకొండలో నేషనల్ హైవే దిగ్బంధం చేశారు. అనంతరం పోలీస్‌లు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

## అవనిగడ్డలో బంద్ ప్రశాంతం..



అవనిగడ్డ (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చన్నాయుడు రాష్ట్ర బంద్‌కి పిలుపునిచ్చిన నేపథ్యంలో అవనిగడ్డలో బంద్ ప్రశాంతంగా సాగుతుంది. తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ నేతృత్వంలో అవనిగడ్డలో వ్యాపార సంస్థలు, వాణిజ్య సముదాయాలు, బ్యాంకులు, పాఠశాలల వద్దకు వెళ్లి బంద్‌కి సహకరించమని కోరారు. శాంతియుతంగా జరిగిన ఈ బంద్ లో తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి జనసేన పార్టీ నేతలు కూడా పాల్గొనడం జరిగింది. బంద్‌కు మద్దతుగా జనసేన పార్టీ అవనిగడ్డ మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు నేతృత్వంలో ఆ పార్టీ నేతలు బంద్‌లో పాల్గొన్నారు. అవనిగడ్డ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీ బస్సులను నిలుపుదల చేయడానికి ప్రయత్నించిన టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు తో పలువురు టీడీపీ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అవనిగడ్డ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, మండల ప్రధాన కార్యదర్శి కర్రా సుధాకర్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, గ్రామ అధ్యక్షులు అన్నపురెడ్డి లక్ష్మణ, బచ్చు రఘునాథప్రసాద్, ఘంటసాల కన్నయ్య, మేడికొండ వినయ్, రేపల్లె అంకినీడు, జనసేన పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబుకు త్వరితగతిన బెయిలు రావాలని
## బండారు సత్యానందరావు ప్రత్యేక పూజలు



కొత్తపేట (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి త్వరితగతిన బెయిల్ రావాలని కొత్తపేట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు వాడపాలెంలోని స్వగృహంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బంద్‌లో పాల్గొనకుండా పోలీసులు గృహ నిర్బంధం చేయడంతో ఇంటిలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. చంద్రబాబు నాయుడుకి మనోధైర్యం సడలరాదని, త్వరితగతిన బెయిల్ మంజూరు కావాలని ఈ పూజాకార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడిపై అవినీతి మచ్చలు అంటించాలని, అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేశారు... అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎన్ని కుట్రలు పన్నినా చివరికి న్యాయం, ధర్మం గెలుస్తాయని సత్యానందరావు ధీమా వ్యక్తంచేశారు. రాజ్యాంగపై పూర్తి నమ్మకం వుందని చంద్రబాబు నాయుడుపై జగన్ ప్రభుత్వం వేసిన అవినీతి మరకలు తుడుచుకుని మచ్చలేని చంద్రుడిలా అధినేత తిరిగి వస్తారని సత్యానందరావు ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలే కాకుండా యావత్తు ప్రపంచంలోని తెలుగు ప్రజలందరూ చంద్రబాబు నాయుడుకి మద్దతుగా వున్నారని సత్యానందరావు తెలియజేశారు.

## బంద్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు : ముద్దరబోయిన



నూజివీడు (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు ఆదేశాల మేరకు నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు సూచనల మేరకు చాట్రాయి, ముసునూరు, ఆగిరిపల్లి, నూజివీడు మండలాలలోని వివిధ గ్రామాల్లో, నూజివీడు పట్టణంలో బంద్ ప్రశాంతంగా జరిగింది. వ్యాపార వర్గాలు, విద్యాసంస్థలు, ప్రజలు స్వచ్ఛందంగా బంద్ పాటించడం జరిగింది. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు బంద్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికి నూజివీడు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బంద్‌కి సహకరించమని పిలుపునిచ్చిన మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు



ఆదోని (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేసి 14 రోజులు రిమాండ్ కు తరలించిన దుశ్చర్యను పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెంనాయుడు ఆదేశానుసారం రాష్ట్రం మొత్తం బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదోని నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ఇన్చార్జ్ మీనాక్షీ నాయుడుని ఇంటినుండి బయటకు రానివ్వకుండా పోలీస్ వారు నియంత్రించడం జరిగింది. అయినా మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆదేశానుసారం కొంక ఉమాపతి నాయుడు మరియు కొంకా భూపాల్ చౌదరి అధ్వర్యంలో టిడిపి పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు భారీఎత్తున ఉదయం నుండి ఆర్టీసీబస్ డీపో బంద్ చేయించి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరితో కలిసి బంద్‌కు పిలుపునిచ్చారు. అనేక సంఘాల వారిని కలిసి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు సంఘీభావం తెలుపుతూ బందుకి సహకరించమని ప్రతి ఒక్క షాపును మూయించి వారి యొక్క మద్దతు తెలుపుతూ సహకరించమని ర్యాలీ చేస్తూ ప్రజలందరినీ విజ్ఞప్తి చేయడం జరిగింది.

### చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ

# రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు పిలుపు

- నేరస్థుడు జనాల్లో తిరుగుతున్నాడు మంచి మనిషిని జైలుకు పంపించారు
- మిత్రపక్ష నాయకులతో కలిసి బంద్‌కు సంఘీభావం తెలిపిన తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం) : నందిగామ పట్టణం కాకాని నగర్ మాజీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య కార్యాలయం నందు చంద్రబాబు నాయుడు రిమాండ్,అరెస్ట్‌ను ఖండిస్తూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం బంద్ కార్యక్రమానికి తెదేపా శ్రేణులతో కలిసి బయలుదేరిన మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యని వారి కార్యాలయంలో పోలీసులు నిలువరించడంతో మిత్రపక్షాలు సీపీఐ, సిపిఎం, ఎమ్మార్పీఎస్,జనసేన పార్టీ నేతలు తంగిరాల సౌమ్యని వారి కార్యాలయంలో కలుసుకొని సంఘీభావం తెలియజేసి తెదేపా అధ్వర్యంలో జరుగుతున్న బందుకు వారి పూర్తి మద్దతును తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు అరెస్టుతో రాష్ట్రమంతా కన్నీటి పర్యంతమయ్యిందన్నారు. తెదేపా శ్రేణులు బాబు త్వరగా విడుదల కావాలంటూ రాష్ట్రవ్యాప్తం గా నిరసనలు అందోళనలు చేపడుతున్నారు. ఉద్యోగాలు కల్పించడం ఆయన చేసిన నేరమా..? అభివృద్ధిని పరుగులు పెట్టించడం ఆయన చేసిన పాపమా..? అని ఆమె ప్రశ్నించారు.

చంద్రబాబునాయుడు ఆయన హయాంలో ఆంధ్ర రాష్ట్రానికి కొన్ని వేల కంపెనీలను తీసుకువచ్చారు. ఆయనకు స్కామ్‌లు చేయటం రాదన్నారు. ఈ నాలుగున్నర సంవత్సరాలలో వైను,మైన్, సాండ్, ల్యాండ్ స్కాములతో వైసీపీ నేతలు ఎంత దోచుకోని దాచుకున్నారో ఈ రాష్ట్ర ప్రజానీకానికి అంతా తెలుసునని ఆమె ఆరోపించారు. కేవలం జగన్ రెడ్డి తన పైశాచిక ఆనందం కోసం ఒక సామాజిక వర్గాన్ని అణిచివేయాలనే కక్షపూరిత ధోరణితో పన్నిన పన్నాగం ఇది పేర్కొన్నారు. నేరస్థుడు జనాల్లో తిరుగుతున్నాడు మంచి మనిషిని జైలుకు పంపించారు. తక్షణమే చంద్రబాబు నాయుడుని విడుదల చేయాలి. లేదంటే ఈ ఉద్యమం తీవ్రతరమవుతుందని హెచ్చరించారు.

## చంద్రబాబుకు అరెస్టుకు నిరసనగా రాష్ట్ర బంద్

- అక్రమంగా మా నాయకుడిని అరెస్టు చేస్తే నిరసన తెలియజేయడం తప్పా..?
- మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్‌ని గృహ నిర్బంధం చేసిన పోలీసులు



గూడూరు (చైతన్యరథం) : జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్ట్ చేస్తే నిరసనగా వ్యక్తం చేస్తున్న మమ్మల్ని 3 రోజుల పాటు గృహ నిర్బంధం చేయడం చాలా బాధాకరమని మాజీ శాసన సభ్యులు, పాశిం సునీల్ కుమార్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ..3 రోజుల నుండి నేను ఉంటున్న ప్రాంతం చుట్టూ బార్ కేడ్ లు పెట్టి, ఏదో నేరం చేసిన వాళ్ళని తీసుకెళ్లే విధముగా పోలీస్ వారు మా ప్రాంతాన్ని చుట్టూ ముట్టడం దారుణమన్నారు. అక్రమంగా అరెస్ట్ చేసిన మా నాయకుడి కోసం మేమంతా నిరసన తెలియజేసే అధికారం రాజ్యాంగం కల్పించింది. ఈ ప్రభుత్వం రాజ్యాంగాన్ని పక్కన పెట్టి పాలిస్తుందని ఆరోపించారు. రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా నియోజకవర్గంలో స్వచ్ఛందంగా షాపుల యజమానులు మూసేసి మా నాయకుని మీద అభిమానం చూపించారు. ఇక్కడ పెద్దలు కొంతమంది స్కూల్స్ నడిపించండి బంద్ కి సహకరించవద్దు అని చెప్పిన, మా నాయకుని మీద అభిమానంతో స్కూల్స్ యాజమాన్యం సెలవు ప్రకటించారని ఆయన అన్నారు. నిన్నటి నుండి పోలీస్ వారు మా నాయకులను, కార్యకర్తలను హౌస్ అరెస్ట్ చేయడం లేదా పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లడం చేస్తున్నారు. చిట్టమూరు మండలం మొలకలపూడి గ్రామం నందు మా నాయకులపై పోలీస్ వారు లాఠీ ఛార్జ్ చేయడం దారుణమన్నారు. తప్పుడు కేసులు పెట్టి మా నాయకుని ఇబ్బంది పెట్టలేరు, వారు కడిగిన ఆణిముత్యంలా బయటకు వస్తారని ఆయన అన్నారు. కావాలనే మీరు కుట్ర పూరితంగా మా నాయకుని అరెస్ట్ చేశారు.

రాష్ట్రం మొత్తం మీద మా నాయకులను హౌస్ అరెస్ట్ చేసినా కూడా పార్టీ కార్యకర్తలు బయటకు వచ్చి నిరసనలు చేశారు. అది తెలుగుదేశం పార్టీ అంటే..అని గుర్తు చేశారు. మీరెన్ని తప్పుడు కేసులు పెట్టిన చట్టాన్ని గౌరవించే నాయకుడు మా నాయకుడు, మా పార్టీ కార్యకర్తలు అని మీకు తెలియజేస్తున్నామన్నారు. ఒక పెద్ద మనిషి అంటున్నారు మేము అణిచివేస్తాం అని, లక్షల కార్యకర్తలు ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీ మమ్మల్ని అణిచివేయడం మీ తరం కాదు అని గుర్తుపెట్టుకోండని అన్నారు.

## కక్షసాధింపుల కోసం జగన్ అధికార దుర్వినియోగం : వర్మ

- రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు పిలుపు



పిఠాపురం (చైతన్యరథం): రాజకీయ ప్రత్యర్థులపై కక్షసాధింపుల కోసం జగన్ రెడ్డి తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రతిపక్ష నేత చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ బంద్‌కు పిలుపునివ్వడం జరిగింది. వర్మ మాట్లాడుతూ పార్టీ పిలుపునిచ్చిన బంద్‌ను విజయవంతంగా పిఠాపురం తెలుగుదేశం పార్టీ జయప్రదం చేసింది, అందరూ కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, ఇది అన్యాయం, కుట్రపూరిత వ్యవహారమే వైసీపీ ప్రభుత్వ తీరని, ప్రజలు, వ్యాపారస్తులు మాకు సహకరించారని తెలిపారు. జగన్ రెడ్డి పోలీసులు కావాలని చెప్పి ఎఫ్ఐఆర్‌లో పేరు నమోదు చేసి, కావాలని గౌరవ మాజీ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడుని ఇరికించడం జరిగిందని, స్కిల్ డెవలప్ మెంట్ లో ఎక్కడ కూడా అవినీతి అనేది జరగలేదని, సుమారుగా 2 లక్షల 40 వేల మందికి శిక్షణ ఇచ్చిన నాయకుడు చంద్రబాబుని, దానికి సంభందించిన మోనార్టింగ్ కమిటీ రిపోర్ట్స్ అన్ని కూడా ఉన్నాయని, ఏది ఏమైనా హై కోర్ట్ లో చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు. ఎట్టి పరిస్థితిలో అయినా తెలుగుదేశం పార్టీ ఉవ్వెత్తున లేస్తా ఉందని, ఇటువంటి దుర్మార్గాన్ని సహించే స్థితిలో ప్రజలు లేరని, త్వరలోనే ప్రజలే వైసీపీకి బుద్ధి చెబుతారని, రాబోయే 2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని,తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేసారు. 74 సం.లు వయస్సులో ఆతను ఈ పరంగా హింసించడం సరికాదని, ప్రజలంతా ఆక్రోశంతో ఉన్నారని, ఎన్ని కేసులు బనాయించిన, పోలిస్ వారితో ఎన్ని ఇబ్బందులకు గురి చేసిన బయపడే ప్రసక్తే లేదని, రాష్ట్ర బంద్‌కు సంఘీభావం తెలిపిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాము. అదే విధముగా 3 మండలాలు, 2 టౌన్ లలో మా నాయకులు, కార్యకర్తలు మాతో పాటుగా పాల్గొన్ని సహకరించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు దిగ్విజయంగా పాల్గొని జయప్రదం చేసారు.

## ప్రజల్ని చూసి వణుకుతున్న తాడేపల్లి పులకేశి

- గొంతెత్తే నాయకులపై నియంతృత్వపు అణచివేత సిగ్గు చేటు
- ఎన్నాళ్లు ఈ గృహ నిర్బంధం అని నిలదీసిన వీరంకి వెంకట గురుమూర్తి

పామర్రు (చైతన్యరథం) : ప్రజలకు రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్రపు హక్కును కూడా హరించెలా జగన్ రెడ్డి వ్యవహరిస్తున్నాడు. మా నాయకుడిని అక్రమ కేసుల్లో అరెస్టు చేశారు. నిరసన తెలిపే పార్టీ నాయకులపై పోలీసులను ఉసిగొల్పి దాడి చేయిస్తూ జగన్ రెడ్డి పైసాచిక ఆనందం పొందుతున్నాడని టీడీపీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి పేర్కొన్నారు. గృహ నిర్బంధంనీ చేదించుకుని బయటకు వచ్చి రాష్ట్ర బంద్ లో పాల్గొన్నారు. ఎన్ని రోజులు ఇలా రాష్ట్రంలోని తెలుగుదేశం నాయకులను కార్యకర్తలను గృహ నిర్బంధం పేరుతో అక్రమంగా బంధించి ఉంచుతారు అని నిలదీ శారు. జగన్ రెడ్డి చేతిలో అధికారం పిచ్చోడి చేతిలో తుపాకీలా తయారైంది. క్రమంగా వేల కోట్లు దోచుకుని, విదేశాలకు తరలించిన అవినీతి అనకొండ జగన్ రెడ్డి. అలాంటి అవినీతి పరుడు చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి, కేడర్ ని భయపె ట్టాలని ప్రయత్నించడం అతని పిచ్చికి పరాకాష్ట అన్నారు. జగన్ రెడ్డి పోలీసులను అడ్డుపెట్టుకుని కార్యకర్తలను భయపెట్టాలని చూస్తే, భయపడేదే లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నెక్కలపూడి మురళి చెన్నుపాటి శ్రీధర్ చిరుమామిళ్ల మంజు తోట సాయి గొరిపర్తి గోపయ్య వల్లూరు రాంబాబు ఈడే వాసు ఏమినేని వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





సత్తెనపల్లి నియోజకవర్గంలో నకరికల్లు మండల టీడీపీ ఆఫీసులో టీడీపీ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు నల్లబ్యాడ్జీ లు పెట్టుకొని నిరసన తెలియజేశారు. చంద్రబాబు విడుదల అయ్యే వరకు నిరసన తెలియచేస్తామని రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితంగా అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపారని, మన నాయకుడు కడిగిన ముత్యంలా బయట కు వస్తారని పల్నాడు జిల్లా టీడీపీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ అలీబాష అన్నారు.

# చంద్రబాబు అరెస్ట్, లోకేష్ పరిస్థితిపై పరిటాల సునీత కంటతడి

- పోలీసులు ఆంక్షలు దాటుకుని బంద్ లో పాల్గొన్న పరిటాల సునీత
- తెల్లవారుజామున 4గంటలకే హౌస్ అరెస్ట్.. అయినా బయటికి వచ్చి నిరసన
- అరెస్టు చేసి రామగిరి పోలీస్ స్టేషన్ కు తరలింపు
- పోలీస్ స్టేషన్ వద్దకు భారీగా తరలివచ్చిన టీడీపీ జనసేన నాయకులు
- సీఎం జగన్ తీరుపై నిప్పులు జరిగిన పరిటాల సునీత



వెంకటాపురం (చైతన్యరథం) : పోలీసులు ఎన్ని అంక్షలు పెట్టినా.. ఎన్ని గృహనిబంధాలు చేసినా రాప్తాడు నియోజకవర్గంలో బంద్‌ను అపలేక పోయాయి. పోలీసుల వలయాన్ని దాటుకుని పరిటాల సునీత నిరసన తెలిపి.. ప్రభుత్వం తీరును ప్రజల్లోకి తీసుకెళ్లారు. తెలుగుదేశం పార్టీ చేపట్టిన రాష్ట్ర బంద్ నేపథ్యంలో సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటలకే వెంకటాపురంలోని పరిటాల సునీత ఇంటిని చుట్టుముట్టారు. ఆమెను గృహనిర్బంధం చేశారు. అయితే పోలీసుల వలయాన్ని దాటుకొని మాజీ మంత్రి పరిటాల సునీత బయటకు వచ్చారు. స్థానిక టీడీపీ నాయకులతో కలిసి వెంకటాపురం నుంచి ర్యాలీగా బయలుదేరారు పోలీసులు చుట్టుముట్టినప్పటికీ ఏమాత్రం లెక్క చేయకుండా ముందుకు కదిలారు. సునీత ఆందోళన విషయం తెలుసుకున్న శ్రేణులు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చారు. వెంకటాపురం నుంచి నసనకోట వద్దకు రాగానే పోలీసులు అడ్డుకొని అరెస్టు చేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో టీడీపీ నాయకులు తీవ్రంగా ప్రతిఘటించారు. సీఎం జగన్కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ ఆందోళనను కొనసాగించారు. పరిటాల సునీతను అతి కష్టం మీద పోలీసులు అరెస్టు చేసి రామగిరి పోలీస్ స్టేషన్ కు తరలించారు. లోకేష్ కు అనుకూలంగా నినాదాలు చేస్తూ టీడీపీ శ్రేణులు ఒకింత ఉద్వేగానికి గురయ్యారు. చంద్రబాబు అరెస్ట్ లోకేష్ పిలుపు వంటి పరిణామాలను తలుచుకుని పరిటాల సునీత కంటతడి పెట్టుకున్నారు. టీడీపీ శ్రేణుల ఆందోళన విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు కూడా టీడీపీ బంద్ కు మద్దతు తెలిపారు. పరిటాల సునీత వద్దకు చేరుకుని తమ సంఘీభావం తెలిపారు. జనసేన నియోజకవర్గ ఇన్చార్జి సాకే పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన కూడా చేపట్టారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ సీఎం జగన్ పై నిప్పులు చెరిగారు. సైకో విధానాలతో చంద్రబాబును అరెస్టు చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 74 ఏళ్ల వయసులో అంత పెద్దాయనను అరెస్టు చేయాలని ఎలా అనిపించిందని ప్రశ్నించారు. 40ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ రోజు చంద్రబాబు తప్పు చేయలేదని ఆయన జీవితం మొత్తం తెరిచిన పుస్తకం అన్నారు. నువ్వు లక్ష కోట్ల అవినీతి చేశావని అందరూ అలానే ఉంటారనుకుంటున్నావ్ అని జగన్ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఏం అవినీతి జరిగిందని నిలదీశారు రాష్ట్రంలో జగన్ దగ్గర నుంచి ఎమ్మెల్యేల వరకు వందల కోట్ల ఇసుక దోపిడీ చేస్తున్నారని ఇవన్నీ కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పుడు తాత్కాలికంగా మీరు అరెస్టు చేసి సంతోషపడచ్చని రేపు మేము అధికారంలోకి వచ్చాక మీ పరిస్థితి ఏంటో ఊహించుకోవాలని సూచించారు. చంద్రబాబును అరెస్టు చేసినంత మాత్రాన మమ్మల్ని బాధ పెట్టగలరేమో కానీ మా ఆవేశాన్ని తగ్గించలేరని రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తామని స్పష్టం చేశారు.

## చంద్రబాబుపై మోపిన అక్రమ అరెస్టును నిరసిస్తూ పేటలో బంద్

- ప్రత్తిపాటి ఆదేశాలతో విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు



చిలకలూరిపేట (చైతన్యరథం): స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వ్యవహారంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారిపై రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా కేసును బనాయించి జైలుకు పంపడాన్ని నిరసిస్తూ పేట నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో బంద్ విజయవంతంగా జరిగింది. ఉదయం నుంచి ఆర్టీసీ బస్సులను పూర్తిగా నిలిపివేశారు. ప్రైవేట్ పాఠశాలలు పూర్తిగా సెలవు ప్రకటించారు. పట్టణంలో జనసేన, సీపీఐ, ఎంఆర్‌పీఎస్‌ల ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య సంస్థలను మూసివేయించారు. పట్టణంలో తెలుగుదేశం ముఖ్య నేతలందరినీ గృహ నిర్బంధం చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ పట్టణ నేతలను, కార్యకర్తలను ఒక్కరిని కూడా బయటకు రాకుండా ఉదయం నుంచి అక్రమ నిర్బంధాన్ని పోలీసులు ఉక్కుపాదం మోపి అమలు పరిచారు. మూడు మండలాల పరిధిలో ముఖ్య నాయకులను ఆయా పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ లకు తీసుకువెళ్లి నిర్బంధించారు. ఇలా ఎంతమందిని నిర్బంధించిన చిలకలూరిపేట లోనే ప్రత్తిపాటి పుల్లారావు పిలుపు మేరకు బంద్‌కు విజయవంతంగా నిర్వహించారు. నాదెండ్ల మండల కేంద్రంలో గ్రామ నాయకులు మరియూ మండల పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యం ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులను మూసివయించడం జరిగింది. ఇర్లపాడు, అమీన్ సాహెబ్ పాలెం, గణపవరం ,కనపర్రు గ్రామాల పరిధిలో ఉన్న నరసరావుపేట - చిలకలూరిపేట రహదారి పై పలుచోట్ల రాస్తా రోకో నిర్వహించారు, సాతులూరు గ్రామంలో కర్నూలు గుంటూరు రహదారి పై ధర్నా నిర్వహించి బంద్ నిర్వహించారు. యడ్లపాడు మండలంలో మైదవోలు, జాలాది, కొండవీడు, లింగారావూపాలెం, తిమ్మాపురం గ్రామాలలో పార్టీ కార్యకర్తలు నిరసన ర్యాలీలు నిర్వహించి బంద్‌ను పాటించారు. చిలకలూరిపేట గ్రామీణ మండలంలో బొప్పుడి, తాతపూడి, గంగన్న పాలెం వద్ద నరసరావుపేట రోడ్డుపై భారీ సంఖ్యల మండలం నాయకులు చేరుకొని రోడ్డుపై వస్తున్న వాహనాలను నిలుపుదల చేశారు. కావూరు, వేలూరు గ్రామాలలో నిరసన ర్యాలీలు నిర్వహించి బంద్‌ను సంపూర్ణంగా నిర్వచించారు.

## యువతకు నైపుణ్య శిక్షణనిచ్చి ఉపాధి కల్పించాలన్న చంద్రబాబుపై కేసులు..అరెస్టులా..?

- ఇది కేవలం జగన్‌రెడ్డి కక్షసాధింపు చర్య
- గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆగ్రహం

గుంటూరు (చైతన్యరథం) : యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలన్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పైన అక్రమ కేసులతో వైకాపా కక్షసాధింపు రాజకీయాలను రాష్ట్రంలో ప్రతి పౌరుడికి తెలియజేసి ముఖ్యమంత్రి నీచ రాజకీయాన్ని ప్రజా క్షేత్రంలో ఎండగడతామని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేసారు. జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పైన వైకాపా ప్రభుత్వ అక్రమ కేసులు కక్షసాధింపు అరెస్టుకు నిరసనగా గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో గుంటూరు బస్ట్ స్టాండ్ వద్ద మణిపురం ఫ్లైఓవర్ రాష్ట్ర రోకో మరియు బస్టాండ్ లోని బస్సులను అడ్డుకొని బంద్ నిర్వహించారు. అక్కడకు భారీగా చేరుకున్న పోలీసులు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ తో పాటు బిటీడీపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పంచుమర్తి శేషు,జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్, తెలుగుయువత నాయకులు సుంకర కళ్యాణ్, టీడీపీ నాయకులు కొల్ల నాగ సుబ్బారావు మరియు పార్టీ నాయకులను అరెస్ట్ చేసి లాలాపేట్ పోలీసు స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయిన నాయకులను సీపీఐ రాష్ట్రా సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు , జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ ,నగర కార్యదర్శి మాల్యాద్రి , టీడీపీ జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ ,ప్రతిపాదు నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ కలెక్టర్ రామాంజనే యులు, జిల్లా టీడీపి అధికార ప్రతినిధి కల్లూరి శ్రీనివాస్ తదితరులు పరామర్శించారు. ఈ కార్యక్ర మంలో వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొనకళ్ల సత్యం, బి సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం కిషోర్,తెలుగు యువత ఉపాధ్యక్షుదు షేక్ ఫిరోజ్, జిల్లా ప్రచార కార్యదర్శి చెరుకుపల్లి నాగరాజు,యువత నాయకులుసుంకర కళ్యాణ్,చిక్కాల శివకుమార్,బుల్లా కుమార్ బాబు, షేక్ జిలాని, దేవభక్తుని శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## రాష్ట్రంలో రాక్షస పరిపాలన సాగుతుంది

- ప్రతిపక్షాలను టార్గెట్ చేస్తూ.. తను సైకోనని నిరూపించుకున్న జగన్
- మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



గురజాల (చైతన్యరథం) : రాష్ట్రంలో 2019 ఎన్నికల తర్వాత ఈ సైకో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత, ఒక రాక్షస పరిపాలన, ఒక నియంత పరిపాలన కొనసాగుతుంది. ప్రతిపక్షాలను టార్గెట్ చేస్తూ ముఖ్యంగా తెలుగుదేశం పార్టీని, దాని అధినాయకుడైన చంద్రబాబు నాయుడుని, లోకేష్‌ని తప్పుడు కేసులు పెట్టి, ఇబ్బందులు పెట్టి రానున్న ఎన్నికల్లో మరలా తిరిగి గెలవాలని చేసిన కుట్రలు రాష్ట్ర ప్రజానీకం అర్ధం చేసుకున్నారు. నిర్బంధం పెట్టినంత మాత్రాన, కేసులు పెట్టి జైల్లో పెట్టినంత మాత్రాన తెలుగుదేశం పార్టీ భయపడదు. ఇంకా రెట్టించిన ఉత్సాహంతోని కార్యకర్తలు, నాయకులు పనిచేస్తారు. అలవి గాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనా శనం చేసి, లూటీ చేసి, రాజధాని లేని రాష్ట్రంగా చేసి, పరిశ్రమలు లేని రాష్ట్రంగా చేసి, యువతకి ఉద్యోగం లేకుండా నీరుగార్చి, అన్ని సంక్షేమ కార్యక్రమాలు రద్దుచేసి, రాష్ట్రాన్ని సర్వ భ్రష్టు పట్టించి, రూ.10 లక్షల కోట్ల అప్పు తెచ్చి, ఆ అప్పులు ఏం చేశారో కూడా తెలియని పరిస్థితుల్లో, ఈనపై పద్ద అవినీతి మరక 32 ఈడీ, సిబిఐ కేసుల్లో ఇరుక్కుని, 6 నెలలు జైలుకు పోయి వచ్చి, లక్షల కోట్లు సంపాదించుకొని, స్వయానా బాబాయిని చంపించి, అ కేసుల్లో ఇరుక్కుని వ్యవస్థల్ని మేనేజ్ చేసుకుని జైలుకు పోకుండా తమ్ముడిని కాపాడుకుని ఈరోజు చాలా పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు అవినీతి చేశారు, తప్పు చేశారని మాట్లాడే నైతిక హక్కు ఈ గజదొంగలకు లేదు.

చరిత్రలో నీలాంటి నియంతలు ఎంతో మంది ఇలాంటి పనులు చెయ్యాలని ప్రయత్నం చేసి, చివరికి కాలగర్భంలో కలిసిపోయారు. చివరికి నీకు, నీ ప్రభుత్వానికి, అతి చేసే నీ నాయకులకి కూడా ఇదే గతి పడుతుందన్న సంగతి కూడా మీరు గుర్తుపెట్టుకోండి. ఇప్పటికైనా పోలీసు అధికారులు కొంతమంది ఓవరాక్షన్ మానుకోకపోతే దానికి మీరు తగిన మూల్యం చెల్లిస్తారు. అందర్నీ మోసం చేసినట్లే, అందరి అధికారుల్ని మోసం చేసినట్లే మిమ్మల్ని ఉపయోగించుకుని పోలీస్ డిపార్ట్మెంట్ ని కూడా మోసం చేసిన ఈ సైకో కి పోలీస్ డిపార్ట్మెంట్ ఎటువంటి పరిస్థితుల్లో మద్దతు తెలుపకూడదన్నారు.

అందరం కష్టపడి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని, ఈ అవమానకరమైన సంఘటన, చంద్రబాబు నాయుడు అరెస్టు కానీ లేకపోతే యువగళం మీద దాడి కానీ, రేపో మాపో లోకేష్ మీద కూడా కేసులు పెట్టి అరెస్టు చేస్తామని ప్రచారం చేస్తున్నారు. ఏం జరిగినా మీరు భారీ మూల్యం చెల్లిస్తారు. దానికి మీరు సిద్ధంగా ఉండాలని చెప్పి కోరుకుంటూ కార్యకర్తలు సమనయనం పాటించి, ఎక్కడా అధైర్య పడకుండా శాంతియుతంగా నిరసన కొనసాగించాలన్నారు. ధైర్యంగా ముందుకు సాగుతూ గట్టిగా పనిచేసి పార్టీని గెలిపించడానికి కృషి చెయ్యండి. అవమానాలను పట్టుదలగా మార్చుకొని పనిచెయ్యమని చెప్పి కూడా తెలుగుదేశం పార్టీ పసుపు సైనికులందరినీ కూడా కోరుతున్నానని ఆయన అన్నారు.



బుట్టాయగూడెం నియోజకవర్గం క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో నియోజవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్ట్ ఖండిస్తూ ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండా ఏ విధంగా అరెస్టు చేశారు. కావాలని బురద జల్లడానికి మాత్రమే అబద్ధం చెప్పారన్నారు.

# బంద్ సంపూర్ణం... అడుగడుగునా పోలీసుల దమనకాండ

చైతన్యరథం



రాజానగరంలో శ్రేణులతో బొడ్డు వెంకటరమణ చౌదరి నిరసన



నెల్లూరులో అర్ధనగ్నంగా ఆందోళన చేస్తున్న నేతలు



పెనమలూరులో ఆందోళన



మాజీ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన



అవనిగడ్డలో టీడీపీ శ్రేణుల ఆందోళన



తెనాలిలో టీడీపీ శ్రేణుల్ని బస్ లో తరలిస్తున్న చిత్రం



మంగళగిరిలో టీడీపీ కార్యకర్తల ఆందోళన



గిద్దలూరులో బస్ డిపోను ముట్టడించిన శ్రేణులు



అమలాపురంలో నిరసన



మేడికొండూరులో రోడ్డుపై బైఠాయింపు



కాకినాడ రూరల్ కరప మండలంలో ఆందోళన



నల్లచొక్కా ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న అయితాబత్తుల



గాలి భానుప్రకాష్ ను అడ్డుకుంటున్న పోలీసులు



జగ్గయ్యపేటలో నిరసన వ్యక్తం చేస్తున్న శ్రేణులు



కాకినాడ రూరల్ ప్రాంతంలో

చైతన్యరథం

# బంద్ సంపూర్ణం... అడుగడుగునా పోలీసుల దమనకాండ



నెల్లూరులో ఎగ్జిక్యూటివ్ కార్యాలయ ముట్టడి



కడప ఎర్రగుంట్లలో టీడీపీ శ్రేణుల ఆందోళన



కడప జమ్మలమడుగులో టీడీపీ శ్రేణుల్ని అడ్డుకుంటున్న పోలీసులు



చంద్రగిరిలో పులవర్తి సుధారెడ్డి అరెస్టు



కాకినాడలో రోడ్డుపై బైఠాయించిన శ్రేణులు



కుప్పం ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద ఉద్రిక్తత



కడప బద్వేలులో శ్రేణుల నిరసన ర్యాలీ



అనంతపురం అర్బన్ లో తెలుగు మహిళల ఆందోళన



శ్రీసత్యసాయి జిల్లా కదిరిలో టీడీపీ నేతల నిరసన



చల్లపల్లిలో నిరసన వ్యక్తం చేస్తున్న టీడీపీ శ్రేణులు



పలమనేరులో టీడీపీ శ్రేణులు నిరసన ర్యాలీ



తంబళ్లపల్లెలో రోడ్డుపై బైఠాయించి ఆందోళన



గుంతకల్లులో రోడ్డుపై బైఠాయింపు



జగ్గంపేటలో ఆందోళన



గుంటూరులో బస్సుపైకి ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్న నసీర్

# బంద్ సంపూర్ణం... అడుగడుగునా పోలీసుల దమనకాండ


కోవూరులో పోలంరెడ్డి దినేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన


ఉదయగిరి వరికుంటపాడులో టీడీపీ శ్రేణుల్ని అడ్డుకుంటున్న పోలీసులు


నెల్లూరులో షాపులు బంద్ చేయిస్తున్న టీడీపీ శ్రేణులు


ఒంటిమిట్టలో టీడీపీ నేతను బలవంతంగా తరలిస్తున్న చిత్రం


డోన్ పట్టణంలో ఆందోళన చేస్తున్న చిత్రం


గంగాధర నెల్లూరులో బంద్ పాటిస్తూ


రాయచోటి టౌన్ లో శ్రేణుల్ని బలవంతంగా తరలిస్తున్న చిత్రం


పాణ్యంలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం


ఒంగోలు బస్ స్టాండ్ వద్ద నిరసన తెలుపుతున్న శ్రేణులు


ఎమ్మిగనూరులో నిరసన ర్యాలీ


కమలాపురంలో పుత్తా నరసింహారెడ్డి హౌస్ అరెస్టు


యర్రగొండపాలెంలో నిరసన


అదోనిలో బైక్ ర్యాలీ చేపట్టిన తెలుగుయువత


ఆలూరు లో నిరసన తెలుపుతున్న చిత్రం


పత్తికొండలో స్టేషన్ బయట నిరసన

# అధినేత అరెస్టుపై పెల్లుబికిన ఆగ్రహం


పాణ్యం కల్లూరులో బస్టాండ్ వద్ద టైర్లు తగలబెట్టి నిరసన


గిద్దలూరు బేస్తవారిపేటలో


కోడుమూరులో రోడ్డుపై టైర్లు తగలబెడుతున్న చిత్రం


కనిగిరిలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన


కాకినాడలో వనమాడి కొండబాబు నిరసన ర్యాలీ


సామూహిక నిరసన దీక్ష చేపట్టిన బోడే ప్రసాద్


చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో గుండెపోటుతో చనిపోయిన కార్యకర్త


పీలేరులో తెలుగు యువత నేతల ఆందోళన


రాజధాని అమరావతిలోని పెనుమాకలో దిష్టిబొమ్మ దగ్ధం


దాచేపల్లిలో టీడీపీ శ్రేణుల నిరసన ర్యాలీ


యర్రగొండపాలెం దోర్నాలలో


ఉంగ్రాజవరం మండలం కాల్దరి గ్రామంలో ఆందోళన


నిడదవోలులో పాఠశాల బంద్ పాటించాలని కోరుతున్న శ్రేణులు


పుట్టపర్తిలో షాపులు మూసివేస్తున్న చిత్రం


కొత్తవలసలో టీడీపీ నేతల నిరసన ర్యాలీ

# బంద్ సంపూర్ణం... అడుగడుగునా పోలీసుల దమనకాండ





మెళియాపట్టి మండలంలో బంద్ పాటిస్తున్న శ్రేణులు



పొన్నూరులో బంద్ పాటిస్తూ నిరసన



భీమిలిలో నిరసన వ్యక్తం చేస్తున్న శ్రేణులు



గుంటూరు నగరంపాలెంలో శ్రేణుల నిరసన




గూడూరులో కార్యకర్తలను అడ్డుకుంటున్న పోలీసులు



మంగళగిరి నియోజకవర్గంలోని దుగ్గిరాలలో ఆందోళన



నరసన్నపేటలో టీడీపీ శ్రేణుల ఆందోళన




గుంటూరులో తెలుగుయువత నేతల నిరసన



టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యాలరావు హౌస్ అరెస్టు



గుడివాడలో బ్యాంకు మూసివేయాలని కోరుతున్న నేతలు



కడియంలో బ్యాంకు మూసివేస్తున్న శ్రేణులు



రాజంపేట సిద్ధవటంలో రోడ్డుపై బైఠాయింపు



మదనపల్లెలో టీడీపీ శ్రేణుల్ని అడ్డుకుంటున్న పోలీసులు




తాడికొండ నియోజకవర్గంలో నేతల నిరసన



కర్నూలులో హైవే పై టైర్లు తగలబెడుతున్న దృశ్యం

## ఉత్తరప్రదేశ్‌లో వరుణుడి బీభత్సం..

- 19 మంది మృతి



ఉత్తరప్రదేశ్‌లో వరుణుడి బీభత్సం కొనసాగుతున్నది. గత 24 గంటల్లో యూపీ వ్యాప్తంగా వర్షం సంబంధిత ప్రమాదాల్లో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. హర్దోయ్ జిల్లాలో నలుగురు, బారాబంకీ జిల్లాలో ముగ్గురు, ప్రతాప్‌గఢ్, కన్నౌజ్ జిల్లాల్లో ఇద్దరు చొప్పున, అమేథి, డియోరియా, జాలౌన్, కాన్పూర్, ఉన్నావ్, సంభాల్, రాంపూర్, ముజఫర్‌నగర్ జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున వర్షాల వల్ల మరణించారు. అందులో నాలుగు మరణాలు పిడుగుపాట్ల వల్ల సంభవించాయి. ఉత్తరప్రదేశ్‌లో రెండు రోజులుగా ఉరుములు, మెరుపులు, గాలి దుమారంతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల పిడుగులు పడ్డాయి. చాలా చోట్ల గాలికి చెట్లు నేలకూలాయి. మరికొన్ని ప్రాంతాల్లో ఇళ్ల పైకప్పులు కొట్టుకుపోయాయి. ఈ వర్షాల వల్ల జరిగిన వివిధ రకాల ప్రమాదాల్లో 19 మంది మరణించారు. పదుల సంఖ్యలో జనం గాయాలపాలయ్యారు. అంతేగాక ఈ వరుణ బీభత్సం వల్ల వివిధ జిల్లాల్లోని కొన్ని వందల ఎకరాల్లో పంట నష్టం కూడా వాటిల్లింది.

# లక్ష్యం దిశగా దూసుకెళ్తున్న ఆదిత్య- ఎల్1

### - విజయవంతంగా మూడో భూ కక్ష్య పెంపు -

బెంగళూరు : సూర్యుడిపై పరిశోధనలు చేసేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రయోగించిన మొదటి శాటిలైట్ ఆదిత్య-ఎల్1 లక్ష్యం దిశగా పరుగులు పెడుతున్నది. తాజాగా ఇస్రో ఆదివారం చేపట్టిన మూడో భూ కక్ష్య పెంపు ప్రక్రియ విజయవంతం అయింది. ప్రస్తుతం ఆదిత్య-ఎల్1 శాటిలైట్ 296 X 71,767 కిలో మీటర్ల కక్ష్యలో తిరుగుతున్నది. ఈ మేరకు ఇస్రో ఎక్స్ వేదికగా వెల్లడించింది.

'బెంగళూరులోని ఇస్రో డీప్ స్పేస్ స్టేషన్ ప్రధాన కేంద్రం నుంచి ఆదివారం చేపట్టిన ఆదిత్య-ఎల్1 మూడో భూ కక్ష్య పెంపు విజయవంతం అయింది. సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్- షార్, పోర్ట్‌బ్లెయిర్‌లోని ఇస్రో కేంద్రాల నుంచి ఈ ఆపరేషన్‌ను ట్రాక్ చేశాం. ప్రస్తుతం 296 x 71,767 కిలో మీటర్ల కక్ష్యలో ఆదిత్య-ఎల్1 తిరుగుతున్నది. తదుపరి భూ కక్ష్య పెంపు ప్రక్రియ ఈనెల 15న ఉండనున్నది' అని ఇస్రో తెలిపింది.




# బీజేపీ ఓ 'విష సర్పం' : ఉదయనిధి స్టాలిన్

- సనాతన ధర్మ వ్యాఖ్యల తర్వాత,
బీజేపీని ఓ 'విష సర్పం' అన్న ఉదయనిధి స్టాలిన్



తమిళనాడు : సనాతన ధర్మాన్ని నిర్మూలించడంపై చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారాన్ని రేపాయి. అ వివాదం సద్దుమణగకముందే అధికార పార్టీని విష సర్పంగా అభివర్ణించారు. తమిళనాడులోని నైవేలిలో ఆదివారం జరిగిన డీఎంకే ఎమ్మెల్యే సభా రాజేంద్రన్ వివాహ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఉదయనిధి స్టాలిన్ ప్రతిపక్షపార్టీ అన్నాడీఎంకేపై విరుచుకుపడ్డారు. లోక్‌సభ ఎంపీ, డీఎంకే డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఏ రాజా ప్రధాని నరేంద్ర మోదీని పాముతో పోల్చిన కొద్ది రోజులకే ఉదయనిధి స్టాలిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. "మీ ఇంట్లోకి విషపూరిత పాము వస్తే, దానిని విసిరితే సరిపోదు, ఎందుకంటే అది మీ ఇంటి సమీపంలోని చెత్తలో దాక్కుంటుంది, మీరు పొదలను తొలగించకపోతే, పాము మీ ఇంటికి తిరిగి వస్తుంది" అని ఉదయనిధి స్టాలిన్ అన్నారు. "ఇప్పుడు మనం దీనిని ప్రస్తుత పరిస్థితులతో పోల్చినట్లయితే, నేను తమిళనాడును మా ఇల్లుగా, విషసర్పాన్ని బిజెపిగా, మా ఇంటి దగ్గర ఉన్న చెత్తను అన్నాడిఎంకెగా భావిస్తు న్నాను, మీరు చెత్తను తొలగిస్తే తప్ప మీరు ఉండలేరు. విషసర్పం దూరంగా ఉంది, బీజేపీని వదిలించు కోవడానికి, మీరు అన్నాడీఎంకేను కూడా తొలగించాలి," అని అన్నారు. గతంలో ఎ రాజా ప్రధాని మోదీని పాముతో పోల్చా రు. "మోడీ అనే పామును కొట్టడాని కి అందరూ సిద్ధంగా ఉన్నారు, కానీ పాముకాటుకు విరుగుడు ఎవరి దగ్గర లేదు. అందరూ కర్రలతో దగ్గరికి వచ్చారు, కానీ పాము కాటేస్తుందనే భయం వారికి ఉంది. దానికి మందు ఎవరి వద్దా లేదు." అని అన్నారు.

## కర్ణాటకలో డెంగ్యూ కలకలం..

- 7000 దాటిన కేసులు.. - అప్రమత్తమైన ప్రభుత్వం



బెంగళూరు: కర్ణాటకలో రోజు రోజుకు డెంగ్యూ వ్యాధి కలకలం రేపుతుంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా డెంగ్యూ కేసుల సంఖ్య 7,000 దాటింది. దాంతో కర్ణాటక ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండూరావు సంబంధిత అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి డెంగ్యూను అదుపు చేయడంపై చర్చించారు. డెంగ్యూను సమర్థంగా కట్టడి చేయడం కోసం డిపీజ్ సర్వైలెన్స్ డ్యాష్ బోర్డును, మొబైల్ అప్లికేషన్‌ను ప్రారంభించారు. మరోవైపు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా డెంగ్యూ నియంత్రణపై ఉన్నతాధికారులతో చర్చించారు. వ్యాధి మరింత విస్తరించకుండా తగు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. వీధుల్లో మురికి నీటి గుంటలు లేకుండా, దోమలకు మరుగు లేకుండా చూసుకోవాలన్నారు. మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చి ఎప్పటికప్పుడు మురుగు నీటిని, చెత్తను క్లీన్ చేయించుకోవాలని సూచించారు.

## ఢిల్లీలో బాణసంచాపై నిషేధం



న్యూఢిల్లీ: వాతావరణ కాలుష్యం రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం మరోసారి కీలక నిర్ణయం తీసుకుంది. దేశ రాజధానిలో అన్ని తరహాల బాణసంచా తయారీ, అమ్మకాలు, నిల్వలపై తిరిగి నిషేధం విధించింది. వాతావరణ కాలుష్యాన్ని అదుపులో ఉంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పర్యావరణ శాఖ మంత్రి గోపాల్ రాయ్ తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడు తూ, బాణసంచాకు సంబంధించి ఎవరికీ లైసెన్స్‌లు ఇవ్వరాదని ఢిల్లీ పోలీసులకు ఆదేశాలిచ్చామని చెప్పారు.

'ఢిల్లీ ఎయిర్ క్వాలిటీ గత ఐదేళ్లుగా గణనీయంగా మెరుగుపడింది. ఆ కారణం గానే ఈ ఏడాది కూడా బాణసంచా తయారీ, అమ్మకాలు, నిల్వలపై నిషేధం విధించాం" అని గోపాల్ రాయ్ తెలిపారు. గత మూడేళ్లుగా అన్ని తరహాల బాణసంచాల తయారీ, అమ్మకాలను ఢిల్లీ ప్రభుత్వం నిషేధిస్తూ వస్తోంది. సిటీలో దీపావళికి బాణసంచా కాల్చిన వారికి ఆరు నెలలు జైలు శిక్ష, రూ.200 జరిమానా విధిస్తామని గత ఏడాది ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించింది. బాణసంచా తయారీ, అమ్మకాలు, నిల్వలు జరిపితే పేలుడు పదార్థాల చట్టంలోని 9బి సెక్షన్ కింద రూ.5,000 జరిమానా, మూడేళ్ల జైలు విధిస్తామని కూడా హెచ్చరించింది.

## ఉత్తరప్రదేశ్‌లో వరుణుడి బీభత్సం

- 24 గంటల్లో 19 మంది మృతి



లక్నో : ఉత్తరప్రదేశ్‌లో వరుణుడి బీభత్సం కొనసాగుతున్నది. గత 24 గంటల్లో యూపీ వ్యాప్తంగా వర్షం సంబంధిత ప్రమాదాల్లో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. హర్దోయ్ జిల్లాలో నలుగురు, బారాబంకీ జిల్లాలో ముగ్గురు, ప్రతాప్‌గఢ్, కన్నౌజ్ జిల్లాల్లో ఇద్దరు చొప్పున, అమేథి, డియోరియా, జాలౌన్, కాన్పూర్, ఉన్నావ్, సంభాల్, రాంపూర్, ముజఫర్‌నగర్ జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున వర్షాల వల్ల మరణించారు. అందులో నాలుగు మరణాలు పిడుగుపాట్ల వల్ల సంభవించాయి. ఉత్తరప్రదేశ్‌లో రెండు రోజులుగా ఉరుములు, మెరుపులు, గాలి దుమారంతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల పిడుగులు పడ్డాయి. చాలా చోట్ల గాలికి చెట్లు నేలకూలాయి. మరికొన్ని ప్రాంతాల్లో ఇళ్ల పైకప్పులు కొట్టుకుపోయాయి. ఈ వర్షాల వల్ల జరిగిన వివిధ రకాల ప్రమాదాల్లో 19 మంది మరణించారు. పదుల సంఖ్యలో జనం గాయాల పాలయ్యారు. అంతేగాక ఈ వరుణ బీభత్సం వల్ల వివిధ జిల్లాల్లోని కొన్ని వందల ఎకరాల్లో పంట నష్టం కూడా వాటిల్లింది.

# సుప్రీంకోర్టు న్యాయవాది దారుణ హత్య..

- భర్తే హంతకుడు



ఢిల్లీ : రెండు రోజులుగా ఆమెకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో న్యాయవాది సోదరుడు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. రెండు రోజులుగా ఆమెకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో న్యాయవాది సోదరుడు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ షాకింగ్ సంఘటనలో, 62 ఏళ్ల సుప్రీంకోర్టు న్యాయవాదిని ఆమె భర్త నోయిడా బంగ్లాలో హత్య చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆస్తి తగాదా కారణంగానే ఆమె హత్యగావింపబడిందని పోలీసులు అధికారులు తెలిపారు. అజయ్ నాథ్, 62 ఏళ్ల మాజీ ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అధికారి. అతని భార్య, సుప్రీంకోర్టు న్యాయవాది రేణు సిన్హాను హత్య చేసిన ఆరోపణలపై అతడిని అరెస్టు చేశారు. రెండు రోజులుగా సిన్హా పదే పదే ఫోన్ చేసినా స్పందించకపోవడంతో సిన్హా సోదరుడుకి అనుమానం వచ్చి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు బంగ్లాలోకి ప్రవేశించి దర్యాప్తు చేపట్టగా బాత్‌రూమ్‌లో సిన్హా మృతదేహం కనిపించింది. అదృశ్యమైన నాథ్‌ను వెతకడానికి పోలీసులు ప్రయత్నించారు. అయితే బంగ్లాలోని స్టోర్ రూమ్‌లో నాథ్ దాక్కున్నట్లు సమాచారం అందడంతో అధికారులు సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించి అతడిని పట్టుకున్నారు. నాథ్‌ను అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ ప్రారంభించారు. విచారణ అనంతరం, ఆస్తి తగాదాల కారణంగా సుప్రీంకోర్టు న్యాయవాది భార్యను హత్య చేసినట్లు నాథ్ అంగీకరించాడు. నాథ్ వారి బంగ్లాను రూ.4 కోట్లకు విక్రయించాలని ప్లాన్ చేసి, దానికి అడ్వాన్స్ కూడా తీసుకున్నాడు. అయితే, సిన్హా ఈ అమ్మకాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. హత్యాకు ముందు సిన్హా క్యాన్సర్‌తో పోరాడి గెలిచింది. ఒక నెలరోజుల ముందే ఆమెకు క్యాన్సర్ పూర్తిగా నయమైందని డాక్టర్లు నిర్ధారించారు. ప్రాథమిక పరిశోధనలు సిన్హా అధిక రక్తస్రావం కారణంగా మరణించి ఉండవచ్చని సూచించాయి, అయితే ఆమె మరణానికి ఖచ్చితమైన కారణం పోస్ట్‌మార్టం తర్వాత నిర్ధారించబడుతుంది. ఘటనాస్థలం నుంచి ఆధారాలు సేకరించిన అధికారులు, ప్రస్తుతం సమగ్ర విచారణ జరుపుతున్నారు.

## విమానంలో గుండెపోటుతో వ్యక్తి మృతి



చెన్నై : మస్కట్ - చెన్నై విమానంలో ఓ ప్రయాణీకుడు గుండెపోటుతో మరణించాడు. ఈ ఘటన ఆదివారం చోటు చేసుకుంది. తమిళనాడుకు చెందిన కే ధనశేకరణ్ మస్కట్‌లో ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.

సొంతూరుకు వచ్చేందుకు మస్కట్ నుంచి ఆదివారం చెన్నైకి బయల్దేరాడు. చెన్నైలో విమానం ల్యాండ్ అయిన తర్వాత ప్రయాణీకులంతా దిగిపోయారు. కానీ ధనశేకరణ్ మాత్రం బయటకు రాలేదు. విమానంలోనే కుప్పకూలిపోయిన ధనశేకరణ్‌ను సిబ్బంది గుర్తించి, ఎయిర్‌పోర్టు అధికారులను అప్రమత్తం చేశారు. ఎయిర్‌పోర్టు ఎమర్జెన్సీ మెడికల్ టీమ్ ధనశేకరణ్‌ను పరీక్షించగా, అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం ధనశేకరణ్ డెడ్‌బాడీని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అతని కుటుంబ సభ్యులకు కూడా పోలీసులు సమాచారం అందించారు.

# 2,497కి చేరిన మొరాకో భూకంప మృతుల సంఖ్య







రబాత్ : మొరాకో భూకంపంలో మృతుల సంఖ్య 2,497కు చేరినట్లు ఆ దేశ అంతర్గత మంత్రిత్వశాఖ తాజాగా వెల్లడించింది. 2,476 మంది గాయపడినట్లు పేర్కొంది. మృతదేహాల కోసం గాలింపు, సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు అధికారులు ప్రకటించారు. మొరాకో సైనికులు, సహాయక బృందాలు అతి కష్టం మీద మారుమూల ప్రాంతాలకు ట్రక్కులు, హెలికాప్టర్లలో బయలుదేరినట్లు పేర్కొన్నారు. శిథిలాల కింద చిక్కుకుపోయిన వారు ప్రాణాలతో బతికి బయటపడతామేమోనని ఆశగా ఎదురు చూస్తున్నారు. భూకంప ప్రభావం నుంచి తప్పించుకున్న వారు జాడ లేకుండా పోయిన బంధువులు, స్నేహితుల కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. ఇప్పటి వరకు స్పెయిన్, ఖతార్, బ్రిటన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచి సహాయం తీసుకోవడానికి మొరాకో అధికారులు అంగీకరించారు. మరిన్ని విదేశీ సహాయక బృందాలు సిద్ధంగా ఉన్నప్పటికీ మొరాకో అంతర్గత మంత్రిత్వశాఖ అధికారుల సమన్వయం లోపం కారణంగా వారు త్వరగా సాయం అందించలేకపోతున్నారు.

## విలాసవంతమైన రైల్లో.. రష్యాకు బయలుదేరిన కిమ్



ఉత్తర కొరియా నేత కిమ్ జాంగ్-ఉన్.. రష్యా పర్యటనకు వెళ్తున్నారు. ఆ దేశ రాజధాని ప్యోంగ్‌యాంగ్ నుంచి రష్యాకు ట్రైన్ బయలుదేరిందని, ఆ రైలులో కిమ్ జాంగ్ ఉన్నట్లు దక్షిణ కొరియా మీడియా పేర్కొన్నది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో మంగళవారం కిమ్ భేటీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. రష్యాకు కిమ్ వెళ్లడం ఇది రెండో సారి అవుతుంది. 2019లో ఆయన మొదటిసారి ఆ దేశాన్ని విజిట్ చేశారు. ఖాసన్ స్టేషన్‌కు చేరుకున్న తర్వాత ఆయన వ్లాదివోస్కీకి వెళ్లారు. మరో వైపు ఉత్తర కొరియాపై అమెరికా ఆరోపణలు చేసింది. రష్యాకు కిమ్ ఆయుధాలను అందిస్తున్నట్లు అగ్రరాజ్యం పేర్కొన్నది. ప్రైవేటు మిలిటరీ వాగ్నర్ గ్రూపునకు ఉత్తర కొరియా ఆయుధాలు అమ్మినట్లు ఆరోపణలు ఉన్నాయి.

## సూడాన్‌లో వైమానిక దాడి.. 40 మంది మృతి

సూడాన్‌లో పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. దేశంపై నియంత్రణ సాధించడానికి సూడాన్ సైన్యం, పారామిలిటరీ బలగాల మధ్య రక్తపాత వివాదం ఆగడం లేదు. సూడాన్ సాధారణ ప్రజలు అంతర్యుద్ధంలో మండిపోతున్నారు. కాగా, ఆదివారం రాజధాని ఖార్టూమ్‌లో జరిగిన డ్రోన్ దాడి యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. కార్టూమ్‌లోని మార్కెట్‌పై జరిగిన వైమానిక దాడిలో కనీసం 40 మంది మరణించారు. దీనితో పాటు, డ్రోన్ దాడి కారణంగా 36 మందికి పైగా తీవ్రంగా గాయపడినట్లు ఆరోగ్య కార్యకర్తలు తెలిపారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం బషీర్ యూనివర్సిటీ ఆస్పత్రికి తరలించారు. ఆదివారం నాటి డ్రోన్ దాడి వెనుక ఏ పార్టీ ఉందో ఇంకా స్పష్టంగా తెలియలేదు. అయితే ఈ వైమానిక దాడి తర్వాత ఆ ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొంది. ఏప్రిల్ 5న సూడాన్‌లో ప్రారంభమైన అంతర్యుద్ధం తర్వాత పౌరుల మరణాల్లో ఇదే అత్యధికం కావడం గమనార్హం.



## నేడు సౌదీలో ఉద్యోగాలు చేస్తున్నామంటే దానికి కారణం చంద్రబాబే



- టీడీపీ అధినేత అరెస్టును ఖండించిన సౌదీ అరేబియాలోని అరంకోని రిఫైనరీ సాంకేతిక బృందం
- జగన్‌కు త్వరలోనే రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని వెల్లడి

సౌదీ అరేబియా (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబును తప్పుడు కేసులతో వేధించడం బాధాకరమని సౌదీ అరేబియాలోని అరంకో రిఫైనరీ సాంకేతిక బృందంలో పని చేస్తున్న ఎన్ఆర్ఐలు ఆందోళన వ్యక్తం చేశారు. అధినేత అరెస్టుకు నిరసనగా ప్లకార్డులు పట్టుకుని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ చర్యను ఖండించిన వారు... చంద్రబాబు ప్రవేశపెట్టిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ నందు శిక్షణ పొందిన తము.. నేడు సౌదీలో సంతోషంగా ఉద్యోగాలు చేసుకుంటున్నామని అందుకు కారణమైన చంద్రబాబుపై నేడు ఏపీ ప్రభుత్వం కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. ముఖ్యమంత్రి జగన్‌కు త్వరలోనే రిటర్న్ గిఫ్ట్ తప్పనిసరిగా ఇస్తామని వారు స్పష్టం చేశారు. అక్రమ కేసులు పెట్టి చంద్రబాబు ఆత్మస్థైర్యాన్ని, టీడీపీ శ్రేణుల మనోధైర్యాన్ని దెబ్బతీయాలనుకుంటే అది జగన్ పిచ్చితనమే అవుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ సత్తా చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, నరసింహారావు, వెంకట్రావు, క్రిష్ణ, రఫీ, లాల్ బాబు, అంటోని, రమణ, పుల్లారావు, చంద్రశేఖర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ఈ ప్రజా పోరాటం ఆగదు

- టీడీపీ గల్ఫ్ కౌన్సిల్ అధ్యక్షులు రావి రాధకృష్ణ



దుబాయి (చైతన్యరథం): ప్రజాసమస్యలపై పోరాడుతున్న టీడీపీ జాతీయ అధ్య క్షుడు నారా చంద్రబాబు నాయుడుపై హత్యా యత్నం కేసు పెట్టడం దారుణమని, ఎన్ని అక్రమ కేసులు బనాయించినా ప్రజాపోరాటం ఆగదని, రెట్టింపు ఉత్సాహంతో పార్టీ శ్రేణులతో మరింత పోరాడతాయని ఎన్ఆర్ఐ టీడీపీ గల్ఫ్ కౌన్సిల్ అధ్యక్షులు రావి రాధాకృష్ణ స్పష్టం చేశారు. రాష్ట్రంలో హత్య రాజకీయాలకు పేరుపొందినది ఎవరో రాష్ట్ర ప్రజలకు తెలుసునన్నారు. 2024లో ప్రజలే సమాధానం చెబుతారని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యానికి ఇది చీకటి రోజు అని, ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చెయ్యడం దుర్మార్గమన్నారు. తెలుగు ప్రజల ఉనికిని ప్రపంచానికి చాటి చెప్పిన చంద్రబాబుపై ఆధారాలు లేని కేసులు బనాయించి అరెస్ట్ చెయ్యడం దుర్మార్గమైన చర్య అని రాధాకృష్ణ మండిపడ్డారు. ఇది ప్రపంచంలో ఉన్న ప్రతి తెలుగు వారికి జరిగిన అవమానమన్నారు. తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్చుకోలేక అసహనంతో ఈ విధంగా అరెస్ట్ చెయ్యడం పిరికిపంద చర్యఅని, ఎవరెన్ని కుట్రలు చేసినా చంద్రబాబు కడిగిన ముత్యంలా అక్రమ అరెస్టును ఛేదించుకొని వస్తారని వ్యాఖ్యానించారు. ఈ దుర్మార్గపు ప్రభుత్వం తెలుగు ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పి, చంద్రబాబుని వెంటనే విడుదల చేయాలని రావి రాధాకృష్ణ డిమాండ్ చేశారు.

## చంద్రబాబు అరెస్టుపై ప్రవాస భారతీయుల నిరసన

### అమెరికా బే ఏరియాలో ఆందోళన



అమెరికా (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి, 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ కోసం రాజమండ్రి జైలుకు తరలించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఇరు తెలుగు రాష్ట్రాలతో పాటు పలు దేశాలలోని ఎన్నారైలు చంద్రబాబుకు మద్దతుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో అమెరికాలోని బే ఏరియాలో ఎన్ఆర్ఐ టీడీపీ కాలిఫోర్నియా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి. బే ఏరియా టీడీపీ ఎన్నారై నేత వెంకట్ కోగంటి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. చంద్రబాబు అరెస్టుకు సంఘీభావం తెలుపుతూ ఎన్ఆర్ఐ టీడీపీ కార్యకర్తలు, టీడీపీ అభిమానులు, చంద్రబాబు అభిమానులు, ఎన్టీఆర్ అభిమానులు భారీ సంఖ్యలో ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలిఫోర్నియాలోని డబ్లిన్‌లో ఉన్న ఎమరాల్డ్ పార్క్ వద్ద జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో పలు నగరాల నుంచి టిడిపి ఎన్నారై కార్యకర్తలు హాజరయ్యారు. వీరంతా చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఎన్నారై టీడీపీ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. లండన్‌లో ఉన్న జగన్ చంద్రబాబు అరెస్టును చూసి ఆనందిస్తున్నారని టిడిపి ఎన్నారైలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. లండన్ లో పిచ్చోడు-జైల్లో మంచోడు అంటూ నినదించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును, ఆయనకు జరిగిన అన్యాయాన్ని దేశంతో పాటు అంతర్జాతీయ వేదికపై కూడా చాటి చెప్పేందుకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చంద్ర గుంటుపల్లి, వేముల శ్రీనివాస్, విజయ్ గుమ్మడి, శ్రీనివాస్ శాఖమూరి, సత్యం పిసల, విష్ణు రామినేని, రామ్ భైరపనేని, సురేష్ పోతినేని, వెంకట్ తానికొండ, భాను పోలినేని, వెంకట్ అడుసుమల్లి, గాంధీ పాపినేని, విలేఖ్య, గీత ఆలపాటి, దేవయాని కోమటినేని, శిల్ప మద్దినేని, షర్మిల గద్దిపాటి, రాజా కొల్లి, అనిల్, జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.